

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

6-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 277, పేజీలు : 12 వెల : 6.50




## భారత్ ఘనవిజయం

243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన టీమిండియా ఆటలో

# సస్య రక్షణకు ప్లాంట్ డాక్టర్లు

## ● ప్రతి రైతుభరోసా కేంద్రానికి ప్లాంట్ డాక్టర్ల సేవలు ● ఆర్గానిక్ మిల్క్ మార్కెటింగ్‌పై దృష్టి ● రబీ పంటకు అన్నిరకాల సాయం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు5 ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్నారు. ప్లాంటు డాక్టర్(వ్యవసాయాధికారి) నిర్దేశిత టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్‌చేస్తే ప్రత్యేక వాహనంలో క్షేత్రస్థాయికి వచ్చి రైతుకు పంట సస్యరక్షణకు అండగా నిలుస్తారన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి (ప్లాంట్ డాక్టర్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. వ్యవసాయాధికారులు మన రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుగా ఉన్న వ్యవసాయరంగానికి పూర్తి సహకారం అందించాలన్నారు. ఉద్యాన పంటల విషయంలోను ఇదే రీతిలో శ్రద్ధ ఉండాలన్నారు..భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ పరికరాలను అన్ని ఆర్బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు. దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రబీ తరుణం వసున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సి వన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులున్నా, వ్యవసాయ ఉత్పత్తులు లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులువాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు. దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు. భూసారాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్‌కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు



తీసుకుంటామన్నారు. దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని ≫2

# దొంగ ఓట్లపై హైకోర్టుకు వెళ్తాం

## మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో:** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో అనర్హుల ఓట్లు లేవంటూ అనంతపురం, శ్రీ సత్యసాయి వైఎస్సార్ జిల్లాల అధ్యక్షులిద్దరు ఎలక్షన్ కమిషన్ తెలియజేయడంపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. రాప్తాడు నియోజకవర్గంలో సుమారుగా 19వేలఓట్లపై చిలుకు వరకు అనర్హుల ఓట్లుఉన్నాయని ఆధారాలతో సహా కలెక్టర్‌తోపాటు అందరి అధికారులకు ఫిర్యాదు చేశామని, కానీ వాటిపై ఎలాంటి స్పందన లేదని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో అడ్డదారిలో గెలవాలని ప్రకాష్‌రెడ్డి ముందు నుంచి ప్రయత్నం చేస్తున్నారని, గత ఎన్నికల్లో కూడా ఇదే పని చేశారని ఆమె ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు డబుల్ ఓట్లు, చనిపోయిన వారిని, అలాగే స్థానికంగా లేనివారిని నియోజకవర్గంలో చేర్చారని అన్నారు. వాటన్నింటినీ బూత్ లెవెల్ అధికారులు, ఏజెంట్లు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. కానీ ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక లైసెన్స్ ఇచ్చి రీ వెరిఫికేషన్ చేసి వాటన్నింటినీ ≫2



ఆదివారం విజయవాడ పాత శివాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# పురందేశ్వరి వైఖరి ఆశ్చర్యకరం!

## చంద్రబాబును అధికారంలోకి తేవడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారో మరి!: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** పురందేశ్వరి ఎందుకు చంద్రబాబును అధికారంలోకి తీసుకుని రావాలని ప్రయత్నిస్తున్నారో తెలియని స్థితిలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీవర్గాలు లేవని ఎపిలో సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు ఏనాడో పేద ప్రజలు ఆమె అంతరంగాన్ని గ్రహించాయన్నారు. బడుగు వర్గాల వారిని చిన్న చూపు చూస్తే గత ఎన్నికల్లో ఏమీ జరిగిందో పురందేశ్వరి తెలుసుకునే స్థితిలో ప్రస్తుతం లేరన్నారు. పురందేశ్వరి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నా, టిడిపి గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేసారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పలు ≫2

# 'ప్రజా రాజధానిలో ప్రభుత్వ దొంగలు'

**అమరావతి, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజారాజధానిలో ప్రభుత్వ దొంగలు పడ్డారని, గత ప్రభుత్వం రాజధానిలో నిర్మించిన నిర్మాణాలను విధ్వంసం చేసి,మొత్తంగా అమరావతిని వైఎస్సార్సీ ప్రభుత్వం నాశనం చేస్తే, అధికార పార్టీ అండతో కొందరు దొంగలు అక్కడి ఇసుక, కంకర, ఇతర వస్తుసామగ్రి, యంత్రసామగ్రి, వస్తువులును దోచేస్తున్నారని తెలుగు మహిళ నేత పాలడుగు వినీల విమర్శించారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో పలు విషయాలను ప్రస్తావించారు. రాజధానిలో జరిగే దొంగతనాలు, వాటికి పాల్పడుతున్న దొంగలను యథేచ్ఛగా వదిలేసిన పోలీసు శాఖ, రాజధాని మహిళలు రైతులపై మాత్రం పనిక్టుకుని మరీ తప్పుడు కేసులు పెడుతోందని విమర్శించారు.. రాజధానిలో ఉంటుననన సిఎంకి, డిజిపికి అక్కడ జరుగుతున్న దొంగతనాల గురించి తెలియదా?అని ప్రశ్నించారు.. మాయమవు తున్న నిర్మాణ సామగ్రి, ఇతర పరికరాల యంత్రాలు కన్పించటం లేదా?అంటూ నిలదీశారు. అధికారంలోకి రాక ముందు, అమరావతిపై ఎక్కడలేని ప్రేమ ఒలక బోసిన జగన్ .. పదవిరాగానే రాజధాని రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. అమరావతిని నిర్మించలేకే,, జగన్ అండ్ కో పూటలో రకంగా, రాజధానిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల నివాసానికి నివాసయోగ్యం కాని సెంటు స్థలమిస్తున్న జగన్‌రెడ్డి.. తాను మాత్రం రుషికొండపై భారీ భవంతి నిర్మించుకుంటున్నారని అన్నారు.



ఆదివారం పలాసలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రులు ధర్మాన, అప్పలరాజు. హాజరైన జనసందోహం

# అన్ని వర్గాలకు సమన్యాయం

## అదే సిఎం జగన్ విధానం

### సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి అప్పలరాజు

### పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు సిఎం జగన్ నిరంతర కృషి: మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం, నవంబరు 5, ప్రభాతవార్త:** పలాసలో ఆదివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా వేలాది మంది వైఎస్సార్సీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు హాజరై సభా ప్రాంగణం ఇసుక వేసే రాలనంతగా నిండిపోయింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డా.సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ప్రజలకు ఒక సందేశాన్ని ఇవ్వాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు హాజరైన అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, చిన్నా పెద్ద అందరికీ నమస్కారాలు తెలుపుతూ, ఏకులానికి గానీ, ఏ మతంవారి కైనా, ఏవర్గం వారికైనా న్యాయం చేయాలని మాత్రమే జగన్ కోరుకుంటూ ఉన్నారు. అంతే కానీ చంద్రబాబులా తోక కత్తిరిస్తా అని అంతు చూస్తాం అని గానీ, ఎవరినీ కించపరచకుండా పథకాల అమలుతో అన్ని వర్గాల వారి ఆదరాభిమానాలను చూరగొన్న సిఎం జగన్ మాత్రమే అని హర్ష ధ్వానాలు మధ్య అన్నారు. ఈ సందర్భంగా పలు ఉదాహరణలను చూపుతూ పేదలు అణగారిన వర్గాల పిల్లలు ఎక్కువగా చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలని ఆలోచనే చంద్రబాబుకు రాలేదని అంటూ పేదలంటే చంద్రబాబుకు ≫2

# కారు-లారీ ఢీ ఒకరు మృతి

**కర్నూలు అర్బన్, నవంబరు 5, ప్రభాతవార్త:** కర్నూలు టౌన్ నుండి సుంకేసుల వైపు వెళ్తున్న కారు దగ్గర ఎదురుగా వస్తున్న లారీ-కారు ఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. కారులో ఉన్న 7 మంది కర్నూలు టౌన్ ధర్మపేట కాలనీకి చెందిన వారు. వీరందరు సుంకేసుల డ్యాం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో హార్షకుమార్ (17) అక్కడికక్కడే మృతి చెందారు. ఇజ్రాయేల్, వివేక్, జీవన్ కుమార్ ఈ ముగ్గురి పరిస్థితి ఒకరికి కాళ్లు విరిగి ఇద్దరికి తలకు దెబ్బలు తగలడంతో హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడంజరిగింది. ఇందులో ప్రధానంగా ఎక్కువ మంది మైనర్ బాలురు ఉండడం అందులో ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో పిల్లల తల్లి దండ్రులతో బంధువులతో ఆసుపత్రి ప్రాంగణం కన్నీటి పర్యంతమైయింది. తాలూక పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

# నేటి నుంచి రత్నాచల్ సహా మరికొన్ని రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలోని విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైల్వే భద్రత పనులకారణంగా విజయవాడ-విశాఖపట్నం- విజయవాడల మధ్యతిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 12 ఆదివారం వరకు వారం రోజులపాటు రద్దు చేసినట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే గుంటూరు నుంచి రాయగడ వెళ్లే నెంబర్ 17243 ఎక్స్‌ప్రెస్‌ను 06 నుంచి 12 వరకు, రాయగడ నుంచి గుంటూరు నుంచి వెళ్లే నెంబర్ 17244 ఎక్స్‌ప్రెస్‌ను 07నుంచి 13 వరకు రద్దు చేశారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలకు రూల్స్ వర్తించవా?

## అధికారపార్టీ సభలకు పోలీసులే కాపలా!

### సిఎంతోపాటు పోలీసు వ్యవస్థ ప్రజాగ్రహాన్ని చవిచూడడం ఖాయం: మీడియాతో మాజీ మంత్రి ఆనంద్‌బాబు

**అమరావతి, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** దళితులు, ఇతర వర్గాలపై దారుణాలకు పాల్పడుతున్న వారిని శిక్షించకుండా, ప్రజలు, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెడుతున్న జగన్‌రెడ్డి, పోలీసు వ్యవస్థ ప్రజాగ్రహాన్ని చవిచూడటం ఖాయమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు అన్నారు. సామాజిక సాధికారత బస్సుయాత్రను రెడ్డివర్గం నేతలు జోన్ల వారీగా పర్యవేక్షిస్తుంటే, దళిత మంత్రులు, దళిత వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు గంగిరెద్దుల్లా బస్సులెక్కి ఊరేగుతున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు. పోలీసులు చెప్పే నిబంధనలు, శాంతిభద్రత సమస్యలు, సెక్షన్ 30, 144 అన్నీ టిడిపి కార్యక్రమాలకేనా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ నేతలు, మంత్రులు నడిరోడ్డుపై మీటింగ్‌లు పెట్టినా, ప్రజల్ని ఇబ్బంది పెట్టి బస్సుయాత్రలు నిర్వహించినా పోలీసులు ఎందుకు పట్టించుకోవటం లేదని ఆనంద్‌బాబు నిలదీశారు.

అధికార పార్టీ చేపట్టే సభలు, సమావేశాలు, రోడ్‌షోలు దగ్గరుండి పోలీసులే కాపలాకాయటం, ప్రజలు పారిపోకుండా అడ్డుకోవటం ఎలాంటి చట్టమో ఖాకీలు సమాధానం చెప్పాలన్నారు. అధికార పక్షానికి ఒకచట్టం, ప్రతిపక్షాలకు మరో చట్టమన్నట్టు సిఎం నియంతృత్వంగా వ్యవహరిస్తుండటం పోలీసులు నిస్సిగ్గుగా ఆయనకు వత్తాసు పలుకుతున్నారని ధ్వజమెత్తారు. టిడిపి నేతల్ని అడుగడుగునా అడ్డుకుంటున్న పోలీసులు.. వైఎస్సార్సీ నేతలు, మంత్రుల సామాజిక సాధికార బస్సుయాత్రను మాత్రం దగ్గరుండి నడపిస్తున్నారని విమర్శించారు. గుంటూరులో తాజాగా జరిగిన సామా ≫2



## కర్ణాటకలో ప్రభుత్వ అధికారి దారుణ హత్య 5లో



ఆదివారం శ్రీకాళహస్తిలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గఫూర్

# మూడు పార్టీలు బిజెపి తొత్తులే

## ప్రజాసమస్యలు గాలికి వదిలి కొట్టుకుంటున్నారు

### సిఎం జగన్‌కు బటన్ నొక్కడం, భజనకొట్టడం అవసరమా? - సిపిఎం నేత గఫూర్

**తొట్టంబేడు, నవంబరు 5 ప్రభాతవార్త:** మోడీ పాలనకు సాగిలబడితే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడదనీ, తిరగబడి ఉద్యమిస్తేనే రాష్ట్ర హక్కులను కాపాడుకోగలమంటూ వైఎస్సార్సీ, టిడిపి జనసేనలకు మాజీ ఎంఎల్‌ఏ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఎ గఫూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి మోకాలడ్డుతున్న బిజెపికి ఈమూడుపార్టీలు తొత్తులేనని ప్రజా సమస్యలను గాలికొదిలేసి కుర్చీలకోసం కొట్లాడుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

సిపిఎం ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజారక్షణ బేరి బస్సుయాత్ర శ్రీకాళహస్తిలో ఆదివారం నిర్వహించారు. పిఆర్ అతిథిగృహంనుంచి ప్రారంభమైన ఈ యాత్ర పట్టణ వీధుల్లో సాగింది. ఈసందర్భంగా డప్పు కళాకారులు, భజన కళాకారులు తమ ప్రదర్శనలతో యాత్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభలో గఫూర్ మాట్లాడుతూ చిలక జోశ్యాన్ని ఉదహరిస్తూ'బటన్ నొక్కుడు..భజన కొట్టుడు' సిఎం మనకు అవసరం లేదని సిఎం జగన్‌ను ఉద్దేశించిదుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని రాష్ట్రమంతా కరువురక్కసి కాటేసిం ≫2



ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని డొంగ్రాఘర్‌లో ఆచార్య విద్యాసాగర్‌జీ మహారాజ్ ఆశీర్వాదం అందుకుంటున్న ప్రధాని మోదీ

# ఎమ్మెల్యేలకు రూల్స్ వర్తించవా?

>> జిక సాధికార బస్సుయాత్రతో జనంలేని దృశ్యాలు, ఖాళీ కుర్చీలను మీడియా ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీస్తుంటే.. వారిని పోలీసులు అడ్డుకోవటం ఎంత దుర్మార్గం అన్నారు.. గుంటూరులో రోడ్డు మొత్తం బ్లాక్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేసి బస్సుయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వటం, దగ్గరుండి కాపలా కాయటం ఎలాంటి చట్టమో వారే చెప్పాలన్నారు. దళిత మంత్రులు, దళిత ఎమ్మెల్యేలు జగన్ కాళ్లదగ్గర దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి పదవుల కోసం సొంతజాతిని బలిపెడుతున్నారని ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సామాజిక సాధికార బస్సుయాత్ర ప్రారంభానికి ముందు వైఎస్సార్సీ నేతలు రేపల్లెలో నిర్వహించుకున్న అత్యంత అమానుషంగా బిసి వర్గానికి చెందిన బాలుడు అమర్నాథ్‌గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టారని, నిన్నటికి నిన్న కంచికచర్లలో కాండ్రు శ్యామ్ కుమార్ అనే దళిత యువకుడిని వారికొక్కడి దారుణంగా కొట్టి, హింసించి జాతీయ రహదారిపై గంటలపాటు తిప్పి, చివరకు దాహం వేస్తుందని బాధితుడు అంటే అతని ముఖాన మూత్రం పోసి, అతన్ని కులంపేరుతో దూషించా రని, తాజాగా మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులో దళితనేతను చిత్రహింసలకు గురిచేశారన్నారు. టిడిపి ఎస్సీ సెల్ నేత ముల్లంగి వెంకటరమణను కల్లూరు సిఐ కత్తి శ్రీనివాసులు అక్రమంగా నిర్భంధించి చేతులు వెనక్కికట్టి నోట్లో గుడ్డలు కుక్కి చిత్ర హింసలు పెట్టటం జరిగిందని అన్నారు. కంచికచర్లలో దళిత యువకుడిపై దాడిచేసి, మూత్రం పోసిన వారిపై పోలీసులు బెయిలబుల్ సెక్షన్లు పెట్టి తూతూమంత్రంగా అరెస్టు చూపించా రని ఆనానారు. రేపో, ఎల్లుండో నిందితుల్ని పోలీసులే వదిలేస్తారన్నారు. దళితులు, ఇతర వర్గాలు ఎవరికీ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించిన విక్టర్ ప్రసాద్ ఈ ప్రభుత్వంలో తనకు రక్షణ లేదని వాపోయారన్నారు. దళిత మంత్రులు, అధికార పార్టీ దళిత ఎమ్మెల్యేలు జగన్ కాళ్ల దగ్గర దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి పదవుల కోసం సొంత జాతిని బలిపెడుతున్నారని ధ్వజమెత్తారు. రెడ్ల మధ్యలో నేలపై కూర్చోవాలని నారాయణస్వామికి సిగ్గులేకపోయినా, దళితజాతి సిగ్గుపడదా? అని నిలదీశారు. మంత్రి విశ్వరూప్ సిఎం ఎదుటే మోకాళ్లపై కూర్చొని దళితుల్ని అవమానించారని ఆనంద్‌బాబు ఆరోపించారు.

# ప్లాంట్ డాక్టర్లు

>> నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.వారిని తొలగించడమే కాదు.. చట్టపరంగాముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి.రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు. డిమాండ్ మేరకు రైతులకు విత్తనాల సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచా ల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురా వాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.పశువులకు ఆర్గానిక్ ఫీడ్ కూడా అందుబాటులో ఉండాలి. ఆర్గానిక్ మిల్క్ మార్కెటింగ్‌పైన దృష్టిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి. అలాగే ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన కూడా దృష్టిపెట్టండి. జిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.విత్తనం నుంచి పంట అమ్ముకునే వరకే కాకుండా పంట వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు, వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా పెడు తుందన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్సందేహంగా చెబుతున్నామన్నారు. అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికీ ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు.పంటల బీమా చెల్లించే దమనీది రైతులకు భారం కాకుండా మారకూడ దనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ప్రభుత్వం రైతులకు అన్ని సమ యాల్లోనూ అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు లకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు, రైతులకు పంట సాగు ప్రణాళిక,పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు. రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామ న్నారు.ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగా హన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించిన రైతులకు మంచి ఆదాయంవచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు. సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహనపెంచాలి. రసాయన ఎరువులు, పురుగు మందులస్థానే ప్రత్యామ్నాయంగా సేంద్రియ పద్ధతుల ద్వారా పంటసాగును ప్రోత్సహించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురండి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసా యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సిల కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలను ఉంచాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రియ ఎరువుల తయారీ పరిశ్రమ లకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగో లులో మిల్లర్ల పాత్రను పూర్తిగా తీసివేసామ న్నారు. రైతుకూ గిట్టుబాటు ధర కల్పించి రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాల్సి వుందన్నారు.రైతులకు గరిష్ట ప్రయోజనం జరిగే విధంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ఇందుకు ఇ-క్రాపింగ్‌ను డేటాను వాడుకోవాల్సి వుందన్నారు.



ఇంద్రసేనారెడ్డి దంపతులకు ప్రసాదం అందజేస్తున్న టిటిడి అధికారులు

## చిత్తశుద్ధితో బాధ్యతల నిర్వహణకు

# శక్తినివ్వమని వేడుకున్నా

### - త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**తిరుమల, నవంబర్ 5(ప్రభాతవార్తప్రతినిధి):** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా చిత్తశుద్ధితో తన బాధ్యతలు నిర్వర్తించే శక్తిని ప్రసాదించమని స్వామి వారిని వేడుకున్నట్లు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. స్వామివారి దయతోనే తనకు అరుదైన అవకాశం లభించిందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండా లని, వారికి మెరుగైన పాలన అందించే భాగ్యం కలిగించేలా చూడాలని ప్రార్థించినట్టు చెప్పారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి త్రిపుర రాష్ట్ర ప్రజల మనోభావాలను తెలుసుకుని వారికి కూడా శ్రీవేంకటేశ్వరస్వామి సేవలు మరింత చేరువచేసే అవకాశం ఇవ్వాలని కోరారన్నారు.ఆ దిశగా తాను ప్రయత్నం చేస్తానని ఇంద్రసేనారెడ్డి తెలిపారు. త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాతతొలిసారిగా కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరు కున్న గవర్నర్ దంపతులకు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం స్వామివారి మూలవిరా ట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, 2024 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఆయనతో బాటు టిటిడి బోర్డు మాజీ సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

# దొంగ ఓట్లపై హైకోర్టుకు వెళ్తాం

>> సరిచేయాలని ఆదేశించిందన్నారు. అయితే రీ వెరిఫికేషన్ తర్వాత కూడా రాప్తాడు నియోజకవర్గంలో అనర్హుల ఓట్లు అలాగే ఉన్నాయని పరిటాల సునీత అన్నారు. జిల్లా అధికారుల దగ్గర నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్ వరకు గ్రామాల్లో తిరిగి మీరు ఏం సాధించారని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులకు తోపుదుర్తితోపాటు అనంతపురంలోకూడా ఎలా ఓటు హక్కు ఉంటుం దని అన్నారు. అలాగే పామిడి వీరాంజనేయులుకు, పొద్దుటూరు వాసులకు తోపుదుర్తి గ్రామంలో ఎలా ఓటు హక్కు కల్పిస్తారని అధికారులను నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని జిల్లా అంతటా కరవు అలుముకుందని పరిటాల సునీత అన్నారు. అయితే జిల్లాని మొత్తం కరువుజిల్లాగా ప్రకటించకుండా 14 మండలాలను ఎందుకు మినహాయిం చారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యంగా రాప్తాడు నియోజక వర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లిమండలాలు ఏంపాపం చేశాయని ప్రశ్నించారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:05/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 356279
2nd Prize Rs.7000/- 92372
3rd Prize Rs.3500/-
08994 50865 63499 64575 65023
71927 83093 86367 88134 93551
4th Prize Rs.200/-
0392 2053 2404 4166 4938 5416 6631
6668 7675 8036
5th Prize Rs.100/-
0664 1746 1968 2296 4201 5128 5472
7091 8499 8859
6th Prize Rs.50/-
0134 1365 3134 4004 5531 7479 8923
0140 1450 3168 4124 5724 7512 9272
0148 1516 3210 4529 6317 7623 9306
0334 1639 3229 4587 6586 7653 9468
0372 1781 3245 4780 6809 7780 9776
0403 1865 3298 4820 6879 7831 9780
0404 1887 3344 4894 6941 8376 9835
0530 2130 3511 4900 6963 8387 9933
0643 2252 3598 4957 7012 8418 9941
0690 2545 3629 5008 7113 8487 9943
0795 2631 3801 5109 7142 8578
0855 2635 3850 5312 7253 8688
0909 2897 3854 5358 7303 8752
1052 2934 3939 5363 7450 8769
1078 3049 3987 5389 7460 8921

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 429781
2nd Prize Rs.7000/- 01289
3rd Prize Rs.3500/-
02088 04604 19410 40284 44518
46470 52386 61263 63598 80065
4th Prize Rs.200/-
3137 3374 3968 4126 4139 4502 4741
5711 6436 8863
5th Prize Rs.100/-
0071 1351 1598 1714 4570 6162 6511
8250 8933 9453
6th Prize Rs.50/-
0004 1506 3358 4621 5734 6797 9169
0048 1570 3392 4678 5912 7029 9314
0131 1595 3486 4695 5936 7211 9400
0164 1729 3652 4708 5988 7348 9435
0192 1904 3767 4759 6005 7442 9576
0207 1915 3813 4763 6040 7641 9577
0258 2341 3872 4773 6051 7693 9609
0287 2392 3876 4816 6084 7904 9664
0628 2654 4006 4918 6133 8047 9854
0641 2817 4061 4993 6273 8145 9908
0779 2819 4084 5156 6632 8396
0929 2844 4228 5164 6650 8397
0931 3029 4385 5262 6656 8578
1148 3163 4418 5294 6721 8740
1267 3270 4469 5620 6754 8741

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:05/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 721490
2nd Prize Rs.7000/- 79063
3rd Prize Rs.3500/-
04027 13396 22596 37663 73697
76108 76277 81454 92291 98223
4th Prize Rs.200/-
0554 1920 3968 4200 4721 5850 7044
7665 9280 9904
5th Prize Rs.100/-
2840 2916 3095 3892 4077 7217 7620
7834 7897 8935
6th Prize Rs.50/-
0059 0902 2958 4291 5791 7399 9075
0142 1002 3018 4435 5885 7416 9093
0207 1504 3042 4530 5944 7707 9298
0240 1552 3143 4810 6113 7946 9427
0284 1555 3286 4862 6159 8063 9488
0307 1572 3324 4882 6180 8135 9565
0422 1733 3459 4917 6424 8144 9759
0634 2351 3498 5166 6859 8509 9882
0637 2391 3657 5178 6931 8759 9928
0695 2511 3728 5189 6961 8814 9947
0708 2556 3974 5317 6979 8885
0788 2624 4110 5399 7026 8920
0866 2709 4179 5521 7076 8939
0868 2850 4232 5577 7221 9011
0871 2906 4275 5642 7243 9069

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 522365
2nd Prize Rs.7000/- 70051
3rd Prize Rs.3500/-
02057 06468 24955 36053 45800
49786 64494 70582 71643 78804
4th Prize Rs.200/-
0538 0553 0746 1698 2113 2707 5493
5783 8405 8889
5th Prize Rs.100/-
1082 1419 1731 2435 2910 4597 4713
6465 8326 8443
6th Prize Rs.50/-
0044 1266 2837 4596 6050 7311 8807
0109 1604 2897 4618 6107 7400 8885
0210 1617 3442 4733 6136 7546 8976
0221 2034 3485 4905 6174 7561 9003
0266 2065 3486 4968 6184 7662 9035
0267 2183 3650 4997 6391 7670 9041
0294 2228 3677 5025 6539 7771 9075
0314 2535 3685 5111 6794 8003 9169
0507 2556 3777 5240 6821 8021 9594
0804 2559 3951 5297 6830 8103 9649
0950 2666 4076 5430 6885 8207
0953 2724 4098 5448 6948 8264
1075 2731 4329 5632 6998 8387
1098 2732 4377 5672 7183 8507
1142 2777 4378 5709 7209 8690

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:05/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 153124
2nd Prize Rs.7000/- 71931
3rd Prize Rs.3500/-
06316 06970 21434 30485 42715
61642 76096 81339 96420 99120
4th Prize Rs.200/-
0585 0894 2352 2871 2885 3241 3684
5121 6673 8547
5th Prize Rs.100/-
2813 3782 3845 5462 5758 7064 7969
8170 8818 9809
6th Prize Rs.50/-
0161 1308 2737 4021 5569 7112 8894
0176 1445 2741 4028 5653 7177 9012
0185 1551 2940 4032 5696 7199 9047
0228 1559 3048 4141 5785 7339 9152
0232 1897 3376 4143 5795 7401 9294
0373 2086 3380 4291 5871 7488 9564
0590 2190 3546 4560 6118 7598 9704
0654 2271 3631 4608 6306 7607 9710
0792 2469 3633 4657 6475 7768 9790
0808 2474 3682 4833 6644 7819 9831
1063 2494 3706 4858 6691 7941
1170 2503 3737 4859 6760 8057
1236 2517 3846 4975 6871 8377
1267 2540 3947 5234 6915 8419
1288 2645 3992 5306 6918 8526

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 697676
2nd Prize Rs.7000/- 60482
3rd Prize Rs.3500/-
00126 01929 09349 21930 61164
67505 74069 83814 89178 94205
4th Prize Rs.200/-
0544 0852 2441 3674 4177 4870 6263
6776 8155 8585
5th Prize Rs.100/-
3255 3859 4361 4607 4832 5257 7962
8518 8791 8907
6th Prize Rs.50/-
0196 1919 3577 5239 6576 7706 9125
0254 1996 3748 5251 6585 7735 9194
0269 2301 3882 5320 6609 7782 9478
0284 2383 3899 5338 6677 7792 9515
0327 2470 3902 5429 6802 7935 9619
0435 2627 3936 5499 6918 8056 9643
0511 2772 4043 5544 7019 8280 9665
0572 2900 4078 5578 7077 8404 9866
0645 3009 4121 5732 7105 8453 9964
0720 3018 4197 6025 7148 8592 9992
0771 3033 4446 6072 7156 8765
1022 3170 4504 6105 7170 8846
1151 3193 4566 6202 7227 8998
1288 3429 4687 6226 7261 9007
1782 3462 4695 6414 7692 9076

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:05/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 232437
2nd Prize Rs.7000/- 28734
3rd Prize Rs.3500/-
05772 08728 27780 41316 48902
52506 52714 57587 62619 92215
4th Prize Rs.200/-
1035 1780 2147 3806 4712 5857 6028
8006 8826 9665
5th Prize Rs.100/-
2040 2450 3294 3759 4345 5044 5828
6982 8335 8529
6th Prize Rs.50/-
0023 1346 2909 4045 5257 6716 8561
0128 1360 2953 4074 5331 6995 8827
0382 1537 3045 4226 5434 7064 8840
0406 1541 3074 4318 5525 7074 8852
0474 1562 3099 4443 5528 7240 8948
0514 1651 3110 4519 5735 7337 9007
0552 1788 3123 4534 5741 7484 9160
0758 1854 3422 4659 5864 7703 9447
0820 1908 3486 4687 5950 7774 9544
0843 1959 3517 4786 5998 7881 9572
0915 1963 3630 4789 6159 8001
0978 2095 3748 4901 6236 8066
1051 2123 3921 4954 6535 8287
1210 2588 3940 4972 6539 8428
1323 2649 4021 5025 6566 8478

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 386556
2nd Prize Rs.7000/- 14956
3rd Prize Rs.3500/-
17597 23136 49893 51458 59628
69319 75682 84039 93235 98439
4th Prize Rs.200/-
0016 0114 0535 0789 1189 2127 4116
4501 5836 7415
5th Prize Rs.100/-
0799 2011 2946 3900 5434 6447 6826
6899 9308 9403
6th Prize Rs.50/-
0128 1596 3389 5435 6639 8171 9247
0412 1683 3472 5499 6667 8176 9260
0500 1866 3742 5527 6891 8190 9289
0543 1944 3901 5570 6896 8216 9318
0573 2020 4045 5599 6926 8231 9486
0672 2101 4337 5624 6967 8324 9511
0743 2412 4588 5656 6995 8629 9588
0825 2517 4592 5708 7158 8663 9606
0917 2577 4603 5781 7299 8783 9692
0972 2853 4830 6060 7456 8859 9925
1291 2996 4844 6113 7570 8924
1329 3144 5377 6259 7715 8942
1342 3199 5396 6344 7735 8958
1506 3328 5402 6509 8100 9131
1587 3344 5406 6524 8106 9181

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:05/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 128209
2nd Prize Rs.7000/- 56963
3rd Prize Rs.3500/-
05271 17988 20344 23099 46081
69855 70608 77551 77905 99591
4th Prize Rs.200/-
2876 3763 4327 5629 5915 7368 7512
7892 8150 9618
5th Prize Rs.100/-
0765 0975 1720 2342 4474 6624 7064
7682 8461 9508
6th Prize Rs.50/-
0059 1897 3358 4510 6030 7465 8767
0334 1952 3426 4808 6038 7647 8902
0361 2018 3429 4872 6044 7720 8913
0510 2034 3442 4964 6074 7806 9139
0549 2052 3450 5059 6340 7819 9299
0582 2095 3456 5130 6508 8031 9303
0591 2273 3760 5408 6614 8129 9432
0901 2300 3917 5421 6751 8142 9475
1188 2338 4057 5562 6797 8148 9875
1305 2547 4111 5602 6819 8253 9888
1319 2813 4154 5699 6892 8505
1321 2854 4382 5852 6962 8516
1397 2887 4460 5896 7000 8563
1715 2943 4466 5910 7086 8659
1793 3022 4509 5936 7156 8662

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 837245
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
13552 22558 22858 34398 37344
45735 57981 61553 65840 75825
4th Prize Rs.200/-
2672 4937 5027 5440 5564 6263 7350
8065 8706 9510
5th Prize Rs.100/-
1634 1911 3448 4307 5753 6074 6207
6864 7771 9069
6th Prize Rs.50/-
0147 1436 2702 4088 5323 7234 8793
0151 1566 2817 4093 5348 7444 9028
0262 1815 3013 4179 5378 7590 9187
0278 1824 3052 4209 5588 7650 9324
0279 1867 3054 4277 5614 7673 9433
0386 1950 3142 4772 5938 7828 9566
0492 1996 3173 4820 6192 7913 9574
0578 2021 3406 4843 6453 8068 9616
0586 2309 3409 5076 6473 8185 9838
0625 2326 3464 5108 6495 8268 9953
0881 2345 3549 5129 6585 8363
1020 2346 3585 5130 6608 8465
1161 2458 3785 5183 6697 8506
1375 2506 3843 5264 6874 8664
1391 2663 3855 5268 7043 8769

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:05/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 276138
2nd Prize Rs.7000/- 98865
3rd Prize Rs.3500/-
19509 21252 21597 32391 32771
54496 65341 76631 87373 87746
4th Prize Rs.200/-
0364 0524 1346 1512 2134 3028 4438
8038 9518 9856
5th Prize Rs.100/-
4257 4850 4962 5351 6135 6746 7741
8468 8580 8631
6th Prize Rs.50/-
0160 2989 3998 4975 5844 7207 8589
0370 3063 4138 4981 6012 7422 8811
0377 3075 4201 4992 6032 7430 8909
0916 3183 4274 5029 6046 7566 8966
0918 3275 4342 5034 6048 7617 9114
1087 3356 4384 5060 6145 7722 9207
1430 3361 4394 5150 6248 7756 9231
1590 3516 4494 5181 6346 7775 9357
1798 3534 4497 5294 6384 7896 9364
2216 3558 4538 5505 6422 7918 9715
2248 3601 4616 5512 6477 7922
2348 3652 4662 5586 6513 8101
2526 3807 4705 5604 6737 8294
2883 3853 4717 5759 7064 8386
2924 3897 4753 5813 7187 8512

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 831304
2nd Prize Rs.7000/- 75745
3rd Prize Rs.3500/-
18417 29385 31675 42781 53524
64140 64716 75498 86525 97659
4th Prize Rs.200/-
0642 2308 2652 4130 4862 5590 6127
7056 7539 9105
5th Prize Rs.100/-
1254 1458 3755 3909 5490 5758 6443
6500 6947 7561
6th Prize Rs.50/-
0145 1191 2422 3723 4978 6951 8856
0154 1335 2490 3775 5155 7003 9031
0189 1418 2604 3783 5424 7103 9072
0191 1585 2610 3898 5425 7581 9074
0218 1598 2616 3906 5593 7585 9090
0405 1664 2820 3925 5759 7652 9383
0431 1667 2994 3952 5768 7674 9697
0530 1700 3043 3963 5845 7705 9759
0569 1822 3171 4100 5847 7727 9797
0599 1867 3184 4235 5872 8002 9888
0653 2050 3407 4623 5981 8243
0816 2057 3411 4646 6079 8285
0892 2312 3456 4778 6286 8480
0953 2318 3495 4886 6420 8528
1061 2341 3661 4928 6485 8725

# మూడు పార్టీలు బిజెపి తొత్తులే

>> దంటే జగన్ సర్కార్ మాత్రం చంద్రబాబు జైలు, కేసులను పట్టుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు. సిపిఎం బస్సుయాత్ర గత వారం రోజులుగా రాయలసీమ జిల్లాల్లో సాగుతోందని ఏజిల్లాలో చూసినా పంటల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లేక వ్యవసాయ కూలీలు పొరుగు రాష్ట్రాలుకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై కేసులు గురించి తాము పట్టించుకోమని, ప్రజా సమస్యలను గాలికొదిలేస్తే మాత్రం ఊరుకోమని స్పష్టం చేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా బాహుబలి రాజధాని అక్కర్లేదని సిపిఎంగా సూచించామని తెలిపారు. ప్రాంతాల వారీగా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని సూచిస్తే చంద్రబాబు పెడచెవిన పట్టాడన్నారు. అందుకే ప్రజలు బాబును ఇంటికి పంపారంటూ గుర్తుచేశారు. అయితే ఒక్కఛాన్స్ పేరుతో తండ్రి పాల నంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. 25ఎంపిలను ఇస్తే మోడీ గల్లా పట్టుకుని ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ చివరికి మోదీ కాళ్లముందు మోకారిల్లారని ఎద్దేవాచేశారు. కేసుల మాఫీ కోసమే జగన్ రాష్ట్ర భవిష్యత్తును కేంద్రం ముందు తాకట్టుపెట్టాడంటూ ఆరోపించారు. ప్రత్యేకహోదా వస్తే రాష్ట్రానికి పన్ను రాయితీ వెసులుబాటు కలిగి కొత్తగా పరిశ్రమలు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ వచ్చేవని అయితే జగన్ పాలనలో చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఎక్కడైనా కొత్తపరిశ్రమలు వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. పరిశ్రమలు రాక, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేకపోవడంతో ఎంఎ, బిఈడీలు చేసిన యువత చివరకు ఆటోలు నడుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రశ్నించే స్థితిలో వైఎస్సార్సీ, టిడిపి జనసేనలు ఉంటే రాష్ట్రానికి తలమానికమై పోలవరం, కడప ఉక్కు, రైల్వేజోన్, రాయలసీమ కు ప్రత్యేక ప్యాకేజీ సాధించుకునే వాళ్లమన్నారు. కేంద్రానికి భజన చేసే ప్రభుత్వాలున్నంత వరకు రాష్ట్రం అధోగతి పాలవు తోందని విమర్శించారు.

ఈనెల 15న విజయవాడలో తలపెట్టనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అన్ని వర్గాలకు సమన్యాయం

>> అంతకోపం, చిరాకు, అని ఎద్దేవా చేస్తూ మత్స్యకారులకు తొక్కతీస్తాం, తోలుతీస్తామని అన్నారన్నారు. నాయి బ్రాహ్మణులకు తోకలు కట్ చేస్తామన్నారు. బిసిలు జడ్జీలుగా పనికిరారని లెటర్ రాశారన్నారు. జడ్జిలవ్వాలంటే చంద్రబాబు కులంలో మాత్రమే పుట్టాలంట అన్నారు. దళితులుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని అపహ్యాంచుకోవడం అందరికీ తెలిసిందే అని అన్నారు. రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ సిఎం జగన్ ఆలోచనల దగ్గరకు 14 ఏళ్ల సిఎంగా పనిచేసిన చంద్రబాబు సరిపోలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడి జీవన ప్రమాణాలు పెంపొందించడంలో సఫలమైన వ్యక్తి సిఎం జగన్ అన్నారు. ఎక్కడ ఎటువంటి అవినీతికి తావు లేకుండా పార్టీలకు అతీతంగా నేరుగా అర్హులైన లబద్ధిదారుని బ్యాంక్ ఖాతాలోకే సొమ్మును జమ చేసి ప్రతిపక్ష నాయకుల నోళ్లు మూయించిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. చదువుతోనే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని నమ్మిన వ్యక్తి సిఎం జగన్ అని అందుకే రాష్ట్రంలోని ప్రతి పేదవిద్యార్థికి ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఉద్దాన ప్రాంత ప్రజలకు రూ.700 కోట్లతో ఇంటింటికి మంచినీటి పథకం ప్రారంభించి పూర్తి చేసిన ప్రభుత్వం వైఎస్సార్సీ అన్నారు. కిడ్నీ రోగులకు పలాసలో 200 పడకల కిడ్నీ రిసెర్చ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా ఈ నెల చివరి వారంలో సిఎం జగన్ ప్రారంభోత్సవానికి వస్తారన్నారు. సిఎం జగన్ పాలన మెచ్చిన చంద్రబాబు, రాజమండ్రిలో మాట్లాడుతూ టిడిపి అధికారంలో కొస్తే వైఎస్సార్సీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా మరిన్ని పథకాలు ఇస్తానని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రపంచంలో ఇద్దరే మామలని ఒకరు చందమామ అయితే ఇంకొకరు జగన్ మామ అని ప్రతి పేదవిద్యార్థి నేడు ఇంగ్లీషులో మాట్లాడుతూ చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు మన మాతృ భాష అయితే ఇంగ్లీషు ప్రపంచంతో సంబంధం కలుపుకునేందుకు లింక్ భాష అని గుర్తు చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో మీ కుటుంబానికి ఏ ఒక్క మంచి జరిగి ఉంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీకి ఓటు వేయండి అని సిఎం జగన్ మాటలు గుర్తు చేశారు.

# పురందేశ్వరి వైఖరి ఆశ్చర్యకరం!

>> విద్యుత్తు సబ్‌స్టేషన్లును ప్రారంభించారు.మొత్తం నియోజకవర్గంలో రూ.40కోట్లుతో అభివృద్ధి పనులను ఆయన ఆరంభించారు.పశ్చిమ నియోజకవర్గంలో కాళేశ్వరరావు మార్కెట్ పాత శివాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిడిసిఎల్ ప్రయోగాత్మకంగా ఎంసిబి బాక్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.దేశంలోనే తొలిసారి ఈ తరహాలో ఎంసిబిలు ఇక్కడ ఏర్పాటు చేసామన్నారు.. ఇలాంటివి మరిన్ని చోట్లు ఏర్పాటు చేస్తామన్నారు. చంద్రబాబు ఏదో చేస్తాడని విజయవాడ ప్రజలు ఆశపడ్డారు.విజయవాడలో గుళ్లు కూల్చేసాడన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి వచ్చిన తరువాత ఈ గుళ్లు కట్టిస్తున్నారన్నారు. కృష్ణానదిలో రిటైనింగ్ వాల్ నిర్మించి ఇక్కడి ప్రజల కష్టాలను తీర్చారన్నారు. ఆరోగ్య కారణాలతో బెయిల్‌పై వచ్చి చంద్రబాబు నిబంధనలను ఉల్లంఘించారన్నారు.జైలు నుంచి వచ్చిన మరుక్షణమే సంబరాలు,ర్యాలీలు చేసారు. పరామర్శల పేరుతో రాజకీయ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇవన్నీ బెయిల్ షరత్తుల ఉల్లంఘనలే అన్నారు.వచ్చే ఎన్నికల తరువాత చంద్రబాబు ఎపి రాజకీయాల్లో కన్పించరన్నారు.పురందేశ్వరి చంద్రబాబు కలిసి ఒకప్పుడు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచారన్నారు.తరువాత దగ్గుపాటి పురందేశ్వరిని ఆమె భర్తతో సహా ఆ కుటుంబాన్ని టిడిపి నుంచి చంద్రబాబు బయటకు పంపించాడన్నారు.దాంతో కాంగ్రెస్‌లో చేరి కేంద్రమంత్రి పదవిని స్వీకరించిందన్నారు.ఆ పార్టీని మోసం చేసి బిజెపిలో చేరిందన్నారు. మోసగాళ్లు, మోసగాళ్లు ఒక్కటన్న చందంగా చంద్రబాబు గతంలో తమ కుటుంబానికి చేసిన అన్యాయం మరిచి,కేవలం అణగారిన వర్గాల సంక్షేమ ప్రభుత్వాన్ని కులద్రోయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. సిఎం జగన్ పేద ప్రజల కోసం శ్రమిస్తున్నారు. ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి చూపిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వాన్ని ఎన్ని కూటములు కలిసినా ఏమీ చేయలేవన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వెల్లంపల్లిని,తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్‌ను వచ్చే ఎన్నికల్లో మంచి మేజార్టీతో గెలిపించాలన్నారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్, సీఎం జగన్ కార్యాక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్,విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,నగర కార్పోరేటర్లు మండేపూడి చటర్జీ, కొనకళ్ళ విద్యాధరరావు, కొండపల్లి బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 06-11-2023, సోమవారం**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం**
నవమి తె.5.51, ఆశ్లేష మ.1.22,
వ.రా.2.53-4.41
దు.మ.12.13-12.59
2) మ.2.31-3.16
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంగీత, సాహిత్యాలు మీ మనసును ఆకర్షిస్తాయి. నూతన వస్తువులు, ఆభరణాల కొనుగోలు.

**వృషభం :** సమాజంలోని ఉపయుక్తమైన వారితో మిత్రత్వాన్ని ఏర్పరచుకుంటారు.

**మిథునం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉన్నాయి. స్త్రీల సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం :** వ్యాపారాలలో ప్రచార మాధ్యమాలకు అధిక ప్రాముఖ్యతను ఇస్తారు.

**సింహం :** మొండిధైర్యంతో మీ పనిని మీరు చేసుకుపోతారు. ఆత్మాభిమానానికే ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** శుభ కార్యాల విషయంలో మీ మాటనే అందరూ గౌరవిస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలలో తొందరపాటు నిర్ణయాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం :** లేట్ నైట్ పార్టీలలో అపశృతులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**ధనుస్సు :** గడిచిపోయిన కాలాన్ని పట్టించు కోకుండా భవిష్యత్తుకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

**మకరం :** ఈ రోజు ఉదయం కన్నా సాయంత్రం అనుకూలంగా ఉంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం :** ఈ రోజు ఎంతటి వారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకొని పనులు పూర్తి చేయగలుగుతారు.

**మీనం :** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధాని,ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలి

## ఎమ్మెల్యేలు అమ్ముడుపోతే ఓటర్లూ అంతే: ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి సంచలన వ్యాఖ్యలు



**తిరుమల, నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని, అప్పుడే ప్రజలకు మరింత పారదర్శకంగా పాలన అందించే అవకాశం కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ తరహాలో ఎన్నికలు నిర్వహిస్తే ఎమ్మెల్యేలు మరో పార్టీకి అమ్ముడుపోరని, ఓటర్లూ కూడా అమ్ముడుపోయినట్లేనని ఆయన ఘాటుగా వ్యాఖ్యలు చేయడం హాట్‌టాఫిక్‌గా మారింది. 1982లో అప్పట్లో ఎన్టీరామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించి అనతికాలంలోనే ఎన్నికల్లో విజయం అందుకుని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని, అయితే అప్పట్లో కొందరు టిడిపి ఎమ్మెల్యేలు అమ్ముడుపోయి చంద్రబాబుకు మద్దతు తెలియజేశారన్నారు. దీనివల్ల సుపరిపాలన అందించిన ఎన్టీరామారావు పదవిని కోల్పోయారన్నారు. ఇప్పుడు పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రంలో వైసిపిని స్థాపించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొంతకాలం తరువాత ముఖ్యమంత్రి అయ్యాడని, ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు ఓట్లేసి సిఎం చేశారన్నారు. అయితే గత ఎన్నికల్లో 23మంది ఎమ్మెల్యేలను చంద్ర బాబు కొనుగోలుచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేలు కొందరు పార్టీ మారారని, అమ్ముడు పోతే ఓటర్లు కూడా అమ్ముడుపోయినట్లే అవుతుందన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ప్రధాని, ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగితే మంచిదని సూచన చేశారు. టిడిపి అధినేత చంద్రబాబుపై ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ఉదయం తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన నారాయణస్వామి ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## నేటి నుంచి ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి ప్రత్యేక కౌన్సెలింగ్

### కన్వీనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఈ నెల ఆరు నుంచి నిర్వహించనున్నారు. ఈఏపీసెట్ కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో కౌన్సెలింగ్ ఆప్షన్స్ నమోదుకు అవకాశం కల్పించినట్లు నాగరాణి మీడియాకు తెలిపారు. 8న ఆప్షన్ మార్పుకు అవకాశం కల్పిస్తారు. 10న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన అభ్యర్థులు 11 నుంచి 13లోపు కాలేజీల్లో చేరాల్సి వుంటుంది. ఈ ఒక్క ఏడాదే ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన రెండు విడతల కన్వీనర్ కోటా, స్పాట్ కేటగిరి కౌన్సెలింగ్‌లో ప్రవేశం పొందలేకపోయిన విద్యార్థులు మాత్రమే దీనికి అర్హులని నాగరాణి వివరించారు. ప్రవేశాల కోసం ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇంజినీరింగ్‌కు సంబంధించి ఇక కౌన్సెలింగ్ ఉండదనే సమాచారం ప్రచారంలో ఉన్న సమయంలో సాంకేతిక విద్యాశాఖ ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు సాంకేతిక విద్యాశాఖ ద్వారా వెబ్‌సైట్ ద్వారాను తెలుసుకోవచ్చునన్నారు.

# ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి!

## కమిటి సమావేశంలో తీర్మానం, డిసెంబర్ 3న చాటింపు, 6న జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి నిర్వహించాలని ఆదివారం ఏడుగంగమ్మల కమిటీ సమావేశంలో తీర్మానించారు. సమావేశం దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మగుడి కళ్యాణమండపంలో గ్రామ పెద్ద బాలసుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. డిసెంబర్ 3న చాటింపు, 6న జాతర నిర్వహణకు దేవస్థానం తీర్మానించిందని శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సూచనలు చైర్మెన్ దృష్టికి తెచ్చారు. తిరుపతి,వెంకటగిరి జాతరలను ఘనంగా నిర్వహిస్తారని అయితే అక్కడ ఒకే ఒక గంగమ్మను ప్రతిష్టించి జాతరను నిర్వహిస్తారని కానీ శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మలను ప్రతిష్టించి రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తారని వివరించారు. ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణానికి నిర్ణయించామని అయితే టెండర్ల ప్రక్రియలో జాప్యంతో ఆలస్యం అయ్యిందని జాతర సందర్భంగానే కొత్త ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహణకు కమిటి ఏర్పాట్లు చేయాలని చైర్మెన్ శ్రీనివాసులు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి దేవాదాయశాఖ నుంచి టెక్నికల్ మంజూరు టెండర్ల ప్రక్రియ అమలులో ఉందన్నారు. ప్రభుత్వం తిరుపతిలోని తాతయ్య గుంట వెంకటగిరి పోలేరమ్మల జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించారని అలాగే శ్రీకాళహస్తి జాతరను కూడా ప్రకటించే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పిస్తామని శ్రీనివాసులు వివరించారు. ఈ మేరకు త్వరలో జరగబోయే ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేస్తామన్నారు. ఈ సమావేశంలో అంజూరు బాల సుబ్రమణ్యం, స్వర్ణమూర్తి, ఏడుగంగమ్మల కమిటి అధ్యక్షులు కరుణాకర్ గురుకుల్, పాలమంగళం రవి, నాదముని, సెన్నిరు కుప్పం శేఖర్, షణ్ముగం, మొగరాల గణేష్, కొళ్ళూరు హరినాధ్‌నాయుడు, కార్తికేయ, జలకంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ఏడుగంగమ్మల కమిటీ సమావేశం తరువాత విలేకరులతో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

# ఉత్సాహంగా నేవీ మారథాన్: పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలు, యువత



**విశాఖపట్నం, నవంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ నగరంలో ఆదివారం ఎనిమిదివ ఎడిషన్ నేవి మారథాన్ ఉత్సాహంగా జరిగింది. ఆర్కే బీచ్‌లో ఫుల్ మారథాన్, హాఫ్ మారథాన్ , 10కే, కేటగిరీల్లో నిర్వహించారు. ఫుల్ మారథాన్‌ను చీఫ్ వైస్ ఆడ్మిరల్ రాజేష్ పెండర్కార్ జెండా ఊపి ప్రారంభించారు. హాఫ్ మారథాన్‌ను వైస్ ఆడ్మిరల్ శ్రీనివాసన్ జెండా ఊపి ప్రారంభించారు. 10కే రన్నును నగర సీపీ రవిశంకర్ ప్రారంభించారు. ఈ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వైజాగ్ మారథాన్ 2023 పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో నగర వాసులే కాకుండా చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. దీంతో రామకృష్ణ బీచ్ సందడిగా మారింది. నగర ప్రాముఖ్యతను తెలపడానికి ఈ మారథాన్ ఎంతగానో ఉపయోగపడుతుందని నేవీ అధికార్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత,అథ్లెట్స్, నేవీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి యేడాది నేవీ డే ఉత్సవాలకు ముందు నేవీ మారథాన్ నిర్వహిస్తారు.

# జగన్ పాలనలో దళితులపై ఆరువేల దాడులు

## ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్




**జగ్గయ్యపేట, నవంబరు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో నియంత జగన్మోహనరెడ్డి పాలనలో దళితులు,బలహీనవర్గాలు, మైనార్టీలపై దాడులు నిత్యకృత్యమైపోయాయని, ఈ నికృష్టపరిపాలనకు అంత్య ఘడియలు సమీపిస్తున్నాయని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసం వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాలుగున్నరేండ్ల పాలనలో సమాజంలోవున్న అన్ని వర్గాలను మోసంచేశారని, రాష్ట్రంలోని ప్రతి కులం, ప్రతి వర్గం కూడా ఎంతో నష్టపోయిందన్నారు. జగన్ సిఎం అయినప్పటి నుండి గమనిస్తే నిరంతరం అధికార మదంతో దాడులు జరుగుతూనే ఉన్నాయని, నాలుగున్నరేండ్ల పరిపాలనలో దళితులపై ఆరు వేల దాడులు జరిగాయని విచారం వ్యక్తంచేశారు. ప్రతి సభలోనూ నా ఎస్‌సిలు, నా ఎస్‌టిలు, నా మైనార్టీలు అంటూ ఎలుగెత్తి మాట్లాడే జగన్మోహనరెడ్డి వారిపై దాడులు జరుగుతుంటే ఇంత వరకు ఒక్కసారి కూడా ప్రతిస్పందించలేదని విమర్శించారు. మొన్న కంచికచర్లలో దళిత యువకుడు కాండ్రు శ్యాంకుమార్‌పై జరిగిన అమానుష దాడికి నిజంగా ఏ1 ముద్దాయి జగన్మోహనరెడ్డి అయితే ఏ2 ముద్దాయి హర్షవర్ధన్‌రెడ్డిగా మనం పేర్కొనాలని, దళిత యువకునిపై దాడిచేసి నోట్లో మూత్రం పోసి తాగమనటం ఎంతటి దుర్మార్గమో, నీచమో అందరూ ఆలోచించాలన్నారు. ఇటీవల ఒంగోలులో కూడా నవీన్ అనే గిరిజన యువకుడి నోట్లో మూత్రం పోసి అవమానించిన సంఘటన జరిగిందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులన్నింటి వెనుక ఒకే ఒక సామాజికవర్గం ఉందని కనబడుతోందన్నారు. ఎందుకు ఈ సామాజికవర్గానికి అంతటి అహంకారం, మదం వచ్చిందని నిందించారు. పాలకుడి వ్యవహార తీరును బట్టి కిందిస్థాయిలోని వారి ప్రవర్తన ఆధారపడి ఉంటుందని, ఇప్పటి వరకు జరిగిన దాడులను గమనిస్తే ఇది సుస్పష్టంగా తేటతెల్లం అవుతుందన్నారు.

దళితులపై నిరంతరం జరుగు తున్న దాడులను చూస్తే ఏరకంగానూ జగన్మోహనరెడ్డికి సామాజిక సాధికారిక బస్సుయాత్ర జరిపే అర్హతలేదన్నారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే మన రాష్ట్రం ప్రధమస్థానంలో ఉందన్నారు. నాలుగు జిల్లాల మధ్యలో 15 దళిత నియోజకవర్గాల మధ్యలోవున్న ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని నీరుగార్చి రాక్షసానందం పొందుతున్న జగన్మోహనరెడ్డి దుర్మార్గాని నిరసిస్తూ ప్రభుత్వానికి బుద్ధివచ్చే వరకు దళితుల పక్షాన ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ నిలబడి పోరాడుతుందన్నారు.

# దుర్గమ్మ సేవలో సైనా సెహ్వాల్



సైనా సెహ్వాల్ మరియు ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌ట్యాక్స్ మిదాలి మధుస్మితలకు వేదాశీర్వచనములు అందజేస్తున్న పండితులు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 5, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను ప్రముఖ టెన్నిస్ క్రీడా కారిణి సైనా సెహ్వాల్ దర్శించుకున్నారు. అలాగే ఏపి, తెలంగాణ ఇన్‌కంటాక్స్ కమిషనర్ మిథాలి మధుస్మిత ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు శ్రీ దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన తమ్మన వెంక కిరణ్‌కుమార్ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రు.1లక్ష విరాళాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి ఆలయ అధికారులు శ్రీ దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



చైర్మన్‌కు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆదివారం సూర్యోపాసనను అర్చకస్వాములు ఆదివారం నిర్వహించారు. సూర్యనమస్కారములు,ఆదిత్య హృదయం, అరుణ పారాయణ నిర్వహించిన తదుపరి నివేదనలు సమర్పించారు. ధూప,దీపనైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

# విఆర్వోస్ సంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలి: ఎపి అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు




సమావేశంలో మాట్లాడుతున్న భూపతిరాజు రవీంద్రరాజు

**గుంటూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** సీనియర్ అసిస్టెంట్ పదోన్నతుల్లో విఆర్వోలకు ప్రస్తుతం ఉన్న 40శాతాన్ని 70శాతానికి పెంచాలని, ఖాళీగా ఉన్న సీనియర్ సహాయకుల పోస్టుల్లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ క్రింద 70శాతం పదోన్నతులు విఆర్వోలకు కేటాయించాలని, ఆసక్తిగల విఆర్వోలు జూనియర్ సహాయకులుగా వెళ్లడానికి అవకాశం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు కోరారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో విజయవాడలో విజయోత్సవ సభను నిర్వహిస్తామని తెలిపారు. విఆర్‌వో'లు అధిక పనిభారం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులు నిర్ణయించేలా చర్యలు తీసుకొని, విఆర్వో'ల ఖాతాల్లో రీసర్వే బిల్లులు వెంటనే జమచేయాలని కోరారు. సెలవు రోజుల్లో కాకుండా బిఎల్‌వోల డ్యూటీలు పనిదినాల్లోనే స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని బిఎల్‌వో'ల గౌరవ వేతనం వెంటనే మంజూరు చేయాలని, విఆర్వోల సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలపై జాప్యం లేకుండా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేసే వారిపై నాన్ బయిలబుల్ కేసులుపెట్టి తక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు. అంతేగాక రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పేరు మార్చాలని ఎపి ఆర్ ఎస్ఎ నిర్ణయాన్ని రాష్ట్ర విఆర్వోల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రభుత్వం పేరుమార్పుపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని తెలిపారు. 3వ శుక్రవారం ఉద్యోగుల ఫిర్యాదుల దినంగా ప్రకటించినప్పటికి ఒక్కసమస్య కూడా పరిష్కరించలేదు.

ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం.అప్పలనాయుడు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలాజీ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి ఎ.మౌళిభాష, ఉపాధ్యక్షులు ఎంలక్ష్మీ నారాయణ, ప్రచార కార్యదర్శి ఎం.బాపూజీ రాష్ట్ర నాయకులు మరియు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు రేపు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 9న అంకురార్పణ



**తిరుపతి,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈనెల 10వతేదీ నుండి మొదలయ్యే కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం(రేపు)ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. 7వతేదీ మంగళవారం ఉదయం ఆలయంలో శాస్త్రోక్తంగా ఈ శుద్ధి కార్యక్రమం ఆలయ అధికారులు, అర్చకులు చేపడతారు. ఈ సందర్భంగా కుంకుమార్చనసేవ, విఐపి బ్రేక్ రద్దయ్యాయి. 10వతేదీ నుండి 18వరకు జరగనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14న మంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా 18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు ఉంటాయి.

## 12న దీపావళి ఆస్థానం, ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. ఆరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేపడతారు. వేంకటేశ్వర స్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విష్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఈ సందర్భంగా 12వతేదీ ఆదివారం ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

### బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీకాంత్



**తిరుమల, నవంబర్ 5ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అం దరికీ మంచి జరగాలని, స్వామి వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన సాంప్రదాయ దుస్తుల్లో శ్రీవారిని దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు 5,ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకటజ్యోతిర్మయి కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి.మోహన్,హరిదాసులు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందించారు. తదుపరి ఆలయ అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అదించిన శ్రీస్వామి అమ్మవార్ల చిత్ర పటమును బహూకరించారు.



# శివయ్యను దర్శించుకున్న 30వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసు కున్నట్లు వెల్లడించారు. గత రెండు రోజులుగా రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు.ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ఆదివారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3001 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. 94 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 22జరిగాయి.అర్చనలు 131, గోపూజలకు 84మంది దీపారాధన 36 హోమాలు 17 జరిగినట్లు అధికారులు వివరించారు.

వార్త


గొప్పవారిలోని లోపాలు మూర్ఖులకు ఓదార్పు.

-ఐజాక్ డిజ్రాయలి

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా రాజకీయ నేతలతోపాటు ప్రజలకు కూడా తెలుసు. కానీ అవిలేకుండా ఎన్నికల్లో విజయం సాధించ లేమనే వాస్తవం కూడా నేతలకు తెలియంది కాదు. అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో ఈ పార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశాలుంటే అక్కడ నిబంధనలను తుంగలోతొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, మిజోరం శాసనసభలకు జరుగుతున్న ఎన్నికల్లో ఇప్పటికే పెడుతున్న ఖర్చు ఊహాలకు అందడంలేదు. ఇప్పటివరకు తెలంగాణలో దాదాపు రూ. 350కోట్లకుపైగా విలువకలిగిన మద్యం,చీరలు, బంగారం, డబ్బు పట్టుబడింది. కేవలం పోలీసుల తనిఖీల్లో ఇవి పట్టుబడ్డాయి. పట్టుబడింది సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు. వాస్తవంగా శాసనసభ నియోజకవర్గంలో ఒక్కొక్క అభ్యర్థి నలభైలక్షల రూపాయలకుమించి వెచ్చించడానికి చట్టం అంగీకరించదు.కానీ కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదుల్లో విస్మయం కలిగిస్తున్నది. తెలంగాణలోనే కాదు అటు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోనూ విచ్చలవిడిగా వెచ్చిస్తున్నారనే వార్తలు అందుతున్నాయి.దాదాపు ప్రతి నియోజక వర్గంలో కనిష్టంగా పదికోట్ల రూపాయలకు తక్కువ కాకుండా మొదలై వంద, రెండువందలకోట్లకు పైగా ఖర్చు చేయడానికి అవకాశాలున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరోపక్క ఇంకుబొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. బుజ్జగింపుల పర్వంలో కూడా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు చెబుతున్నారు.ఈ పర్వంలోనే ఎవరు కోట్లు ఖర్చుపెట్టిన అభ్యర్థులు ఇప్పటికే ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి.ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలుచేసినా, మరోపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టుచేస్తున్నా ఇవేమీ ఆగడంలేదు.అసలు పోలీసులున్నా, ఈ చట్టాలున్నా ఏ మాత్రం భయపడుతున్నట్లు లేకుండా పోతున్నాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటమే కారణం కావచ్చు.ఇప్పుడే కాదు ఏఎన్నికల్లో వచ్చినా కోట్లాది రూపాయలు పట్టు బడుతూనే ఉన్నాయి. కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫల మవుతున్నారని చెప్పొచ్చు. కేసులు ఏళ్లకొద్దీ పెండింగులో ఉంటున్నాయి. 2014సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 1649కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఐదువందలోపు కేసులకు మాత్రమే. వీటిలో కూడాకొన్ని హైకోర్టుకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవిచారణలో ఎన్నోవందలాది కేసులు నేటికీ పెండింగ్‌లో ఉండగా,మరికొన్ని దర్యాప్తు దశలోనే కొనసాగుతున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇచ్చి ఆశ చూపడం భారతీయ శిక్షాస్మృతి ఐపిసిసెక్షన్ 171/బి,171ఇ ప్రకారం ఒకసంవత్సరం జైలుశిక్ష వేయాలి.ఇకవివిధమతాలు,ప్రాంతాలు,కులాలు జాతుల మధ్య వైష్యమాలు రెచ్చగొట్టేలా ప్రచారంచేసినా కరపత్రాలు పంపిణీ చేసినాఐపిసి సెక్షన్ 505ప్రకారం ఐదేళ్ల జైలుశిక్ష,ఎన్నికల్లో విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడికి పాల్పడితే ఐపిసి సెక్షన్ 332, 333,353 ప్రకారంపదేళ్ల జైలుశిక్ష.ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలు స్పష్టంగాఉన్నాయి.వాటిని ఏమాత్రంపాటిస్తున్నారు?సభలు నిర్వహించాలంటే ఇప్పుడు కోట్లల్లో ఖర్చు పెట్టాల్సిందే. రోజువారీ కూలి చెల్లించి బీరు,బిర్యానీ ఇస్తే తప్ప కదలిరావడం లేదు.ఇది అందరికి తెలిసిన రహస్యమే.ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకుచర్యలు తీసుకుంటున్నారో పరిశీలిస్తే ఎలక్షన్ కమిషన్‌సామర్థ్యం చెప్పకనే చెబుతున్నది.అందుకే ఈ డబ్బు,మద్యం పంపిణీ యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఏదోఒక్క తెలంగాణలోనే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదేపరిస్థితి.2014లోకసభ ఎన్నికల్లో అన్నిపార్టీలు కలిసిదాదాపు రూ.35వేలకోట్లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారఅంచనాలే చెబుతున్నాయి. 2019ఎన్నికలు వచ్చే సరికి అదిరూ.50 వేల కోట్లకుపైగా చేరుకున్నదని అంచనా.2024లోజరగబోయేసార్వత్రిక ఎన్నికల్లో అదిలక్షకోట్లుదాటబోతుందని ఆశ్చర్యపడాల్సిన పనిలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల్లో ఇలా ఖర్చుపెట్టడం,తిరిగి సంపాదించుకోవడంలో కూడా నేతలు పోటీపడుతున్నారు.అందుకే కొందరు రాజకీయ నాయకుల ఆస్తులు అంచనాలకుమించి ఊహాతీతంగా పెరిగిపోతున్నాయి. ఎన్నికల ప్రక్రియ ఒకవిధంగా మారిపోతున్న తరుణంలో ప్రజాస్వామ్య వాదులు ఆందోళన చెందుతున్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణంవంటివి.ఆ ఎన్నికలే రాను రాను ఖరీదైన వ్యాపారంగా మారిపోతున్నాయి.ఓటుకు వెల కట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఈసీఐ.అందుకే భవిష్యత్తు దృష్టిలోఉంచుకొని రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా రాజ్యాంగపాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని పట్టభద్రులకుఎన్నికల నిర్వహించేందుకురాజ్యాంగ నిర్మాతలు కేంద్రఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేయగలిగితే కొంతవరకైనా ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుంది. ఇలాగే కొనసాగితే పైసల స్వామ్యంగా మారిపోకతప్పదు.

ఈ లోకానికి కొత్తవాళ్లంగా వస్తాం, అతిథుల్లా ఉంటాం, స్నేహితుల్లా వెళ్లిపోతాం.



రవీంద్రనాథ్ ఠాగూర్

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ,ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన ఆర్జిత సెలవులను నగదు, జిపిఎఫ్, ప్రయాణ భత్యాలు, వైద్యఖర్చుల బిల్లులు, గ్రాట్యుటీ, 11వ పీఆర్సీ, డిఏ తదితర బకాయిలను విడుదల చేయాలి. బిలుల్లన్నీ పెండింగ్లో ఉండడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఉద్యోగులు తమ పిల్లల చదువు కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం, గృహ నిర్మాణం కోసం,ఆస్పత్రుల ఖర్చుల కోసం తాము దాచుకున్న భవిష్య నిధిలోన్లు సకాలంలో రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అవసరాల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. జిపిఎఫ్, పిఎఫ్ బిల్లులు రాకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల బకాయిలన్నీ సెప్టెంబరులో చెల్లిస్తామని చెప్పినా అమలుకాలేదు. తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఎన్నికల బాండ్లు

ఎన్నికల బాండ్ల విధానంలో తప్పొప్పులపై ఐదుగురు సుప్రీం న్యాయమూర్తుల బెంచ్ వానదలు వింటోంది. ఐదేళ్ల క్రితం మొదలైన ఈ విధానం అనతికాలంలోనే ఎన్నికల ఫండింగ్‌లో కీలకంగా మారింది. పార్టీలకు వచ్చే నిధుల్లో అరవై శాతం ఇదే మార్గాన వస్తుండడం విశేషం. అనుకున్నట్టుగానే వచ్చే నిధుల్లో 56 శాతం అంటే మిగతా పార్టీకు వచ్చే నిధులకన్నా ఎక్కువ శాతంఅధికార పార్టీకే దక్కుతున్నాయి.ఈ విధానంలో ఎవరైనా సంస్థలు,వ్యక్తులు తమపేర్లు వెల్లడించకుండా స్టేట్ బ్యాంకులో డబ్బు చెల్లించి బాండ్లు కొని వాటిని తమకు నచ్చిన పార్టీకి డొనేట్ చేయవచ్చు. ఆపార్టీ వాటిని డబ్బుగా మార్చి ఎన్నికలకైనా, ఇతర సంబంధిత అవసరాలకైనా వాడుకోవచ్చు. ఇంతకు ముందు అలా డబ్బు రూపంలో అయితే డొనేట్ చేయడానికి ఆ సంస్థ లాభాల్లో 7.5 శాతం మించకుండా ఉండాలన్న నియమం ఉండేది. ఈ విధానంలో అలాంటిదేమీ లేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కూలీల కొరత

ఎన్నికల ప్రచార ప్రభావం వ్యవసాయ పనులపై పడింది. రాజకీయ పార్టీలు గ్రామాలలో ప్రచారం ఉదయం, సాయంత్రం నిర్వహించితే వ్యవసాయ కూలీల సమయం వృధా కాదు. వ్యవసాయపనులకు కూడా ఎలాంటి ఇబ్బందిఉండదు. మధ్యాహ్నం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం వలన వ్యవసాయ పనులకు కొరత ఏర్పడుతుంది. కూలీలు దొరకడం లేదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### భగ్గుమంటున్న ఉల్లిధరలు

ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి ధర అమాంతం పెరుగుతూ ఉంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెరిగిన ఉల్లి ధరలకు జనం గగ్గోలు పెడుతున్నారు. ఉల్లిపంట దిగుబడి లేకపోవడంపక్కరాష్ట్రాల నుండి రాకపోవడంవల్ల ఇక్కడ వ్యాపారస్తులు అమాంతం ధరలు పెంచేశారు. మొన్నటి దాకా కిలోకి 40 రూపాయల ధర ఉన్న ఉల్లి నేడు అమాంతం 80 రూపాయలవరకు పెరిగింది. రాబోయే రోజుల్లో 150రూపాయల వరకుకూడాపెరుగుతుందనిఅంటున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ఉల్లిధరలు తగ్గించే విధంగా ప్రయత్నాలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మార్గదర్శకాలు అమలు చేయాలి

నేరాలు చేసి కారగారాల్లో కొన్ని సంవత్సరాల తరబడి శిక్షను అనుభవిస్తూ ఆర్థిక ఇబ్బందులతో జరిమానా చెల్లించలేక, బెయిల్‌కు పూచీకత్తు సమర్పించుకోలేక జైళ్లలో మగ్గిపోతున్నవారు కొన్ని వేలమంది ఉన్నారు.ఇలాంటి వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి నిధులను కూడా సిద్ధం చేసి విడుదల చేయడానికి కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాల్లోని జైళ్లల్లో ఉంటున్న ఖైదీల వివరాలు తెలియచేయాలనీ అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. దీని కోసంఅన్ని జిల్లాస్థాయిల్లో సాధికార కమిటీలను త్వరగా ఏర్పాటుచేసి అర్హులైన ఖైదీలను గుర్తించి వారి వివరాలను సిద్ధం చేసి పంపించమని కోరింది. కావునా కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలను దేశంలోని అన్నిరాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారుల వీలైనంత తొందరగా జాబితాను రూపొందించి ఇందుకు సంబంధించినమార్గదర్శకాలను పాటించి ఖైదీలవిడుదలకు సహకరించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసికఒత్తిడిని తగ్గించివారిలో ఏకాగ్రత, చొరవ, ఆత్మవిశ్వాసం,పోటీతత్వం పెంపొందించడానికిపాఠశాలల్లో ఆటవిడుపు దోహదపడాలి. కానీదేశంలో ప్రస్తుతమున్న విద్యావ్యవస్థల్లోఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరగవుతూ వస్తున్నాయి.మనదేశంలో 62శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలులేవు. అలాగే 52 శాతానికి పైగా ప్రైవేట్ స్కూళ్లలోను ఇదే దుస్థితి నెలకొంది. ఆటపాటలతో కూడిన చదువులు ప్రగతికి మెట్లుగా బాసిస్తాయి. కావునా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలాలను ఏర్పాటు చేసి అవసరమైన క్రీడా పరికరాలను అందచేయాలి. అప్పుడు విద్యార్థులందరూ చదువుతో పాటుగా క్రీడల్లో రాణిస్తారు.

-చింతల ప్రశాంత్, జనగామ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ధాన్యం కొనుగోలు సమస్యలు తీరేదెప్పుడు?

**కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయిస్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది.**

కె.శ్రీనివాస్

రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో సుమారుగా 15 లక్షల ఎకరాలలో రైతులు వరిపంట సాగు చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, అమలాపురం, ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా,గుంటూరు తదితర జిల్లాల్లో అత్యధికంగా వరిసాగు అయింది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు మరోవైపు విద్యుత్ కోతలు ఫలితంగా సాగునీరు అందక పొట్టదశకు వచ్చిన వరిపంట దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సాగునీటి కోసం రాత్రనక, పగలనక పంట పొలాల గట్లపై కాపలా ఉండి ఎంతో కష్టపడి రైతులుపంట పండిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి నుండి కిందిస్థాయి అధికారుల వరకు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు జిఎల్‌టి(గన్నీ బ్యాగులు, లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్) రూపంలో రూ.250 లబ్ధి చేకూరుస్తున్నామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా స్థాయిలో అధికారులు ప్రకటిస్తున్నారు. అయితే గత అనుభవాల రీత్యాచూసినా ప్రభుత్వం చెప్పేదానికి ఆచరణకు పొంతన ఉండడం లేదు. అనివార్యంగా రైతు రోడ్డెక్కితే కానీ ధాన్యంకొనుగోలు సమస్యలు తీరడం లేదు. ఆరుగాలం కష్టపడి పంట పండించడం కంటే ఆ పంటను అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది.పంట పండించడానికే కాదు అమ్ముకోవడానికి కూడా రైతు పెట్టుబడి పెట్టవలసి వస్తోంది. ధాన్యం కొనుగోలు నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయి. దళారీ వ్యవస్థ పూర్తిగా రద్దు చేశామని ప్రభుత్వం చెబుతోంది. కల్లాల నుండే ధాన్యాన్ని సేకరిస్తున్నామని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు.మరి కల్లాల వద్ద రైతులు కన్నీళ్లు ఎందుకు పెట్టుకుంటున్నారు.దీనికి ప్రభుత్వంవైపు నుండి సమాధానంలేదు. కల్లాల నుండి ధాన్యం కొనుగోలు జరగడం లేదు. ఆ విధంగా జరిగితే నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతుల నుండి మిల్లర్లు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు. రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లనవసరం లేదని ముఖ్యమంత్రి, పౌర సరఫరాల మంత్రి చెబుతున్నారు. ధాన్యం రైస్ మిల్లుకు చేరిన తర్వాత రైతు భరోసా కేంద్రం అధికారి రైతుకు ఫోన్ చేసి మీ ధాన్యం ఫలానా మిల్లు దగ్గర ఉంది. ఆ మిల్లు యజమానితో మాట్లాడుకోమని చెబుతారు. తేమ శాతం, నూక శాతం ఎక్కువ ఉందని, బరువు తక్కువ ఉందని డబ్బులు చెల్లిస్తే కానీ ధాన్యాన్ని అన్లోడ్ చేయమని మిల్లర్లుచెప్పడంతో అనివార్యంగా రైతులు డబ్బులు కట్టాల్సివస్తోంది. లారీ మిల్లుకు చేరే నాటికి కొంత డీజిల్ ఖర్చు అవుతుంది.ఈ తగ్గిన డీజిల్ మేరకు మిల్లు వద్ద తూకంలో కొంత బరువు తగ్గుతుంది.ఆ పేరుతో కూడా రైతులను మోసగిస్తున్నారు. ఏ రైతైనా ప్రశ్నిస్తే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తరగాల్సిందే. ఒకసారి మిల్లుకు చేరిన ధాన్యం మరలా ఆన్‌లైన్ కావడానికి వారం, పదిరోజులు పడుతుంది.

చేసేదిలేక గొడవ పడలేక మిల్లర్లకు రైతులు డబ్బులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రైతుకు మద్దతు ధర చెల్లించామని గొప్పగా చెబుతోంది. రైతు భరోసా కేంద్రం వద్ద తేమశాతం,నూకశాతం నిర్ధారిస్తున్నారు. ఆర్‌బికెలకు కేటాయించిన వేబ్రిడ్జి కాటాల వద్ద తూకం వేసి రైతులకు ట్రక్‌షీట్లు ఇస్తున్నారు. ట్రక్‌షీట్ ఇచ్చిన తర్వాత రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి అప్పగించినట్లే. ధాన్యం నిబంధనల ప్రకారం ధాన్యం మిల్లులకు వద్దకు చేరిన తర్వాత రైతుకు ఎటువంటి సంబంధంలేదు.మరి ఆచరణలో ప్రభుత్వ అధికారులు ఈ నిబంధన ఎందుకు అమలు చేయడం లేదు. ధాన్యం కల్లాల వద్దే నాణ్యతా ప్రమాణాలు చూసుకోవాలి తప్ప మిల్లుకు చేరిన తర్వాత ఇబ్బందులకు గురిచేయడం తగదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం



లేదు. ఆర్‌బికెల వద్ద ఉన్న తేమశాతం లెక్కింపు మిషన్లు రైస్ మిల్లుల వద్ద ఉన్నమిషన్లు ఒకేరకమైనవికావు.ఈ తేడాలు రాకుండా ఆర్‌బికే నిర్ణయించిన తేమశాతం, నూకశాతం,వేబ్రిడ్జి తూకం ఆధారంగానే మిల్లుల వద్ద ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలి. గన్నీ బ్యాగులు, లోడింగ్, రవాణా పేరుతో రూ.250లు రైతుకు లబ్ధి చేకూరుస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్న దాంట్లో పూర్తి వాస్తవం లేదు. గోనెసంచులు రైస్ మిల్లర్లు రైతు భరోసా కేంద్రాలకు అందిస్తున్నారు. ప్రభుత్వం మాకు ఎటువంటి అద్దె చెల్లించడం లేదని మిల్లర్లు చెబుతున్నారు. రైతులకు ఇస్తున్న గోనె సంచులలో దాదాపు 30 శాతం చినిగిన సంచులు ఇస్తున్నారు. వాటిని మరమ్మతులు కూడా చేయడం లేదు.చినిగిన గోనె సంచులలో పట్టిన ధాన్యం నేలపాలై రైతులు నష్టపోతున్నారు. క్వింటాకు హమాలీ ఛార్జీలు రూ.25 ఇస్తున్నారు. ధాన్యం సొమ్ములతోరైతుల ఖాతాలకు జమ చేస్తామని చెబుతున్నా ఆచరణలో పూర్తిగా రైతులకు చేరడంలేదు. రవాణాకు సంబంధించి క్వింటాకు రూ.50 లోపే ఖర్చవుతుంది. ఏ విధంగా చూసినా క్వింటాకు రూ.100 లోపే జిఎల్టి రూపంలో రైతుకు అందుతోంది.జిఎల్టి పేరుతో రూ.150లు ఎవరికి చేరుతున్నాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ధాన్యంకల్లాల వద్దకు చేరిన తర్వాత కొనుగోలు కేంద్రాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేయాల్సివస్తోంది. గోనెసంచులు అందుబాటులో ఉండవు. సంచులు ఇచ్చినా రవాణాకు లారీలు ఏర్పాటు చేయరు. వర్షాలు పడి ధాన్యం తడిసిపోతే నానా ఇబ్బందులు పడాల్సివస్తోంది. సామాజిక కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. సకాలంలో ధాన్యంకొనుగోలు చేయకపోవడంతో ఆ ధాన్యాన్నికాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలా కాయాల్సివస్తోంది.సరైనటార్పాలిన్లు రైతుకు అందుబాటులో లేవు. ఎరువుల సంచులతో కుట్టిన బరకాలనే వాడుతున్నారు. రైతు ధాన్యం అమ్మిన 21 రోజుల్లో నగదు బ్యాంకులలో జమచేస్తామని చెప్పున్నా ఆచరణలో నెల దాటిపోతుంది. ధాన్యం మిల్లుకు చేరి ఆన్‌లైన్ అయిన తర్వాత వెంటనే ఆన్‌లైన్ కావడం లేదు. ఫలితంగా నగదు చెల్లించడం ఆలస్యం అవుతోంది.నవంబర్, డిసెంబర్ నెలలు తుఫాన్ల కాలం కావడంతో కొనుగోలు నిబంధన ప్రకారం ధాన్యం 17శాతం తేమ వచ్చే వరకు ఆరబెట్టడానికి రైతు చాలా ఇబ్బంది పడాల్సివస్తోంది. తేమ శాతం నిబంధనలు సడలించాలి. ధాన్యం అమ్ముకుల సందర్భంగా కౌలు రైతులు మరింతగా నలిగిపోతున్నారు. 80 శాతం ధాన్యం ఉత్పత్తి కౌలు రైతుల కష్టమే.పంట సాగుదారు హక్కుపత్రాలు ఇవ్వకపోవడంతో ఈ-క్రాప్‌లో భూ యజమానుల పేర్లనే నమోదు చేస్తున్నారు. యజమానుల పేరుతో ధాన్యం కొనుగోలు చేసి వారి బ్యాంకు అకౌంట్‌లకే నగదు జమ చేస్తున్నారు. కష్టపడి పంట పండించిన కౌలు రైతు పేరుతోధాన్యం కొనుగోలు చేయకపోవడం అన్యాయం. గతంలో వలె గ్రామ రెవెన్యూ అధికారి ధ్రువపత్రం ఆధారంగా కౌలు రైతులనుండి ధాన్యం కొనుగోలుచేయాలి. ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతులు, రైతు సంఘాలతో ప్రభుత్వం చర్చించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులతో నియమించిన వ్యవసాయ సలహామండలి సభ్యులతో మాత్రమే మాట్లాడుతున్నారు. ఫలితంగా వాస్తవ సమస్యలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి వెళ్లడం లేదు.ఖరీఫ్‌సాగుకు ఒకఎకరాకు సుమారుగారూ.38,700 వరకు ఖర్చుఅవుతుంది. కౌలు 13నుండి 16బస్తాల వరకు చెల్లిస్తున్నారు. ఖరీఫ్‌లో సరాసరి దిగుబడి 26 నుండి 28 క్వింటాళ్లకు వస్తోంది. కౌలు రైతుకు గడ్డి కూడా మిగలడం లేదు. కౌలుతో కలుపుకుని సరాసరి పెట్టుబడి రూ.63,255లు అవుతోంది. 28 క్వింటాళ్ల దిగుబడి వస్తే రూ.61,124లు ఆదాయం వస్తుంది. ఖరీఫ్‌లో నష్టాలు వచ్చినా రబీలో కాస్త మిగులుతుందని, అప్పులు పుడతాయని, పాడి పశువులకు కాస్త గడ్డి దొరుకుతుందని ఆశతో ప్రత్యామ్నాయ ఉపాధి లేక కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు.నష్టాలపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయిస్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది. ●

# మన విదేశాంగ విధాన పయనం ఎటువైపు?

డాక్టర్ కోలావాలం రామ్‌కిశోర్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను వెంటనే నిలుపుదల చేసి సైన్యాలను యథాస్థానానికి మళ్లించాలని ప్రపంచ దేశాల పౌరులందరూ ముందుకు వచ్చి ప్రపంచ శాంతికై ప్లకార్డులతో, బ్యానర్లతో,నినాదాలతో ర్యాలీలు చేస్తున్నారు. గాజాలో పౌరుల హత్యలు దమనకాండకు తక్షణం ముగింపు పలకాలని అంతర్జాతీయ సమాజం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తుంది. ఇప్పటికే పాలస్తీనాలో మృతుల సంఖ్య 8000పై చిలుకు చేరింది.లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారు. స్త్రీలు, వృద్ధులు, పసిబిడ్డలు సహాయం కోసం ఆర్తనాధాలు చేస్తున్నారు. నిరాయుధులైన అమాయక ప్రజలపై, ప్రజలనివాస గృహాలపై, ఆస్పత్రులపై, స్కూళ్లపై బాంబుదాడులు, మిస్సైళ్లను రాత్రింబవళ్లు ఎడతెరపి లేకుండా ప్రయోగిస్తున్నారు.మానవత్వం, కనికరంలేకుండా ముక్కుపచ్చలారని పసిపిల్లలపై ఈ అమానుష ప్రతీకారదాడులు చేయడం ఏమిటి?యుద్ధానికి కూడా ఒక నీతి,కట్టుబాటు, నియంత్రణలు లేవా? అంతర్జాతీయ యుద్ధ నియమాలు లేవా? యుద్ధ బాధితుల పునరావాసానికి అవకాశం లేదా? రెడ్‌క్రాస్ సహాయం, యూ.యన్.ఓ వైద్యసహకారం ఏమాత్రం చాలడంలేదు. ప్రజలకు తాగడానికి నీరు,దుస్తులు,ఆహారం పిల్లలకు పాలు, మందులు, కరెంట్, ఇంటర్‌నెట్ మొదలైనవి లభ్యంకావడంలేదు. సాధారణ పౌరులకు దాడుల నుండి రక్షణ లభించడం లేదు. కనీస కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగు ప్రదేశంలేదు. సుమారు 23 లక్షల మంది సాధారణ పౌరులు గాజా ఓపెన్ జైలులో నిర్బంధించబడి ఉన్నారు. అసహనంతో యువత 'హమాస్' రూపంలో తలెత్తింది.ఇదివరలో చేసిన అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ ఒప్పందాలను ఇజ్రాయిల్ ఏకపక్షంగా ఉల్లంఘించింది. తన సైనిక మదంతో రోజురోజుకు ఇజ్రాయిల్ సరిహద్దులు దాటి పాలస్తీనా భూభాగాలను ఆక్రమించుకుంటూ పాలస్తీనాప్రజలను రెండు వైపులా ఒకమూలకు నెట్టివేసింది.హమాస్ యువకులు ఉగ్రవాదులు అని ముద్ర వేసింది. హమాస్ ప్రజలు నిజానికి ఉగ్రవాదులు కారు. వారు పాలస్తీనా దేశభక్తులు. పాలస్తీనా భూభాగ హక్కులు, మానవ హక్కులు పరిరక్షణకు ప్రదర్శనకారులు పెద్దఎత్తున పిలుపునిచ్చారు. పాలస్తీనా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడా నికి తొలిప్రాధాన్యత ఇవ్వాలని నినాదాలు మారుమ్రోగాయి. టర్కీరాజధాని ఇస్తాంబుల్‌లో జరిగినర్యాలీలో వేలాది మంది స్త్రీ, పురుషులు, వృద్ధులు సైతం పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి అధ్యక్షుడు 'రిసెన్ తయ్యప్ ఎర్డోగన్' ప్రసంగిస్తూ ఇజ్రాయిల్‌ను దురాక్రమణదారు దేశంగా అభివర్ణించారు. హమాస్ ఇజ్రాయెల్ ప్రజలపై ఆకస్మిక దాడులను ఖండించారు. దానిని ప్రపంచంలో ఏదేశంలో కూడా, ఎవరు కూడా సమర్థించడంలేదు. అయితే తమదేశ విముక్తి కోసం తమ దేశ భూభాగాల విముక్తి స్వాతంత్ర్యంకోసం, పోరాటంచేసే హమాస్ యువకులను స్వాతంత్ర్య పోరాట యోధులుగా గుర్తించాలనీ, వారి చారిత్రక పోరాట చర్యలను ఉగ్రవాదంతో ముడిపెట్టరాదనీ, ఆయన విజ్ఞప్తి చేశారు. హమాస్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించడం సరికాదన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో హెబ్రోన్‌తోపాటు యూరోప్‌లోని కోపెన్‌హాగన్, రోమ్ స్టాక్ హోమ్,ఫ్రాన్స్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దఎత్తున ర్యాలీలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. పారిస్‌లో అక్కడి ప్రభుత్వం ప్రదర్శనలపై నిషేధం విధించినప్పటికీ వేలాది మంది ప్రజలు క్యాండిల్ ర్యాలీలతో రోడ్డుపై కొచ్చి గాజాలో యుద్ధ విరమణపై మొత్తంగా పాలస్తీన విమోచనకు తమ మద్దతును తెలుపుతూ, నిరసన ప్రదర్శనలుచేశారు.అయితే మనదేశంలో పెద్దగా స్పందన లేదు ప్రధాని మోడీ హమాస్ దాడిని ఖండించి ఇజ్రాయిల్‌కు తన పూర్తిమద్దతు ప్రకటించారు. మనదేశం ప్రజాస్వామిక దేశంగా చెప్పుకుంటున్నా అలీనదేశాలకు లీడర్‌షిప్ వహించిన దేశంగా పేరుపొందినా,శాంతికాముక దేశంగా ప్రసిద్ధిగాంచినా, నెహ్రూకాలం నుండి వాజ్‌పాయ్ వరకు పాలస్తీనా విమోచనకు,వారి స్వాతంత్ర్య పోరాటానికి మనదేశం మద్దతు పలికింది. ఇజ్రాయెల్ సైనిక దురాక్రమణ చర్యలను మొదటి నుండి మనదేశం ఖండించింది. ఇప్పుడు మనదేశం ఇజ్రాయెల్, అమెరికా, యూరప్ దేశాలతో మనదేశం వర్తక వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా తన విదేశాంగ విధానాన్ని సంపూర్ణంగా మార్చివేసిందా? మనదేశ పూర్వ ఆశయాలకు,లక్ష్యాలకు, ఆదర్శాలకు తిలోదకాలు ఇచ్చిందా? అమెరికా, యూరప్ దేశాల నాటోకూటమి పంచన చేరిందా? మనదేశ పౌరులకు ప్రపంచ దేశాలకు ఇంకా స్పష్టత రాలేదు. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితి సాధారణసభ ఓ తీర్మానాన్ని ఆమోదించింది.ఈ తీర్మానానికి అనుకూలంగా 120దేశాలు ఓటువేశాయి. కేవలం వ్యతిరేకంగా 14 దేశాలు మాత్రమే ఓటు వేశాయి.మన భారతదేశంతో సహా 45 దేశాలు మాత్రంఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. ఐక్యరాజ్యసమితిలో భారత వైఖరిని ప్రతిపక్ష పార్టీలు మానవతావాదులందరూ ముక్తకంఠంతో ఖండించారు.●

# రాజకీయ అవినీతిని అరికట్టలేమా?

కోట దామోదర్

తరాలు మారినా పేదోడి తలరాత మారడం లేదన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ప్రభుత్వ వైఫల్యమా లేదా ప్రజల వైఫల్యమా అనేది అతికొద్ది మందికి తెలిసిన విషయం.నీతి,నిజాయితీ, న్యాయం పట్ల నిబద్ధత ఉన్న వారిని ఎన్నుకోకుండా, డబ్బులు ఇచ్చిన వారినే ఎన్నుకోవడమే దీనంతటికి కారణం. దీన్ని బట్టి మనం గమనించవలసిన విషయమేమిటంటే ప్రజలు అభివృద్ధి కోరుతున్నారా! అవినీతి కోరుతున్నారనేది అర్థం కానీ ప్రశ్నగా మారింది. ప్రజలు అభివృద్ధి కోరుకున్నట్లయితే అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలి. అవినీతి కోరుకున్నట్లయితే అవినీతిపరుడైన నాయకున్ని ఎన్నుకోవాలి. ఈ రోజుల్లో అన్ని పార్టీలు డబ్బులు పంచడం మామూలే. అయితే ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అనేది ఆలోచించవలసిన ప్రశ్న. డబ్బులు ఎక్కువ ఇచ్చే వాడికా లేదా డబ్బులు తక్కువ ఇచ్చేవాడికా లేదా అభివృద్ధి చేయగలిగే సత్తా ఉన్న నాయకుడికి వేయాలనేది ప్రజల నిర్ణయం. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లుగా ఓటు వేసే సమయంలోనే సరైన నిర్ణయంతీసుకోవాలి. సరైన నాయకున్ని ఎన్నుకోవాలంటే ప్రజల్లో ఓటుహక్కు ప్రాధాన్యత అవగాహన తప్పనిసరి. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలు సంతోషంగా ఓటు వినియోగించడానికి ముందడుగు వేసేవారు. ఇచ్చిన హామీలు నెరవేరుతాయని నిరుపేదలకు చేయూత అందుతుందని, ఎన్నికల సమయంలోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనే కలలు కంటారు. అప్పట్లో నాయకులు ఇచ్చే హామీలు నమ్మదగినవిగా ఉండేవి. అందులో కొంతైనా హామీలు నెరవేరేవి. కానీ నేడు రాజకీయ నాయకులిచ్చే హామీలు అమలు అవుతాయనేది పై నున్న దేవుడికే తెలియాలి. హామీలిచ్చిన నాయకుడికి తెలియాలి. అంత నమ్మశక్యంగా ఉంటాయనేది ప్రతి ఓటరుకు తెలిసిందే. ఒక పార్టీ తాము గెలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తక్కువ చేస్తామని, ఇంకో పార్టీ మేలు అధికారంలోకి వస్తే అంతకంటే తక్కువకు ఇస్తామని హామీలిస్తున్నారు. అది సాధ్యమయ్యే పనేనా అనేది ఓటరు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో జనాలు అయోమయం అవడమేతప్ప అవసరానికి ఒక పథకం కూడా పేదోడికి అందదు. నిత్యావసర వస్తువుల ధరలు మండుతూనే ఉంటాయి. ధరలు పెరగడానికి కారణాలు వెతుకుతూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ప్రయోజనం ఉండదు. అది నాయకుల కనికట్టు మంత్రం. ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఉపయోగపడే ఉపన్యాసం ఒకటి ఉండదు. ఇది జగమెరిగిన సత్యం. ఓట్లు దగ్గర పడ్డాక జనాలలోవ్యతిరేకత రాకుండా ఉండడం కోసం నిత్య అవసర వస్తువుల ధరలు తగ్గించి ఎన్నికలు అయినాక అంతకంత పెంచండం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. అంతేకాకుండా ఓట్లకు ప్రతిగ్రామంలో మద్యం ఏరులైపారుతుంది. తాగనివాడికి కూడా తాగడం నేర్పుతారు. ఫ్రీగానే వస్తుంది కదా అలా మద్యానికి అలవాటు చేసి ఓట్లయినాక మద్యం రేట్లు పెంచుతారు. తాగుడుకు బానిసైన వారు అప్పుచేసి అయినా తాగుతారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తారు. ఇది నాయకులకు తెలుసు. మందు ఫ్రీగా పోస్తే మళ్లీ ప్రభుత్వానికి తిరిగి డబ్బులు వస్తాయని, ఓట్లేసే జనాలు ఎర్రిపప్పలు అనుకుంటారేమోగాని జనాలు తిరగబడితే అదేలా ఉంటుందో సంగతి నాయకులు ఎరుగరు. ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, ఉచిత రేషన్ లాంటి పథకాలు ప్రజలకు అవసరం.అంతేగాని పెన్షన్ పథకాలు పెట్టి సోమరిపోతులను చేస్తున్నారు.ఏ పని చేయక అనారోగ్యానికి గురువుతున్నారు. ఎన్నికలు సమీపిస్తుండగా నాయకులు నటన అత్యంత అద్భుతంగా ఉంటాయి. నిజ జీవితంలో సినిమా నటుడు కూడా నటించనిది నాయకులు నటించి నటనలో జీవిస్తారు.ప్రజలు అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకుంటే నిరుపేదలకు న్యాయం జరుగుతుందనేది ముమ్మాటికీ నిజం.నిజాయతీ గల నాయకుడిని ఎన్నుకోవడం ఎలా అనేది ప్రజలకు పెద్దసవాలే. నిజాయితీ నాయకుడిని గుర్తించడం ఎలా? ఇలాఎన్నో ప్రశ్నలు ఓటరు మదిలో ఉన్నాయి. ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ప్రజాధనం వృధా చేయడం వల్ల రానున్న రోజుల్లో పేదలు తినడానికి తిండి లేని పరిస్థితి చూడాల్సివస్తోంది. ఎన్నికల్లో డబ్బు ప్రభావం పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉండాలి. సోషల్‌మీడియా ప్రచారాలు కూడా చాలా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఓటర్లు తమ ఓటును సక్రమంగా వినియోగించుకునేలా ఎన్నికల సమయానికి ఒక నెల ముందే మద్యాన్ని నిషేధించాలి. మనీలాండరింగ్‌ను అరికట్టేందుకు ఎన్నికల సంఘం వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించాలి. ప్రజాప్రతినిధుల నేరచరిత్ర ఎన్నికల సంఘం పరిధిలోకి చేర్చడమే కాకుండా ఓటర్లు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉండేలా ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో అన్ని అంశాలను పొందుపరచాలి. అప్పుడే ఓటరుసరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశముంది.అంతే కాకుండా అభ్యర్థి గెలిచిన తర్వాత అవినీతికి పాల్పడినట్లయితే ఆ సమయంలో ఓటరు రీకాల్ చేసుకొని మరొకరిని ఎన్నుకునే వెసులు బాటు కల్పించాలి.ప్రస్తుతం కొన్నిదేశాల్లో రీకాల్ సిస్టమ్ అమలులో ఉంది.ఇలాంటి దేశాలలో మాత్రమే సుపరిపాలన పరుగులు పెడుతుంది. ఇలాంటి చట్టాల కోసం యువత కృషి చేయాలి. 90 శాతం నాయకులు అవినీతిపరులు అయితే 10శాతం మంది నిజాయితీగల నాయకులు అనిచెప్పవచ్చు. ఈరోజుల్లో ఒకసారిఎమ్మెల్యే అయితేనే తరాలకు సరిపడా సంపాదన వెనకేసుకుంటున్నారు. సమాజంలో మార్పు రావాలంటే సమస్యపై పోరాడే నాయకులు రావాలి. అప్పుడే పేదలకు సరైన సంక్షేమ పథకాలు అందుతాయి. ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలి. ●

# దాడులు ఆపితే హమాస్ రెచ్చిపోవచ్చు!

## అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ వ్యాఖ్య



**అమ్మాన్, నవంబరు 5:** గాజాలో ఇజ్రాయెల్ దాడులపై అరబ్ దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తే హమాస్ మరింత శక్తిని కూడగట్టుకుని దాడులకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడుల్లో సామాన్య పౌరుల మరణాలు పెరిగిపోతున్నాయని అరబ్ దేశాలు తెలిపాయి. వెంటనే ఇరువైపులా దాడులను విరమించుకోవాలని పిలుపునిచ్చాయి. అమెరికా విదేశాంగ మంత్రి అంటోని బ్లింకెన్‌తో భేటీ సందర్భంగా శనివారం వారు తమ ఆందోళనలను ఆయన ముందుంచారు. అయితే, కాల్పుల విరమణ వల్ల హమాస్‌కు పైచేయి లభిస్తుందని బ్లింకెన్ వివరించారు. వారు తిరిగి శక్తిని కూడగట్టుకుని మరింత తీవ్రమైన దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో ఈజిప్ట్, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దౌత్యవేత్తలతో పాటు పాలస్తీనా అథారిటీ అధికారితో బ్లింకెన్ చర్చలు జరిపారు.

ఆత్మరక్షణ కోసమే గాజాలో దాడులు చేస్తున్నట్లుగా చెబుతున్న ఇజ్రాయెల్ వాదనను అంగీకరించలేమని ఈజిప్ట్ ప్రతినిధి అన్నారు. గాజాలోని పాలస్తీనా వాసులకు సామూహిక శిక్ష విధిస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. దీన్ని చట్టబద్ధ ఆత్మరక్షణగా పేర్కొనలేమని తెలిపారు. అయితే, బ్లింకెన్ మాత్రం తన వాదనను బలంగా వినిపించారు. గత నెల 7న హమాస్ జరిపిన హేయమైన దాడికి ఆత్మరక్షణగా ఇజ్రాయెల్ చేపడుతున్న చర్యలు వారి హక్కు అని పునరుద్ఘాటించారు. కాల్పుల విరమణ వల్ల వారి హక్కుకు భంగం కలిగించడమే అవుతుందని అరబ్ దేశాల దౌత్యవేత్తల సమక్షంలో బ్లింకెన్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ఆత్మరక్షణ హక్కుపై తమ మద్దతులో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. అయితే, మానవతా సాయం దృష్ట్యా ఇజ్రాయెల్ సైనిక చర్యలను తాత్కాలికంగా నిలిపివేయాలనే ప్రతిపాదనపై మాత్రం తాము సానుకూలంగా ఉన్నామన్నారు. తద్వారా గాజాలోకి పౌరులకు అవసరమైన సామగ్రి చేరేందుకు, విదేశీయులు ఈజిప్టుకి వచ్చేందుకు అవకాశం లభిస్తుందని ఆకాంక్షించారు.

ఇజ్రాయెల్ మాత్రం దాడుల తాత్కాలిక నిలిపివేతకు కూడా సుముఖంగా లేనట్లు స్పష్టమవుతోంది. ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఈ విషయాన్ని శుక్రవారం స్పష్టం చేశారు. బందీలుగా చేసుకున్న తమ పౌరులను హమాస్ విడిచిపెట్టే వరకు దాడులను ఆపేది లేదని తేల్చి చెప్పారు. గాజాలో సామాన్యుల మరణాల పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఓ వర్గం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో దాడుల తాత్కాలిక నిలిపివేత వల్ల దీన్ని కొంతవరకు చల్లార్చే అవకాశం ఉందని అమెరికా భావిస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదే సమయంలో హమాస్ శక్తిని కూడగట్టుకునే ప్రమాదమూ ఉందన్న ఆందోళన వ్యక్తమవుతున్నాయని స్పష్టం చేశారు.



### ఆదాచేసిన సొమ్ముతో

# గరీబ్ కల్యాణ్ అన్నయోజన

### - ప్రధాని మోడీ

**భోపాల్, నవంబరు 5:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇద్దరు తమకుమారులకు ప్రాధాన్యం కల్పించేందుకు పార్టీలో ఆధిపత్యం కోసం ఒకరితో ఒకరు పోటీపడుతున్నారని ప్రధాని మోడీ విమర్శించారు. స్కామ్‌లు చేయకుండా ఆదా చేసిన నగదుతోనే గరీబ్ కల్యాణ్ అన్న యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సుమారు ఆరు దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాకే గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటయిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్‌లోని సివ్‌ని జిల్లాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో లక్షల కోట్ల రూపాయల స్కామ్‌లు జరిగాయి. కానీ బిజెపి అధికారంలోకి వచ్చాక అలాంటివి జరగలేదు. అలా ఆదా చేసిన నగదుతోనే భారత్‌లోని 80 కోట్ల మంది పేదలకు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ అందిస్తున్నాం. నేను పేద కుటుంబం నుంచి వచ్చాను. కరోనా సమయంలో అన్ని మూతపడితే పేదవారు తమ పిల్లలకు ఆహారం ఎలా పెడతారని ఆలోచించా. వారి కోసం ఉచిత రేషన్ అందించాలని నిర్ణయించి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ప్రారంభించాం. దీని ద్వారా ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు ఆహారం అందివ్వగలుగుతున్నారు. దీన్ని మరో ఐదేళ్లపాటు కొనసాగిస్తాం అని ప్రధాని తెలిపారు.

# గాజాపై అణుబాంబు ప్రయోగించం

## మంత్రి వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



**ఇజ్రాయెల్, నవంబరు 5:** గాజాపై కొనసాగుతున్న యుద్ధంలో అణుబాంబును వదలడం తమ వద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని ఇజ్రాయెల్ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రధాని నెతన్యాహు తోసిపుచ్చారు. గాజాపై ప్రతిదాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ హమాస్ ఉగ్రవాదులను అంతంచేసే వరకు తమ పోరు కొనసాగుతుందని ఇజ్రాయెల్ స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ మంత్రి తాజా చేసిన వ్యాఖ్యలు మరింత కలవరపెట్టాయి. గాజాపై కొనసాగుతోన్న యుద్ధంలో అణుబాంబును ప్రయోగించడం కూడా తమవద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే, దీనిపై ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తక్షణమే స్పందిస్తూ.. మంత్రి చెప్పిన మాటలు వాస్తవదూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు లోబడి వ్యవహరిస్తున్నామన్నారు.

'గాజాపై జరుగుతోన్న యుద్ధంలో అణ్వాయుధాన్ని వినియోగించడం కూడా మా వద్ద ఉన్న ఒక ఆప్షన్. అక్కడ సామాన్యులు ఎవరూ లేరు. గాజాకు మానవతా సాయం అందించడం ఓ వైఫల్యమే అవుతుంది' అని స్థానిక రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇజ్రాయెల్ మంత్రి అమిచాయ్ ఎలియాహు పేర్కొన్నారు. అయితే మంత్రి వ్యాఖ్యలపై ప్రధాని నెతన్యాహు తక్షణమే స్పందించారు. ఎలియాహు వ్యాఖ్యలు వాస్తవ దూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఇజ్రాయెల్, ఐడిఎఫ్‌లు నడుచుకుంటున్నాయన్నారు. విజయం సాధించే వరకు గాజాపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రిని ప్రభుత్వ సమావేశాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

**2,500 స్థావరాలపై దాడి**

గాజాపై దాడులు ఉధృతం చేసిన ఇజ్రాయెల్ సేనలు అనేక హమాస్ అనుమానాస్పద భవనాలను నేల మట్టంచేస్తోంది. ఈక్రమంలో భూతల దాడులు మొదలుపెట్టనప్పటి నుంచి ఇప్పటివరకు 2,500 స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం వెల్లడించింది. హమాస్ ఉగ్రవాదులను తుదముట్టించే వరకు ఈ ముఖాముఖి పోరును కొనసాగిస్తామని, ఉగ్రవాదస్థానవాలు, వారి మౌలిక సదుపాయాలను నాశనం చేస్తామని స్పష్టం చేసింది.

# క్రిమియాలోని షిప్‌యార్డ్‌పై ఉక్రెయిన్ దాడి



## అత్యాధునిక నౌక ధ్వంసం

**మాస్కో, నవంబరు 5:** ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధంలో రష్యాకు మరో భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. మాస్కో కొన్ని నెలల క్రితమే నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అత్యాధునిక యుద్ధనౌకపై ఉక్రెయిన్ క్షిపణి దాడి చేసింది. రష్యా ఆధీనంలోని క్రిమియాలోని కెర్చ్ పోర్ట్ సిటీపై ఉక్రెయిన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఒక్కసారిగా 15 క్షిపణులను ప్రయోగించింది. వీటిల్లో 13 క్షిపణులను రష్యా కూల్చేయగా మిగిలినవి లక్ష్యాలను ఛేదించాయి. దీంతో రష్యాకు చెందిన ఓ అత్యాధునిక నౌక ధ్వంసమైనట్లు సమాచారం. ఈ నౌకలో కిల్బిర్ క్షిపణులు ఉన్నట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకొలా ఒలెస్చుక్ వెల్లడించారు. దాదాపు 20 నెలలుగా చేస్తున్న యుద్ధంలో రష్యా వందల క్షిపణులను ఉక్రెయిన్‌పైప్రయోగించింది. 'మరో నౌక మాస్కోవా బాట పట్టింది' అని మైకొలా ఒలెస్చుక్ వ్యాఖ్యానించారు. గతేడాది ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాలు చేసిన క్షిపణి దాడిలో మాస్కోవా అనే భారీ యుద్ధనౌక మునిగిపోయిన విషయం తెలిసిందే.

తాజా దాడిలో రష్యా క్రూజ్ మిసైల్ కార్యియర్ అస్కోల్డ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొన్ని ఉక్రెయిన్ టెలిగ్రామ్ చానల్స్ వెల్లడించాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. ఈ యేడాది సెప్టెంబరులో ఉక్రెయిన్‌కు చెందిన కొన్ని లక్ష్యాలపై అస్కోల్డ్ దాడులు చేసింది. ఈ నౌకపై కిల్బిర్ మిసైల్ సిస్టమ్, పింట్‌సర్ మీడియం రేంజి మిసైల్ వ్యవస్థ, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ శతఘ్ని వ్యవస్థలను అమర్చారు.

### కర్ణాటకలో ప్రభుత్వ అధికారి

# దారుణ హత్య

**బెంగళూరు, నవంబరు 5:** కర్ణాటక రాజధాని బెంగళూరులో దారుణం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ ప్రభుత్వ అధికారిణిని ఆమె ఇంట్లోనే హత్య చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రతిమ అనే 37 యేళ్ల మహిళ బెంగ ళూరులో మైన్స్ అండ్ ఎర్త్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తు న్నారు. ఇక ప్రతిమ బెంగళూరులోని సుబ్రహ్మణ్య పూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఉన్న దొడ్డకలసంద్ర లోని గోకుల అపార్ట్‌మెంట్‌లో ఒక్కరే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలోనే రోజు లాగే ఆఫీసుకు వెళ్లిన ప్రతిమ శనివారం రాత్రి8గంటలకు ఇంటికివచ్చింది. ప్రతిమను కారులో ఆఫీస్ నుంచి ఇంటికి తీసుకువచ్చిన డ్రైవర్ ఇంటి వద్ద దింపేసి వెళ్లి పోయాడు. ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లిన ప్రతిమ ఇక బయటికి రాలేదు. అయితే అర్ధరాత్రి వేల గుర్తుతెలి యని వ్యక్తులు ప్రతిమ ఇంట్లోకి ప్రవేశించి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే ఉదయం అయినా ఆమె ఇంట్లో నుంచి బయటికి రాలేదు. ఈ క్రమంలోనే ప్రతిమ సోదరుడు ఆమెకు ఫోన్ చేశాడు అయితే ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రతిమ ఫోన్ ఎత్తకపోవడంతో అతడు ప్రతిమ ఇంటికి వెళ్లాడు. అప్పుడే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇంటికి వెళ్లి ప్రతిమ సోద రుడు చూడగా ఆమె రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. దీంతో ఆమె చనిపోయినట్లు గుర్తిం చారు. ప్రతిమ దారుణ హత్యకు గురి కావడంతో ఆమె సోదరుడు విషయాన్ని పోలీసులకు చేర వేశాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. అయితే సంఘ టనా స్థలంలో వారికిఎలాంటి ఆధారాలు దొరక లేదు. దీంతో ప్రతిమకు బాగా తెలిసినవారే హత్యను చేసిఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# తీవ్రస్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం

## మెదడుపై దుష్ప్రభావాలుంటాయంటున్న వైద్యులు



**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలిలో నాణ్యత తగ్గిపోవడంతో అక్కడి ప్రాథమిక పాఠశాలలకు ఈ నెల 10 వరకు సెలవులు పొడిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వాయు కాలుష్యం వల్ల దుష్ప్రభావాలపై వైద్యులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. గాలి కాలుష్య ప్రభావం కేవలం ఊపిరితిత్తులపైనే కాకుండా శరీరంలోని ఇతర ముఖ్య అవయవాలపైనా చూపుతుందని చెబుతున్నారు. వయస్సులో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి గుండె, మెదడు ఇతర అవయవాల పనితీరుపై ప్రభావం చూపిస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఢిల్లీ నగరవాసుల్లో తలనొప్పి, ఆందోళన, చిరాకు, గందరగోళం తదితర కేసులు అకస్మాత్తుగా పెరిగాయని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణుల్లో ఈ సమస్యలు పెరుగుతున్నట్లు సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి పల్మనరీ మెడిసిన్ విభాగాధిపతి తెలిపారు. గాలిలో నైట్రోజన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ స్థాయిలు పెరగడంతో అవి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు.

నార్త్ కరోలినాలో పాఠశాలకు వెళ్లే చిన్నారుల్లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం గాలిలో నాణ్యత సూచీ పిల్లల గణిత సామర్థ్యాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని తేలినట్లు ఆయన వెల్లడించారు. అందువల్ల ఈ విషపూరిత గాలికి దూరంగా ఉండటమే ఏకైక మార్గమని సూచించారు. మరీ ముఖ్యంగా ఇలాంటి పరిస్థితుల నుంచి చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆస్తమా, శ్వాస, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఇళ్లలోనే ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఢిల్లీ వాయు కాలుష్య పరిస్థితిపై ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా స్పందించారు. వాయు కాలుష్యం బ్రెయిన్ స్ట్రోక్, డెమెన్షియా వంటి మానసిక సంబంధమైన ముప్పును పెంచుతుందని పలు అధ్యయనాలు పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. మనుషుల్లో ముఖ్యమైన అవయవాల పనితీరును దెబ్బతీసే ఈ ప్రమాదకర కాలుష్య స్థాయిలను తగ్గించేందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలన్నారు. ప్రతి శీతాకాలంలో వాయు నాణ్యత క్షీణిస్తోందని, దీనిపై పెద్ద ఎత్తు న చర్చలు జరుగుతున్నా నిర్దిష్టమైన చర్యలు ఉండటంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 50 శాతం కన్నా ఎక్కువ రోజుల్లో గాలి నాణ్యత ఆమోదయోగ్యం కాని రేంజ్‌లో కొనసాగుతోందని గణాంకాలు పేర్కొంటున్నాయన్నారు. తద్వారా ప్రజలు హానికరమైన వాయువుల ప్రభావానికి గురవుతారని ఆందోళన వ్యక్తంచేశారు.

ఇది శీతాకాలంలో మరింత తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం, గొంతులో ఇన్ఫెక్షన్, ఛాతీ బిగువుగా మయారడం, ఆందోళన, గందరగోళం, చిరాకు పెరగడం వంటి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వాయు కాలుష్యం చాలా పెద్ద సంక్షోభమని, దీన్ని తక్షణమే తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.



# నేపాల్‌లో మరోసారి భూకంపం

## అయోధ్యలోనూ కంపించిన భూమి

**కఠ్మాండు, నవంబరు 5:** హిమాలయ దేశం నేపాల్‌లో వరుస భూకంపాలతో వణికిపోతున్నది. ఆదివారం తెల్లవారు ఝామున మరోసారి భూప్రకంపనలు వచ్చాయి. ఉదయం 4.38 గంటలకు రాజధాని కఠ్మాండులో భూమి కంపించింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. కఠ్మాండుకు 169 కిలోమీటర్ల దూరంలో భూకంపకేంద్రం ఉందనిపేర్కొంది. అంతకు ముందు భారత్‌లోని అయోధ్యలో కూడా భూమి కంపించింది. ఆదివారం వేకువజామున 1.07 గంటలకు భూకంపం వచ్చింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని ఎన్‌సిఎస్ తెలిపింది.

# గాజాలో కాల్పుల విరమణ చేపట్టాలి

## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఇజ్రాయెల్, హమాస్ వార్ నేపథ్యంలో గాజాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. గాజాలోని అల్ షిఫా ఆసుపత్రి బయట అంబులెన్స్‌పై ఇజ్రాయెల్ సేనల దాడిని ప్రస్తావిస్తూ ఈ ఘటన భయానకమని, సిగ్గుచేటని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. 5,000 మంది చిన్నారులు సహా 10,000 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది తమ కుటుంబాలతో సంబంధాలు కోల్పోయారని, ఆసుపత్రులు, అంబులెన్స్‌లపైనా బాంబుల వర్షం కురిపించారని ట్విటర్ వేదికగా ఆమె రాసుకొచ్చారు. శరణార్థ శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు సాగిస్తున్నారని, పాలస్తీనా మారణ హోమానికి స్వేచ్ఛా ప్రపంచానికి ప్రతినిధులమని చెప్పుకునే నేతలు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించేలా అంతర్జాతీయ సమాజం పూనుకోవాలని ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. కాగా గాజా సిటీలోని అల్ షిఫా ఆసుపత్రి వెలుపల అంబులెన్స్‌పై దాడికి తామే బాధ్యత వహిస్తామని ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించగా, పలువురికి గాయాలయ్యాయి. హమాస్ ఈ అంబులెన్స్‌ను ఉపయోగించడం వలనే తాము దాన్ని టార్గెట్ చేశామని ఐడిఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది.




# హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో వీడని ఉత్కంఠ

## దుండగుడితో చర్చలకు యత్నం

**బెర్లిన్, నవంబరు 5:** జర్మనీలోని హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉత్కంఠ పరిస్థితి కొనసాగుతోంది. ఓ దుండగుడు ఆదివారం తెల్లవారుఝామున 2 గంటల సమయంలో కారు సాయంతో విమానాశ్రయంలోకి దూసుకెళ్లాడు. భద్రతా సిబ్బందిని దాటుకుని ఎయిర్‌పోర్టులోకి చొరబడి తుపాకీతో గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఆపై ఇంధనం నింపిన సీసాలకు నిప్పంటించి గాల్లోకి విసిరాడు. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత దుండగుడు కారును ఓ విమానం కింద పార్క్ చేశాడు. ఈ ఘటన జరిగిన సుమారు 12 గంటలు గడుస్తున్నా అతడితో చర్చలు జరిపేందుకు ఇంకా హాంబర్గ్ పోలీసులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాశ్రయంలోకి ప్రవేశించడం పోలీసులకు సాధ్యం కాలేదు. కుటుంబ వివాదం కారణంగానే దుండగుడు ఇలా ప్రవర్తించినట్లు తెలిసింది. తన కుమార్తెను అపహరించుకుపోయాడంటూ అతడి భార్య పోలీసులకు ఫోన్ చేసి చెప్పింది. ఆమె బాలికతో కలిసి స్టేజ్‌లో ఉండగా బెక్స్టెహుడ్ నుంచి వచ్చిన నిందితుడు చిన్నారిని బలవంతంగా లాక్కునిపోయాడని జర్మన్ వార్తాసంస్థ పేర్కొంది. దీంతో హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నిందితుడి వద్ద 4 ఏళ్ల వయసున్న కుమార్తె కూడా ఉండటంతో పోలీసు అధికారులు దూకుడు ప్రదర్శించలేకపోతున్నారు.

చర్చలద్వారా అతడి చెరలో ఉన్న బాలికను విడిపించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం మానసిక నిపుణుల సాయం కూడా తీసుకుంటున్నారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం, ఇతర విమానాలను అధికారులు అక్కడి నుంచి తరలించారు. టెర్మినల్ నుంచి ప్రయాణికులను పూర్తిగా ఖాళీ చేయించారు. ఈ పరిణామంతో సుమారు 3 వేల మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. 60 విమానాల రాకపోకలను ముందు జాగ్రత్తగా రద్దు చేశారు.

### నిజ్జర్ హత్య దర్యాప్తును

# తారుమారు చేస్తున్నారు

## భారత రాయబారి ఆరోపణ!



**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసును ఉద్దేశపూర్వకంగానే ఓ కెనడా సీనియర్ అధికారి దెబ్బతీశాడని అక్కడి భారత హైకమిషనర్ సంజీవ్ వర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన ది గ్లోబ్ అండ్ మెయిన్ అనే పత్రికతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉందన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలను బలపరిచే ఆధారాలుంటే సమర్పించాలని వర్మ డిమాండ్ చేశారు.

ఈ కేసు దర్యాప్తులో వారికి భారత్ సహకరించడానికి అవసరమైన ఆధారాలను మాత్రం ఇప్పటి వరకు సమర్పించలేదన్నారు. ఆధారాలు ఎక్కడున్నాయి? దర్యాప్తులో ఏమి తేలింది. నేను ఒక అడుగు ముందుకేసి చెబుతున్నాను. కేసు దర్యాప్తుమొత్తాన్ని తారుమారుచేశారు. ఈ హత్యలో భారత్ ఆ దేశ ఏజెంట్లు ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి సూచనలు జారీ అయ్యాయి అని వర్మ వివరించారు. తనకు, సహచర దౌత్యవేత్తలకు కెనడాలో పొంచి ఉన్న ముప్పును కూడా ఆయన వివరించారు. నా భద్రత విషయంలో ఆందోళనగా ఉన్నాను అని వ్యాఖ్యానించారు. నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి భారత దౌత్యవేత్తల సంభాషణలను ఎలాసేకరించారో చూపమనండి. స్వరాన్ని అనుకరించి మాట్లాడిన మాటలు కాదని నిరూపించండి అని వర్మ డిమండ్ చేశారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

06 సోమవారం, నవంబర్ 2023 



## జిల్లాలో నవంబర్ 4, 5 తేదీల్లో 1569 బూత్ స్థాయిలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నాం: కలెక్టర్ డా.మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 షెడ్యూల్ లో భాగంగా నవంబర్ 4వతేది శనివారము, 5 ఆదివారము రెండు రోజులలో జిల్లాలోని 1569 పోలింగ్ స్టేషన్లలోని బూత్ లెవల్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ డా.మాధవీలత అన్నారు.ఆదివారం కొవ్వూరు పట్టణంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేస్తూ ఓటర్ల జాబితా ప్రచురణ పై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ బి.ఎల్.ఓ.లు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలు వరకు అందుబాటులో ఉంచి ఓటరు నమోదు దరఖాస్తులు మరియు అభ్యంతరములు స్వీకరి స్తున్నామని మాధవీలత తెలిపారు. ఓటరుకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా టోల్ గెట్ వద్ద,పూలు షాపుల వద్ద, ఆర్.డి.ఓ కార్యాలయం వద్ద, సంత మార్కెట్ వద్ద ఓటర్ల జాబితా ప్రచురణ పై ప్రజల్లో అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. మునిసిపల్ పాఠశాలలోని 74,75,76 పోలింగ్ స్టేషన్ లను, సంస్కృత పాఠశాలలోని 84 పోలింగ్ బూత్ లను కలెక్టర్ పరిశీలించి బిఎల్ఓ లకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ ఓటరు ది. 27.10.2023 వ తేదీన ప్రచురించ బడిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీ లించుకొని అందులో తమ ఓటు ఉన్నది లేనిది సరి చూసుకొన వాలన్నారు. ఓటరు జాబితా నం దు ఏమైనా సవరణలు అవసరమై ఉన్న యెడల బూత్ లెవెల్ అధికారి ద్వారా సంబంధిత ఫారములో దరఖాస్తులను పూర్తి చేసి ఇవ్వాలన్నారు.2024 సంవత్సరం జనవరి 1 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన లేదా నిండు తున్నట్లయితే, అర్హత కలిగి యుండి ఇప్పటి వరకూ ఓటు నమోదు కొరకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ఈ ప్రత్యేక ప్రచార రోజులలో బిఎల్ఓ ల ద్వారా నూతన ఓటు నమోదు కొరకు ఫారం-6 దరఖాస్తు చేసుకొనవలసినదిగా తెలియజేశారు.ఎన్నికలకు సంబందించి మరింత సమాచారం మరియు సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ : 1950 జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయం నకు సంప్రదించ వచ్చునని కలెక్టర్ మాధవీలత ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో కొవ్వూరు ఆర్డీఓ ఎస్. మల్లిబాబు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పి.సువర్ణ,కొవ్వూరు తాహి సీల్దార్, బి. నాగరాజు నాయక్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్, హేమ తదితరులు పాల్గొన్నారు.



## ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. మాధవీలత

**ఉమ్మడితుర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లా కు చెందిన ఎన్నికల సామగ్రి భద్రపరిచే గోడౌన్ సందర్శించి , ఓటింగ్ యంత్రాల తొలిదశ తనిఖీ ప్రక్రియను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత పేర్కొన్నారు.ఆదివారం స్థానిక లాలాచెరువు సమీపంలో ఎఫ్ సిఐ గోడౌన్స్ లో భద్రపరచిన యూనిట్స్, ఈవీఎంలు, వివి ప్యాట్స్ ఫస్ట్ లెవెల్ చెకింగ్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎఫ్ ఎల్ సి ఇన్స్పెక్షన్ ఇంఛార్జి అధికారి, ఆర్డీవో ఏ. చైత్రవర్షిణి, ఇతర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు డా.మాధవీలత మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గడువులోపు సజావుగా ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం పూర్తి చేసేందుకు ప్రశాంత వాతావరణంలో జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాకు కేటాయించిన ఓటింగ్ యంత్రాల తొలిదశ వెరిఫికేషన్ ప్రక్రియ నేడు పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ సూపర్వైజర్, ఆర్డీఓ ఏ. చైత్రవర్షిణి ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత త్రాగునీరు మెరుగైన పారిశుధ్యం
### -రాష్ట్ర మంత్రి చెల్లించిన వేణు

**కాకినాడ నవంబర్ 5 (ప్రభాతవార్త):**



గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత త్రాగునీటి సరఫరా, మెరుగైన పారిశుద్యం అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం మద్యాహ్నం కాజులూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిచేందుకు 3 కోట్ల 27 లక్షల నిధులతో నూతనంగా నాలుగు వాటర్ టాంక్ ల నిర్మాణానికి మంత్రి వేణుగోపాల కృష్ణ శంకుస్థాపన చేసారు. ఇందులో భాగంగా ఆయన కుయ్యేరు గ్రామంలో కోటీ 63 లక్షల నిధులతోను, ఐతపూడి గ్రామంలో 43.40 లక్షల నిధులతోను, తిప్పరాజుపాలెం గ్రామంలో 77.40 లక్షల నిధులతోను, చేదువాడ గ్రామంలో 40.20 లక్షల నిధులతోనూ 40 కెఎల్ సామర్థ్యం కలిగిన 4 వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో 14 సంవత్సరాలపాటు విస్మరించిన వర్గాల జీవితాల్లో ఆనందం చూడాలని లక్ష్యంతో రాష్ట్రముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత నాలుగేళ్ల కాలంగా ప్రజల సమస్యలను ఎప్పడికప్పుడు పరిశీలించి, పరిష్కరిస్తున్నారన్నారు. కాజులూరు మండలంలోని పలు గ్రామాల్లో భూగర్బ జలలాలు కలుషితమై ప్రజలు త్రాగునీటి ఇబ్బందితో పాటు, అరోగ్య సమస్యలకు లోనౌతున్నారని గుర్తించి, దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ సమస్యల పరిష్కారనికి పరిశుబ్రమైన ఉపరితల నీటిని ఇంటింటికి అందించే ప్రణాళికను ముఖ్యమంత్రి మంజూరు చేసారని తెలిపారు.ఇందులో భాగంగానే కాజులూరు మండలం కుయ్యేరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం, చేదువాడ గ్రామాలు, వాటి శివారు గ్రామాల ప్రజలు త్రాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందించేందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ లతో పాటు పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం పరమైన లోపాలను తొలగించి, స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం పెంపొందించేందకు రామచంద్రపురం నియోజక వర్గంలో స్వచ్ఛతా మన భాద్యత కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. త్రాగునీరు, పారిశు ద్యంతో పాటు అన్ని గ్రామాల్లో రోడ్లు డ్రెయిన్ ల నిర్మాణాన్ని ప్రాధాన్యతగా చేపట్టి పల్లెలను పట్టనాల కంటే ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికా బద్దంగా కృషిచేస్తున్నామని తెలిపారు. గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద మండలంలోని గ్రామాల్లో ప్రజలు తెలియజేసిన అన్ని సమస్యలన్నిటికి సత్వర పరిష్కారం కల్పిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమాల్లో కాజులూరు ఎంపిపి మాతా భారతి మురళి, జడ్పిటిసి సుబ్బారావు, ఎంపిడిఓ రతన్ రాజు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ ప్రసాద్, డిఈ శ్రీదేవి, కాజులూరు సర్పంచ్, కాజులూరు మండల అధ్యక్షులుగుబ్బల ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో 4వ రోజు బ్రహ్మోత్సవాలు.
### - ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి దంపతులు.

**ఆత్రేయపురం, నవంబర్ 5**

**( ప్రభాత వార్త )**





కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం 4వ రోజు వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్,పియుసి చైర్మన్,కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వీరికి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయఈవో ముదునూరి సత్యనారాయణ రాజుదంపతులు, కమిటీ సభ్యులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ ఉత్సవాలు ఉదయం టిటిడి వేద పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద్ ఆచార్యులు బ్రహ్మత్వంలో ఆగమ శాస్త్రానుసారం ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు మంగళ వాయిద్యాల నడుమ విశ్వక్సేన పూజ, పంచామృత మండపారాధన, మహాస్నపనం ము, ప్రధాన హెూమములు, జగత్ కళ్యాణం నిమిత్తం శ్రీ శ్రీనివాస కళ్యాణం తీర్థ ప్రసాదములు వితరణ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి కన్నుల పండువ గా యోగ నారసింహాలంకరణలో సింహ వాహన సేవ వేలాది మంది భక్తులు గోవింద నామ స్మరణల మధ్య నిర్వ హించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో సర్పంచ్ పోచిరాజు బాబురావు దంపతులు, వైయస్ఆర్సీపీ నాయకులు మేడపాటి శ్రీనివాసరెడ్డి ఎంపీపీ కుండ అన్నపూర్ణ కనుమూరి శ్రీను రాజు, శ్రీధర్, ఎం. రామరాజు, సిహెచ్ రామకృష్ణంరాజు, సిహెచ్ బాబిరాజు, పాలా నాగేశ్వరరావు, పి బంగార్రాజు, గాదిరాజు రామకృష్ణంరాజు, బండ కృష్ణంరాజు, తూము తాతాజీ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులురాపాక శ్రీనివాస్,శ్రీదేవి, సిబ్బంది నారాయణ,రామానుజన్, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, వేపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది ఉత్సవాల నిర్వహణకు భక్తుల సౌకర్యాల కల్పనకు సహాయ సహకారాలు అందించారు. ఎస్ఐ బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆలయ ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు.

## సీఎం జగన్ ముస్లిమ్ల పక్షపాతి....
### : సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలి : జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి కరీం బాషా



**కాకినాడ రూరల్,నవంబర్ 5(ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిమ్ ల పక్షపాతి అని కాకినాడ జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి, రూరల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీం బాషా పేర్కొన్నారు. రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కరీం భాష మాట్లాడుతూ సీఎం జగన్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సామాజిక సాధికారత కోసం తలపెట్టిన బస్సు యాత్ర స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో నేటి మధ్యాహ్నం 3 గంటలకు సర్పవరం జంక్షన్ లో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర లో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొని బహిరంగ సభనుజయప్రదం చేయాలని కోరారు. అనంతరం రమణయ్యపేట మసీదు సెక్రటరీ మహమ్మద్ సంధాని మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, మైనార్టీ ముస్లింలకు మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమం నిమిత్తం ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఏ రాష్ట్రం చేయని విధంగా సుమారు 21వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మైనారిటీలకు 4% రిజర్వేషన్ షాదీకా తోఫా 50 వేల నుండి లక్ష రూపాయలకు పెంచడం, ఇమామ్ లకు పది వేలు, మౌసన్ లకు ఐదు వేల రూపాయలు గౌరవ వేతనాలు పెంచి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న వాటిని జమ చేసి, హజ్ యాత్రకు ఎంబారికేషన్ ఏర్పాటుచేసి నేరుగా విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వేసులుబాటును కల్పించి 14.51 కోట్ల రూపాయలు సబ్సిడీ అందించడం జరిగిందని అన్నారు . రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కు పూర్తి అందించి స్థానిక ఎమ్మెల్యే కన్నబాబుకు అత్యధిక మెజార్టీ చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ , కాకినాడ జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు రహమాన్ ఖాన్, పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎండి భాష, ఏఎంసీ డైరెక్టర్ నౌషాద్, స్టేట్ బీసీ సెల్ డైరెక్టర్ అనసూ రీ ప్రభాకర్ ,ముఖర్ధస్ మస్జిద్ అధ్యక్షులు ఎండి యాకూబ్, ఎండి గౌస్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పుల్లా సుధా చందు, జంగా గగరిన్,ఎస్ ఏ రెహమాన్, ఎండి కాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వద్దని చెబుదాం..జాతికి అంకితమవుదాం..
### -విజిలెన్స్ అవగాహన వారోత్సవములు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 5 (ప్రభాతవార్త):**



విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ కుమార్ విశ్వజిత్ ఆదేశాల మేరకు విజిలెన్స్ ఇన్చార్జ్ ఎస్.పి. కె కుమార్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో అవినీతి వద్దని చెబుదాం - జాతికి అంకితమవుదాం"లి అనే అంశముపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలోని చెముడులంక గ్రామంలోని తిర్నాతి సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎమ్. హరిణి ప్రథమ స్థానం, సి.హెచ్. తేజస్విని ద్వితీయ స్థానం, ఎస్.లిఖిత తృతీయ స్థానం, 9వ తరగతి చదువుతున్న ఏ.శ్రీదేవి ప్రథమ స్థానం, ఏ.తన్మయి సాయిశ్రీ ద్వితీయ స్థానం, కె.నవ్యశ్రీ తృతీయ స్థానం, 10వ తరగతి చదువుతున్న సి.హెచ్.ఉమసాయి శిరీష్ ప్రథమ స్థానం, టి.లోహిత ద్వితీయ స్థానం,జి.సురేంద్ర తృతీయ స్థానం పొందారు. కాకినాడ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జగ్గంపేట నందు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన తెలుగు మీడియం విద్యార్థులు బి.చంద్ర ప్రథమ స్థానం, ఈ.భాగ్య శ్రావణి ద్వితీయ స్థానం, ఎస్. స్నేహలత తృతీయ స్థానం, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు పి.కనకం ప్రథమ స్థానం, కె.జ్యోతిర్మయి ద్వితీయ స్థానం, పి.డి.సూర్య కుమార్ తృతీయ స్థానం పొందిన విద్యార్థి, విద్యార్థినీలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రములు బహుమతులను విజిలెన్స్ ఇన్చార్జ్ ఎస్.పి. కె కుమార్ చేతుల మీదుగా బహుకరించి విజేతలకు శుభాకాంక్షలు తెలియచేయుచూ వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమములో డి. ఎస్. పి పి ముత్యాలనాయుడు, కళాశాల అధ్యాపకులు ఆర్.శ్రీనివాసరావు, రాణి, పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.నాగేశ్వరరావు,సూర్య కిరణ్ విజిలెన్స్ అధికారులు, సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగా సెంటర్ ప్రథమ వార్షికోత్సవం.

**మామిడికుదురు.నవంబర్05 ప్రభాతవార్త.**

మామిడికుదురు సెంటర్లో గల ఖేతన్ యోగా సెంటర్ నందు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆకుల లక్ష్మీ సత్యనారాయణ లక్ష్మి పార్వతి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేయగా,మ్యూజిక్ థెరపీ, వైద్య నిపుణులు డా. గురు. ఎ. లేఖ రాజు (రాజస్థాన్) విశిష్ట అతిథిగా హాజరయ్యారు. యోగా గురువు ఆకుల ఉమామహేశ్వరరావు అలియాస్ ఖేతన్ యోగా యొక్క గొప్పతనాన్ని, యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కూచిపూడి నృత్యాలు, యోగా విద్యార్థులు ప్రదర్శించిన పలు ఆసనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు జాలెం శ్రీనివాస్ రాజా ముఖ్య అతిథిగా హాజరై ఖేతన్ ను సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోట బ్రహ్మానందం, మెండా వెంకటేశ్వర రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## కత్తిపూడి ప్రజల ఆదరణ అపూర్వం టిడిపి ఇన్చార్జ్ సత్య ప్రభ

**శంఖవరం నవంబర్ 5 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ పైన స్వర్గీయ వరుపుల రాజా కుటుంబం పైన కత్తిపూడి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు చూపిస్తున్న ఆదరణ అపూర్వమని ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. మీ ఇంటికి మీ సత్యప్రభ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ నినాదంతో శంకవరం మండలం కత్తిపూడి గ్రామంలో ప్రచారం చేపట్టేందుకు విచ్చేసిన ఆమెకు రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ ఆధ్వర్యంలో కార్యకర్తలు గజమాలతో సత్కరించి ప్రధాని రహదారి నుండి పలు వీధులు చీరలపై నడిపించి పుల వర్షం కురిపించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీకి గ్రామ ప్రజలు కార్యకర్తలుకంచుకోటగా నిలుస్తున్నారని అదేవిధంగా తమపై కూడా విశేష ఆదరణ అభిమానాలు చూపిస్తున్నారని పేర్కొన్నారు. మహాశక్తి పేరిట మహిళలకు ప్రకటించిన పథకాలు మహిళలకు వివరిస్తుంటే రాబోయే రోజుల్లో చంద్రబాబు తోనే భవిష్యత్తు అని కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునని ప్రజలు అంటున్నారని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కర్ర పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ టిడిపి నేత టిడిపి పర్వత సురేష్ , కీర్తి సుభాష్ కాలింగ్ జనార్ధన్ గాబు కృష్ణ మచ్చ రాజు ,కొయ్య రమణ,అప్పారావు సాధనాల లక్ష్మి బాబు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రం సంచలనం నిర్ణయం
### ఉచిత రేషన్ ఐదేళ్లపాటు పొడిగింపు
### -81 కోట్ల మందికి లబ్ది
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 5 (ప్రభాతవార్త):**



పేదలకు అందించే ఉచిత రేషన్ పథకం ప్రధానమంత్రి మోదీ మరో ఐదేళ్లపాటు పొడిగించినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు పాలూరి సత్యానందం తెలిపారు ఉచిత రేషన్ మరో ఐదేళ్లు పొడిగించిన మోదీకి పాలూరి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈస్కీము పొడిగిస్తున్నట్లు ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. చతీష్ గడ్ పర్యటన సందర్భంగా మోడీ ఈ ప్రకటన చేశారు 2020లో ప్రజలు కరోనా కష్ట కాలంలో ఉండగా ఈపథకం ప్రవేశపెట్టారు ఇందులో భాగంగా కేంద్ర ఉచితంగా ఐదు కిలోల బియ్యం తలకి ఒక్కంటికి పంపిణీ చేస్తున్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం గోధుమలు అందిస్తుంది దీనికోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని పాలూరి తెలిపారు.

# నీరూస్ నూతన షోరూం ఆవిష్కరణ

**రాజమండ్రి బ్యూరో నవంబర్ 5 (ప్రభాతవార్త):**

స్థానిక జె ఎన్ జె రోడ్డులో నీరూస్ తమ నూతన షోరూం ను ప్రారంభించారు. ఈ నూతన షోరూం ను సినీనటి కుమారి శ్రీలీల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ ఇప్పుడు స్త్రీలు, పిల్లలకు కావలసిన అందమైన అన్ని రకాల అద్భుతమైన వస్త్రాలు ఈ షోరూం నందు లభిస్తాయి అన్నారు.వివాహాది శుభకార్యములకు,పండుగల కాలానికి కావలసిన వస్త్ర శ్రేణికి గుర్తు వచ్చే పేరు నీరూస్ అని ఇక్కడ ఎంపిక చేసుకోవటానికి సంప్రదాయత నుండి ఆధునికత వరకు అన్ని వస్త్రాలు సిద్ధంగా ఉంటాయన్నారు . నీరూస్ నందు కంజీవరం, ధర్మవరం, ఉప్పాడ, పోచంపల్లి, గద్వాల్, బెనారస్ బ్రోకేడ్ పట్టు వస్త్రాలు అనేక రకాలలో లభిస్తాయి అన్నారు నీరూస్ సంస్కృతి, సాంప్రదాయ ఎ మిళితమైన ఫ్యాషన్ హబ్ అనటంలో ఆశ్చర్యం లేదని చెప్పవచ్చని మహిళలను మహారాణులుగా మార్చే అద్భుతమైన వస్త్ర సంపద ప్రతి స్త్రీ కోసం ఇక్కడ సిద్ధంగా ఉంటుందన్నారు సిల్క్ చీరలు, లేహంగాలు నుండి ట్యూనిక్స్,సూట్లు వరకు తమకు ఇష్టమైన వాటిని ఎంచుకునే అవకాశం నీరూస్ కల్పిస్తుందని మేము, నీరూస్ 1971 నుంచి తరతరాలుగా భారతీయ మహిళలను ఎత్నిక్ వేర్ తో ఆకర్షిస్తున్నాది. నీరూస్ నందు వధువుకు కావలసిన వివాహ చీరలు, పట్టు వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, మిక్స్, మ్యాచ్, కుట్టని సూట్లు, లేహంగాలు ఎన్నెన్నో రకాలు అన్దుబాటులో ఉంటాయన్నారు.మహిళలు ధరించుటకు ప్రత్యేకమైన విశిష్ట వస్త్రాలు అందిస్తున్నందుకు గర్విస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



# ఓటర్ నమోదును పారదర్శంగా చేపట్టాలి..

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణారెడ్డి..

**అంబాజీపేట, నవంబర్ 5, ప్రభాతవార్త..**



ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని పి. గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రమణారెడ్డి అన్నారు. అంబాజీపేట,నందంపూడి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు. కోటివారిఅగ్రహారం, ఇటికాలమ్మ గుడి, జిల్లా పరిషత్ హైస్కూల్, నందంపూడి ప్రాథమికపాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బీఎల్వోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలని పేర్లు సవరణ,చేర్పులు,మార్పులు అన్ని దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్టి. మంగతాయారు, ఆర్ఎస్ఐ ఎండి. ఇబ్రహీం, వీఆర్వో రమణ, బీఎల్వో ఉన్నారు.మండలంలో అన్ని గ్రామాల్లో ఆదివారం ఎన్నికల స్పెషల్ క్యాంపులు నిర్వహించారు.కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, పేరు మార్పు, చేర్పులు, అడ్రస్ మార్పు వంటివాటితో పాటు చనిపోయిన వారి పేర్ల తొలగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మంగతాయారు తెలిపారు.

# బాధితులకు ఆర్థిక సాయమందించడం అభినందనీయం..

## జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు..

**అంబాజీపేట, నవంబర్ 5, ప్రభాతవార్త..**

అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు అన్నారు. లివర్ వ్యాధితో బాధపడుతున్న మండలంలోని మాచవరం పంచాయతీ పరిధిలోని మెట్ల కాలనీకి చెందిన మంచెం ధన బాబు, అనారోగ్యానికి గురై రెండు కాళ్లు పడిపోయిన మొసలపల్లి గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలుడు కరిపోతు హరీష్ లకు జనసేన పార్టీ అభిమాని గిడ్డి సత్యనారాయణ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, సుంకర పేరయ్య నాయుడు, చింతపల్లి సీతారాం ప్రసాద్, కొర్లపాటి ఢిల్లీ, కొప్పినీడి సాయి సూర్య, యడ్లపల్లి ఏసు, బొమ్మిరెడ్డి శ్రీను, మంచాల వెర్రబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై దాడులు పట్ల టీడీపీ నిరశన.

**అమలాపురం,నవంబరు5,ప్రభాతవార్త.**

అమలాపురం నల్లవంతెన అంబేద్కర్ విగ్రహా%శీ% వద్ద నియోజకవర్గ టీడీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరశన వ్యక్తం చేశారు.గుంటూరులో కంచిచర్ల గ్రామానికి చెందిన కంద్రు శ్యాం కుమార్ కు జరిగిన అవమానానికి నిరశిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథి గా టీడీపీ ఇంచార్జ్ ,మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు.ప్ల కార్డులతో నినాదాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రం లో జగన్ పరిపాలనలో వైసీపీ నాయకులు దళితల పై దాడులు ఎక్కువ చేస్తున్నారని, దళిత ఓట్లతో నెగ్గిన ఈ ముఖ్యమంత్రి గాని, హోమ్ మంత్రి గాని ఈ దాడులను ఖాండించకుండా చూస్తున్నార న్నారు.ఇప్పుడు జగన్ సొంత సామాజిక వర్గం రెడ్లు కంచికచర్ల గ్రామంలో దళిత మాల వర్గానికి చెందిన యువకుడిని తన్ని,కొట్టి కారులో తీసుకువెళ్లి హింసించి వాళ్ళ మూత్రాన్ని తాగమని బెదిరించి హించించారని ఆరోపించారు.దీని పై జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం, పోలీసులు ఏ విధంగాను స్పందించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే కంద్రు శ్యాం కుమార్ కు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని, దళితల పై జరుగుతున్న దాడులను,దళిత వర్గాలకు తీసేసిన పధకాలు అన్ని దళిత ప్రజలు గమనిస్తున్నా రన్నారు.ఇందుకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్,బొర్ర ఈశ్వరరావు,దాసం గోపి, పొలమూరి ధర్మ పాల్, రాజులపూడి భీముడు,అధికారి బాబ్జి తదితరులు పాల్గొన్నారు



# ఎన్ టి రాజాపురంలో బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ..

**గండేపల్లి నవంబర్ 5 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సెక్రటరీ ఎస్వీఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మహిళాశక్తి వెళ్లి సూపర్ సిక్స్ లోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కానుకొనల శ్రీను జగ్గంపేట నియోజవర్గం సమన్వయ కమిటీ మెంబర్ కంటిపూడి సత్యనారాయణ క్లస్టర్ ఇంచార్జ్ బొల్లంరెడ్డి రామకృష్ణ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపి గెలుపే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ

## టిడిపి ఇన్చార్జ్ సత్యప్రభ

## కత్తిపూడిలో మీ ఇంటికి మీ సత్యప్రభ

**శంఖవరం నవంబర్ 5 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారంటీ లభిస్తుందని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందని ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. మీ ఇంటికి మీ సత్య ప్రభ రాజా కార్యక్రమం ప్రజానీరాజనాల నడుమ అట్టహాసంగా జరిగింది.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నినాదంతో ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం ఇన్చార్జి వరుపుల సత్య ప్రభా రాజా కత్తిపూడిలో పర్యటించారు. గ్రామంలో కి విచ్చేసిన ఆమెకు మహిళలు మంగళహారతులతో పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రభా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలకు రూపకల్పన చేయడం జరిగిందని తెలుగుదేశం అధికారంలోకి వస్తే బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడు ద్వారానే సాధ్యమవుతుందని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం జనసేన సునామీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొట్టుకొని పోతుందన్నారు. గ్రామంలోకి రాగానే భారీ గజమాలతో సత్య ప్రభ ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ టిడిపి నేత పర్వత సురేష్, నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్, కేళంగి జనార్ధన్, గాబు కృష్ణ,మచ్చ రాజు సాధనాల లక్ష్మి బాబు,కర్రీ బుజ్జి,పీర్ల అప్పారావు, యేళ్ళ జగదీష్, అంబటి రాంబాబు,నక్క శ్రీను కొయ్య రమణ ,సత్తిబాబు,వెంకటరమణ అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# దళితులందరం ఒక్కటై వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

## నువ్వు మాకు మేనమామవా కాదు కమసమామవి.గునిపే భరత్

**గోకవరం నవంబర్ 5ప్రభాత వార్త**

కరోనా టైంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ని పిచ్చివాడిగా ముద్ర వేసి చావుకు కారణమైంది ఈ ప్రభుత్వం కాదా?.ఎమ్మెల్సీ అనంత బాబు దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం ను కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేశాడు. కావలిలో మాదిగ సోదరుడు తేజ పై మహేష్ నాయుడు అనే వైసిపి నాయకుడు అతి దారుణంగా దాడి చేశాడు. సాక్షాత్తు గాంధీ జయంతి రోజున శ్రీకాకుళం జిల్లాలో ఒక చెరువు గట్టు స్థలం కబ్జా విషయంలో ఐదుగురు దళితులపై దాడి చేశారు. గుంటూరులో జగన్ పుట్టినరోజునే ఒక దళితుడిని కారులో కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్లి భౌతిక దాడి చేసి, పెట్రోలు పోసి నిప్పు పెట్టారు.నెల్లూరు జిల్లాలో వైసీపీ ప్రభుత్వం అవినీతిని జగన్ వ్యతిరేక చర్యలను ప్రశ్నించిన దళిత సర్పంచ్ మంద వెంకటరమణయ్య పై దాడి చేశారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో దళిత యువకుడు శ్యామ్ కుమార్ పై దాడి చేశారు. అలాగే మరొక దళితుడు కిరణ్ కుమార్ పై భౌతిక దాడి చేసి హతమార్చారు. దళిత మహిళ నెల్లూరు మేయర్ స్రవంతి పై వైసీపీ కౌన్సిలర్ దాడి చేశాడు. సీతానగరంలో దళిత యువకుడు వర ప్రసాద్ కు శిరోమండలం చేశారు. దళిత బిడ్డ ఓం ప్రతాప్ ను ఎవరు చంపారు. ఎందుకు చంపారు? గుంటూరు జిల్లాలో మహిళను ట్రాక్టర్ తో గుద్ది చంపారు. సాక్షాత్తు సీఎం జగన్ నియోజకవర్గం లో పులివెందులలో దళిత మహిళల నాగమ్మను అత్యాచారం చేసి, హత్య చేసిన ఇంతవరకు ఆ కుటుంబానికి న్యాయం జరగలేదు. .అంబేద్కర్ కంటే జగన్ గొప్పవాడా? రాష్ట్రంలో చంద్రబాబు మొదటగా ఎస్సీ ఎస్టీ కమిషన్ పెట్టి దళితులను ఎంతో అభివృద్ధి చేశారు. మరి నువ్వు మాల మాదిగ రెల్లి కార్పొరేషన్లు పెట్టి ఇంతవరకు ఎవ్వరి కైనా ఒక్క రూపాయి ఇచ్చావా? తెలుగుదేశం పార్టీ 4 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించింది . మరి నువ్వేం చేసావు ? దళితులను ఈ వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంత అన్యాయం చేస్తూ ఉంటే వైసీపీ మంత్రులు ,ఎమ్మెల్యేలు, నాయకులు కార్యకర్తలు ఎందుకు నోరు మెదపడం లేదు? చేతగాని వారిలా ఎందుకు ఉండిపోతున్నారు? భయమా లేక దళితులు ఏమైపోయినా పర్లేదు మా పదవులు మాకు ఉంటే చాలు అనే స్వార్థమా ఇకనైనా కళ్ళు తెరిచి దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపాలని మీడియాతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల దళిత నాయకులు పాల్గొన్నారు



# నేటికీ వైయస్ జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర కు అరేళ్లు..

## మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాత వార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజా సంకల్పపాదయాత్ర నేటికీ అరేళ్లు పూర్తయిన సందర్భంగా గ్రామ గ్రామాన స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.. ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులను అర్పించి, కేక్ ను కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేయాలని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ కోరుతున్నారు

# రైతుల సమస్యలను పట్టించుకోని వైయస్సార్ ప్రభుత్వం

**జగ్గంపేట నవంబర్ 5 ప్రభాతవార్త :**

రైతుల సమస్యలను పట్టించుకోని వైయస్సార్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న కరువు మండలాల పర్యటనలో భాగంగా జగ్గంపేట మండలంలోని గ్రామాలను ఆదివారం సీపీఐ బృందం సభ్యులు పరిశీలించారు. జగ్గంపేట మండలంలోని రాజపూడి, జె. కొత్తూరు, తదితర గ్రామాల్లో నీరు అందక ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించి రైతులలో మాట్లాడారు. రైతుల పక్షాన ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర కు సంఘీభావం తెలిపారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ పుష్కర నీరు పుష్కలంగా నీరు అందచడం ప్రభుత్వ నిర్లక్ష్యమే నన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ రైతుల కోసం సూర్యచంద్ర చేస్తున్న డిమాండ్ న్యాయ సమ్మతంగా ఉందని, తక్షణం ప్రభుత్వం స్పందించి రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేపు కాకినాడ జిల్లా కలెక్టరు ను కలుస్తామని, స్పందించకుంటే జిల్లా పార్టి తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సీపీఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దిరెడ్డి సత్యనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కే జ్యోతి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శాఖ రామకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎం స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా పెద్దాపురం ఆర్డీవో కే వి వి సత్యన్నారాయణ, డిఎస్పీ లతాకుమారి సూర్యచంద్ర దీక్ష శిబిరం వద్దకు చర్చలు జరిపారు. నష్టపరిహారం పై పూర్తీ హామీ ఇస్తేనే దీక్ష విరమిస్తానన్నారు. దీంతో అధికారులు వెనుతిరిగారు.



# దళితులపై దాడులను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**జగ్గంపేట నవంబర్ 5 ప్రభాతవార్త :**

జగ్గంపేటలో దళితులపై దాడులను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళితులపై చేయిస్తున్న దాడులను ఖండిస్తూ జగ్గంపేట మండల ఎస్సీ సెల్ సాంబత్తుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగున్నర సంవత్సరాల పరిపాలన కాలంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని దళితులను హత్యలు చేయడం దళిత మహిళలపై అత్యాచారాలు, శిరోమండనాలు చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కిరాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో దళితులందరూ ఐక్యంగా వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల కిషోర్, కందరాడ చంద్ర రావు కడితి వెంకటరత్నం, బత్తుల కాటన్ స్వామి, పెందుర్తి ఆసియా, జుత్తుకు రమణ, కొప్పుల భాగ్యరాజ్ మరల సూరిబాబు గొర్రె మచ్చులు మనోహర్, వార వినయ్, కొత్తపెల్లి మోహన్ నురుగుర్తి బాపరాజు కర్రి రాజు చింతపల్లి రాజు బోర చక్రం మధుబాబు మెల్లి వెంకన్న వినకోటి చిన్న దాస్యం త్రినాథ్ గోళ్ళ చిట్టిబాబు, మారాల వెంకటరావు సైన్యం శీను, గంధం శీను అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.



# అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కాకినాడ రూరల్,నవంబర్ 5(ప్రభాతవార్త):**




రమణయ్యపేట గ్రామం ఏపీఐఐ సి కాలనీ లో అడబాల ట్రస్ట్ వ్యవస్థాపకులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు బోండా సూర్యారావు పాల్గొని వైద్య సేవలను అందించారు. ఈ శిబిరం లో ఎముకలు, కీళ్ల వ్యాధుల వైద్యులు సూర్యారావు మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాలు, వృద్ధాప్య కారణంగా పడిపోవడం వంటి కారణాల వలన తలకు గాయాలు అవుతాయని వీటిని అశ్రద్ధ చేయరాదని అన్నారు. తల గాయాలకు రక్తస్రావం కాదని అన్నారు. తల గాయాల వలన తలనొప్పి, వాంతులు , స్పృహ కోల్పోవడం, జ్ఞాపశక్తి తగ్గడం, వికారం, కండరాల నియంత్రణ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. తలకు గాయం తగిలితే వెంటనే చికిత్స అందకపోతే చిన్న గాయం కూడా దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. తల గాయాల నివారణకు గాను హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మెట్లపై తగినంత వెలుతురు ఉండాలని, మెట్లు ఎక్కుతున్నప్పుడు హ్యాండ్ రైల్ లను ఉపయోగించాలని తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బొండా గోవింద్ ,పార్థసారథి, రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా ఐదో సారి అబాకస్ ఛాంపియన్.

## -విశాఖ టాపర్ గౌతమ్ కృష్ణ.

**మండపేట రూరల్ నవంబర్ 5**

**(ప్రభాతవార్త)**



గ్రేటర్ విశాఖ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అబాకస్ ఛాంపియన్ షిప్ ను వరసగా ఐదో సారి వల్లూరి గౌతమ్ కృష్ణ సాధించి రికార్డు నెలకొల్పాడు.మండపేట కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వల్లూరి వీరన్న చౌదరి మనవడు గౌతమ్ విశాఖ లోని టింపనీ స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్నాడు.గణితం లో విశేష ప్రతిభ కనబర్చిన గౌతమ్ గత ఐదేళ్లు గా అబాకస్ ఛాంపిన్షిప్స్ సాధించడం విశేషం.ఈ నేపథ్యంలో గాజువాక లో ఆదివారం నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచి రికార్డ్ సాధించాడు. పలువురు హర్షం వ్యక్తం చేసి గౌతమ్ ను అభినందించారు.

# అనుమతి లేని బాణసంచా తయారీ, నిల్వలు, అమ్మకాలపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్

**అమలాపురం టౌన్, నవంబర్ 05 ప్రభాతవార్త.**



పిల్లలు బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు. బాణసంచాను అనుమతి లేకుండా తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు నిర్దేశించిందని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. శ్రీధర్ పలు సూచనలు చేశారు. బాణసంచా అమ్మకం లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలి. మిగిలిన ఎవరు విక్రయించినా చట్ట ప్రకారం శిక్షార్హులు. బాణసంచా అమ్మడం లేదా తయారీ లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి. అక్కడ పనిచేసే వారికి ప్రమాద సమయం లో తీసుకోవలసిన చర్యలపై పూర్తి అవగాహన కలిగించాలన్నారు. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రజల నివాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పటల్స్ కు దూరంగా బాణసంచా అమ్మకాలు నిర్వహించాలి. అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. నీరు, పొడి ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. బాణాసంచా తయారీ కేంద్రాలలో పగటిపూట మాత్రమే బాణాసంచా తయారు చేయవలెను, బాణాసంచా తయారు చేసే సమయంలో విద్యుత్తు లేకుండా చేయవలెను. మైనర్లను బాణసంచా తయారీ మరియు అమ్మకం వంటివి చేస్తే చట్టరీత్యా శిక్షార్హులు. లైసెన్స్ కలిగి ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా, దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ, పోలీసు వారి నియమ నిబంధనలను పాటించాలి. ఏమాత్రం నిబంధనలు అతిక్రమించినా, అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా పిల్లలు పట్ల తమ తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101 లేదా పోలీస్ డయల్ 100/112 లకు తెలియ చెయ్యాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. శ్రీధర్ తెలిపారు.

# రీజెన్సీ ఫ్యాక్టరీ తెరవకుండా కుట్రలు ఎమ్మెల్యే గొల్లపల్లి ఆవేదన

**యానం నవంబర్ 5, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానంమూతపడిన రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం కాకుండా కొంతమంది కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1988లో యానాంలో స్థాపించిన భారీ రీజెన్సీ సిరామిక్స్ కంపెనీ 2012లో వివిధ కారణాల వల్ల మూతపడిందని ఈ నేపథ్యంలో వందలాదిమంది కార్మికులు వీధిన పడ్డారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రీజెన్సీని తెరిపించి తద్వారా యానాం యువతకు ఉపాధికల్పించాలనే ధ్యేయంతో సంస్థ ఎండి డాక్టర్ జి ఎన్ నాయుడు తో అనేకసార్లు చర్చించానని హైద్రాబాద్ సైతం వెళ్లి మాట్లాడినట్లు, అదేవిధంగా పుదుచ్చేరి ప్రభుత్వం దృష్టికిసైతం తీసుకువెళ్లినట్లు తెలిపారు. దీంతో సంస్థ యాజమాన్యం ఫ్యాక్టరీని తెరిచేందుకు అంగీకరించి గత కొద్దినెలలుగా మూతపడిన ఫ్యాక్టరీలోని యంత్రాల మార్పు, సాంకేతిక పనులును కోట్లాది రూపాయిలు ఖర్చుచేసుకుని పూర్తిచేసుకుని ఈ ఏడాది చివరినుంచి ఉత్పత్తి.. ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో కొంతమంది స్వార్ధపరులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం యువత ఉపాధిని, నిరుద్యోగులను పణంగా పెడుతూ ఏవిధంగా నైనా ఫ్యాక్టరీని ఎట్టిపరిస్థితుల్లో తెరవకుండా అడ్డుకుంటున్నారన్నారు. పలు రాష్ట్రాలు తమ రాష్ట్రాల్లో భారీ పరిశ్రమలు పెట్టేందుకు ఉచితంగా స్థలం, విద్యుత్ రాయితీలు తదితర ప్రోత్సాహకాలు ఇస్తుంటే ఉన్న పరిశ్రమను వెళ్ళగొట్టేలా కొంతమంది వ్యవహరించడం దారుణం అన్నారు. జరుగుతున్న పరిణామాలు యానం ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కోరారు.

# దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, విక్రయదారులు ప్రభుత్వ అనుమతి ఉండాలి -నిర్వాహకులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి. -ఎస్సై శ్రీను నాయక్.

**ఆలమూరు రూరల్ నవంబర్ 5 (ప్రభాతవార్త):**



దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, విక్రయించే దుకాణాలకు ప్రభుత్వ అధికారుల అనుమతి ఉండాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు ఎస్సై ఎల్ శ్రీను నాయక్ హెచ్చరించారు. దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని ఆలమూరు మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల పై దృష్టి సారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజల శ్రేయస్సు కొరకు బాణాసంచా నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు నియమ నిబంధనలను వివరించారు. బాణాసంచా నిల్వచేసే నిర్వాహకులు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశంలోనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా విక్రయాలు జరగాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బాణాసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి విక్రయించాలన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసినా, నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీను నాయక్ హెచ్చరించారు.

# ప్రజల మధ్యలో మనం ఉండాలి ఎమ్మెల్యే పర్వత

**రౌతులపూడి, నవంబర్ 5( ప్రభాతవార్త ):**

ప్రతీ కార్యకర్త ఈ నాలుగు నెలలు ప్రజల మధ్యలో ఉండాలని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఆదివారం మండలంలోని లచ్చిరెడ్డిపాలెంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే? అనే కార్యక్రమం పై ఆయన కార్యకర్తలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర పార్టీ చేపట్టే కార్యక్రమాలతో పాటు, నియోజకవర్గ స్థాయిలో చేపట్టే కార్యక్రమంలోను ముందుండాలన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ఎన్నికల యుద్ధంలో గెలవాలంటే వ్యూహాలు రచించుకుంటూ ప్రతి ఒక్కరినే కలుపుకోవాలన్నారు.పదవుల్లో ఉన్న,లేకపోయినా గత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారు చాలామంది ఉన్నారు. వారిని పార్టీలో భాగస్వాములు చేయుటకు సిద్ధ పడాలన్నారు. ఈనెల 9న ఎస్ అగ్రహారంలో ఈ కార్యక్రమం ప్రారంభింపబడుతుందన్నారు. 23నసామాజిక, సాధికారిక బస్సు యాత్ర ఉంటుంది. దీనికి భారీ స్థాయిలోజన సమీకరణ చేయాలన్నారు. ఇటీవల నియోజవర్గ స్థాయిలో నిర్వహించిన బైక్ ర్యాలీకి అశేష స్పందన లభించింది అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివాణం, ఏఎంసీ చైర్మన్ జగిరెడ్డి రమణమ్మ, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, వైస్ ఎంపీపీ సూరెడ్డి సాయి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాసిరెడ్డి భాస్కర బాబు, మండల పార్టీ అధ్యక్షుడు జిగిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తప్పుల్లేని ఓటరు జాబితాలను సిద్ధం చెయ్యాలి. -కొత్తపేట ఆర్డిఓ ముక్కంటి.

**కొత్తపేట రూరల్ నవంబర్ 5 (ప్రభాతవార్త):**



ఓటర్ల జాబితాలలో ఎలాంటి తప్పులు లేని ఖచితమైన జాబితాలను రూపొందించాల్సిన భాద్యత బిఎల్ఓలదేనని అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్డిఓ, డివిజినల్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎం ముక్కంటి అన్నారు. వాటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 షెడ్యూల్లో భాగంగా రెండు రోజులు పాటు ఆలమూరు మండలంలో గల 62 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆదివారం జొన్నాడ (258,262), ఆలమూరు (237,238,241), చింతలూరు (231,233) పెద్దపల్లిలో గల పోలింగ్ కేంద్రం వద్ద జరుగుతున్న సమ్మరీ రివిజన్ లో భాగంగా జరుగుతున్న స్పెషల్ కాంపెయిన్ ను ఆలమూరు మండల అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసిల్దార్ ఐపి శెట్టితో కలిసి ఆర్డిఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ముక్కంటి మాట్లడుతూ పోలింగ్ సమయంలో ఓటర్ల జాబితాలకు పూర్తి బాధ్యత బిఎల్ఓలదేనని అన్నారు. ఎటువంటి తప్పదాలకు తావులేకుండా ఓటర్ల జాబితాలను సజావుగా సిద్ధం చేయాలని ఆర్డీవో ఆదేశించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలను పోలింగ్ కేంద్రంలో ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబందించిన పలు అంశాలను అడిగి తెలుసుకొని ఓటర్ల జాబితాలను పరిశీలించారు. జాబితాలో ఓటరు ఫోటలు తప్పనిసరిగా ఉండాలని తప్పకుండా ఫోటోలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఫారం 6 , ఫారం 8 లు ఎన్నెన్ని వచ్చాయి ఎలా పరిష్కరించారని ప్రశ్నించారు. 100 ఏళ్ళు దాటినా వారు ఎంత మంది ఉన్నారని అడిగారు. డెత్ ఓటర్లు, డూప్లికేషన్లు లేకుండా చూడాలని, స్పెషల్ కాంపెయిన్ తర్వాత ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాల క్రాస్ చెక్ చేసి చూడాలని అన్నారు. పోలింగ్ బూత్ వద్ద ఉన్న బిఎల్ఓలతో మాట్లాడి స్పెషల్ కాంపెయిన్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరిని ఓటర్లుగా చేర్పించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని, ఓటు ఉన్నవారి పేరు జాబితాలో ఉందోలేదో పరిశీలించాలన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు లేనిచో వచ్చేనెల 9వ తేదీ వరకు బూతు లెవల్ అధికారులు వద్ద నమోదు చేసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అలాగే మార్పులు చేర్పులకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎల్వోలతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 149 మంది కొత్తగా ఓటు హక్కుకు అర్జీలు. (మండలంలో 31,803 మంది ) ఓటర్లు.. తహసీల్దార్ వై. వి సుబ్రమణ్యాచారి

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాత వార్త**



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 52 పోలింగ్ కేంద్రాల్లో 4,5 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక ఒటర్లు నమోదు కార్యక్రమంలో 149 మంది నూతనంగా ఓటు హక్కునుకల్పించాలని అర్జీలు చేసుకోవడం జరిగిందని మండల తహసీల్దార్ వై. వి. సుబ్రమణ్యాచారి ఆదివారం తెలిపారు. మండలంలో ప్రస్తుతం 31, 803 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ప్రత్యేక నమోదులో 37మంది ఓటర్లు చిరునామా, ఫోటోలు, పేర్లు సరిచేయాలని అర్జీలు ఇచ్చారన్నారు. మరణాలు, వలసలు వెళ్లినవారు, రెండుసార్లు నమోదు వంటి 29 గుర్తించడం జరిగిందని తహసీల్దార్ అన్నారు. బి. ఎల్. ఓ లు, రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం లో బాగా విధులను నిర్వహించి, ప్రజలకు కార్యక్రమ లక్ష్యం తెలిసేలా చేశారని వెల్లడించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వై. వి. సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహసీల్దార్ అల్లి సత్యనారాయణ, త్రినాథ్, వీఆర్వో లు, బి. ఎల్. ఓ లు పాల్గొన్నారు..

# మల్లేపల్లి జనసైనికులు సూర్య చంద్రకు సంఘీభావం

**గండేపల్లి నవంబర్ 5 (ప్రభాతవార్త):**

తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర శ్రీదేవి లు గత ఏడు రోజులు గా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న విషయం విదితమే. జగ్గంపేట మండలం రాజపూడి రామాలయంలో దీక్ష శిబిరానికి గండేపల్లి మండలం మల్లేపల్లి నుండి రామకుర్తి నరసింహ ఆధ్వర్యంలో జనసైనికులు, రైతులు తరలి వెళ్లి తమ సంఘీభావం తెలిపారు.



# పురందేశ్వరి లేఖ సముచితమైన చర్య -భారతీయ జనతా పార్టీ మీడియా ప్రతినిధులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 5 (ప్రభాతవార్త):**




బెయిల్ మీద వచ్చి రాష్ట్ర పాలన సాగిస్తున్న ప్రముఖుల బెయిలు రద్దు చేయాలంటూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి భారత ప్రధాన న్యాయమూర్తి కి వ్రాసిన లేక "సముచితమైన చర్య" అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ రామ్ కుమార్ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్, మీడియా ప్యానలిస్టు దువ్వూరి సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. స్థానిక బోట్ క్లబ్ సమీపంలో జిల్లా అధ్యక్షుని స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులతో సమావేశంలో ఈ మేరకు వారు వ్యాఖ్యానించారు.చట్టం -ప్రజా తీర్పు రెండు వేరువేరు అంశాలని ఒక నిందితుడికి అనుకూలంగా ప్రజా తీర్పు ఉన్నంత మాత్రాన అతనిపై వచ్చిన ఆరోపణల నుండి అతను పునీతుడు కాదని ప్రజా తీర్పును అడ్డుపెట్టుకుని చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని వారన్నారు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు పై ఉన్న క్రిమినల్ కేసులకు సంబంధించి విచారణను సంవత్సర కాలంలోగా పూర్తి చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం దిగువకోర్టులను ను ఆదేశించినప్పటికీ దిగువ కోర్టులు నిందితులకు అసంఖ్యాకంగా వాయిదాలను అనుమతించటం ఎంత మాత్రం సమంజసం కాదని యార్లగడ్డ, చిలుకూరి, దువ్వూరి అన్నారు . ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉన్న పెద్దల కేసులు సంవత్సరాల తరబడి న్యాయస్థానాల్లో వాయిదాల మీద సాగుతుండటం అందుకు ఉదాహరణగా వారు చూపారు.ఈ రకమైన చర్యలు న్యాయస్థానాలపై ప్రజా విశ్వాసాన్ని సడలిపోయేలా చేస్తాయని ప్రజలు న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం మాని వీధి రౌడీలను ఆశ్రయించే పరిస్థితి వచ్చి నా పెద్ద ఆశ్చర్యం లేదని వారన్నారు. న్యాయస్థానాలు సత్వర న్యాయం అందించడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని పొందేందుకు వాటి అంతటవే కృషి చేయాలని వారు న్యాయస్థానాలను అభ్యర్థించారు హర్యానా, దక్షిణ ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తరాది రాష్ట్రాలలో" కాప్ పంచాయతీలు"పేరిట తీర్పులిస్తుంటారని అదృష్టవశాత్తు దక్షిణాది రాష్ట్రాలలో ఆ సంస్కృతి ఇంకా వ్యాప్తి చెందలేదని వారన్నారు. సత్వర న్యాయం అందించడంలో న్యాయస్థానాలు వైఫల్యం చెందితే ఇటువంటి పంచాయితీలకు ఆస్కారం ఏర్పడుతుందని వారు ఆందోళన ప్రకటించారు.చట్టం ముందు అందరూ సమానమేనని చట్టమే ఒకపక్క చెబుతుండగా అధికారంలో ఉన్న కొందరు పెద్దలు తాము అందుకు "మినహాయింపు" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, అందుకు న్యాయస్థానాల సైతం అసంఖ్యాక వాయిదాల ద్వారా ఒకింత సహకరిస్తున్నట్లుగా ప్రజల భావిస్తున్నారని వారన్నారు. న్యాయస్థానాలు లభ్యమైన సాక్షాధారాల ప్రాతిపదికన నిందితులను దోషులుగా నిర్ధారించి శిక్ష వేయడంలో జరుగుతున్న జాప్యం కారణంగా కొందరు నిందితులు శిక్షలు పడకుండానే మరణించడం మనం గమనిస్తున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బెయిల్ పై వచ్చి పాలన సాగిస్తున్న ప్రముఖుల బెయిలను తక్షణం రద్దు చేసి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని వారన్నారు.

# రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పాలన కోరుకుంటున్నారు

-వేలంకలో భవిష్యత్ గ్యారంటీ. -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ.

**కిర్లంపూడి నవంబర్ 5 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో "భవిష్యత్ గ్యారంటీ.. ఇది బాబు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం జ్యోతుల నెహ్రూ పార్టీ శ్రేణులతో వేలంక గ్రామం పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తు గ్యారంటీ.. ఇది బాబు గ్యారెంటీ చంద్రబాబు సంతకంతో రూపొందించిన ప్రమాణ పత్రాలను గ్రామ ప్రజల వివరాలతో పూర్తిచేసి టెలిగ్రామ్ బాట్ లో అప్లోడ్ చేయించి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మీ అందరి ఆశీస్సులతో ఏర్పడబోయే ప్రభుత్వం ఇవ్వబోయే పథకాలు గురించి వివరించారు. అనంతరం రచ్చబండ (ప్రజా వేదిక) ఏర్పాటుచేసి మాట్లాడుతూ దేశంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తుంది ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే అని అన్నారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని అన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చని జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితం, రైతులకు సంవత్సరానికి 20,000, బీసీలకు రక్షణ చట్టం పేదలను ధనికులను చేసే పుర్ టూ రిచ్ కార్యక్రమాలతో చంద్రబాబు మనందరికీ గ్యారెంటీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుర్లచిన్నబాబు, తూము కుమార్, మారిశెట్టి భద్రం, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ, కాళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై దాడులను ఖండిస్తూ నిరసన

**గండేపల్లి నవంబర్ 5 (ప్రభాతవార్త):**

గండేపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద, రాష్ట్రంలో జరుగుతున్న దళితులపై అనైతిక దాడులను ఖండిస్తూ గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ దళిత సంఘ అధ్యక్షులు పెదపాటి శుభాకర్, గోలి పుల్లయ్య వడ్డీ సూర్యప్రకాష్ రేగుళ్ల దొరబాబు తైలం కిషోర్ తైలం బాలరాజు కొమ్ముకూరి శ్రీను దారా చిట్టిశేఖరు తదితర దళితనాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం దళితులపై జరుగుతున్న దాడులపై అంబేద్కర్ కు వినతిపత్రం అందజేశారు. గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ యలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదిత్య లో నవంబర్ 9 నుండి సౌత్ ఇండియా కబడ్డీ పోటీలు -కబాడి.. కబాడి.. కూతకు సర్వం సిద్ధమవుతున్న ఆదిత్య విద్యా ప్రాంగణం

**గండేపల్లి నవంబర్ 5 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో సౌత్ ఇండియా కబాడి పోటీలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం, ఫిజికల్ ఎడ్యుకేషన్ విశ్వవిద్యాలయం కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ నెల 9,10,11,12 తేదీలలో నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ కబడ్డీ పోటీలకు దక్షిణాది ఆరు రాష్ట్రాలకు చెందిన 113 యూనివర్సిటీలకు చెందిన సుమారు 1200మంది ఆటగాళ్లు ఈ పోటీలలో పాల్గొంటారని ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# చంద్రబాబు విషయంలో నిజం గెలిచింది

## పది కిలోమీటర్లు వేదాద్రికి పాదయాత్రచేసి మొక్కు చెల్లించుకున్న టిడిపి జాతీయ కోశాధికారి రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని, బెయిల్‌పై త్వరగా విడుదలై రావాలని వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారిని కోరుతూ మొక్కుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదివారం మొక్కు చెల్లించుకున్నారు. సైకో జగన్మోహనరెడ్డి వింత చేష్టలకు అంతులేకుండా పోయిందని నేతలు రఘురామ్, రాజగోపాల్ ధ్వజమెత్తారు. గత టిడిపి ప్రభుత్వం ఇసుక ఫ్రీగా ఇసుకపై కూడా తప్పుడు కేసు బనాయించాలని ఈదిక్కుమాలిన ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నిజం గెలిచిందని, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలంతా కూడా



వేదాద్రికి పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్

ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి పుణ్యక్షేత్రం వరకు జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రాజగోపాల్‌తోపాటు పాదయాత్ర చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్‌చేయడంపై రాజగోపాల్ ఇంతకు ముందు వేదాద్రి క్షేత్రంలో ప్రత్యేక పూజలుచేసి ఒకరోజు నిద్రచేశారు. చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా ఆదివారం మొక్కు చెల్లిస్తూ పాదయాత్ర చేపట్టారు. అక్రమ కేసులతో అరెస్ట్‌చేసి 52 రోజులపాటు జైలులో ఉంచిన చంద్రబాబును గెలిపిస్తారని, రాష్ట్రంలో నెలకున్న దుష్టపాలన అంతం అవ్వటం, చంద్రబాబు సిఎం కావటం ద్వారా సుపరిపాలన అమలులోకి రావటం తథ్యమని ఈమేరకు శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని కోరుకున్నామని అన్నారు. కాగా ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు దొంతు చిన్న, పట్టణ-మండల పార్టీల అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, చింతల సీతారామయ్య, వడ్డమూడి రాంబాబు, తోట నాగమల్లేశ్వరరావు, కన్నబోయిన రామలక్ష్మి, కంచేటి గీత, హుస్సేన్, గింజుపల్లి రమేష్, సుధీర్‌బాబు తదితర నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పురందేశ్వరిది వెన్నుపోటు రాజకీయం: విజయసాయి

**విశాఖసిటీ నవంబర్ 5, ప్రభాతవార్త:** బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిది కుటుంబ రాజకీయమా, కులరాజకీయమా, కుటిల రాజకీయమా లేదా బిజేపీని వెన్నుపోటు పొడిచే రాజకీయమా అర్థం కాక తెలుగురాష్ట్రాల ప్రజలు తలలు పట్టుకుంటున్నారని రాజ్యసభసభ్యులు , వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శనివారం ఆయన ఈ అంశంపై తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పురందేశ్వరి మరిది చంద్రబాబుపార్టీ(టీడీపీ) మద్దతు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక అక్కడి నాయకుడు తన పదవికి రాజీనామా చేశాడని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నేరుగా మద్దతు పలుకుతున్న టీడీపీకిఏపీలో పురందేశ్వరి బహిరంగంగా మద్దతుపలుకుతున్న విధానాన్ని ఏమనాలని ప్రశ్నించారు.

**సమగ్ర కులగణనతోనే సరైన న్యాయం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర కులగణనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో మంత్రిమండలి ఆమోదించడం అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేస్తుందని సీఎం జగన్ తీసుకున్న చారిత్రాత్మిక నిర్ణయంతో అణగారిన వర్గాలన్నింటికి సరైన రీతిలో సమాన న్యాయం జరుగుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ నెల 20 తరువాత రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని ,కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆయా సామాజిక వర్గాల నుంచి అభిప్రాయసేకరణ జరుగుతుందని అన్నారు. పురందేశ్వరి పదవుల కోసం బీజేపీలోచేరి ఆ పార్టీని టిడీపీకి తాకట్టు పెట్టడానికి పనిచేస్తున్నారే కానీ ఆమెకు తన పార్టీపై ప్రేమ , అభిమానం లేవు మొదటి టీడీపీ,తర్వాత ఎన్టీఆర్‌టీడీపీ , తర్వాత బీజేపీ, మళ్లీ కాంగ్రెస్ ..మళ్లీ బిజేపీ...ఇలా వరుసగా నాలుగుసార్లు పార్టీలు మారిన చరిత్ర పురందేశ్వరిదని ఆయన ఎద్దేవా చేసారు.

# క్రిస్టియన్ మైనార్టీలు,దళితుల హక్కుల గురించి మాట్లాడే అర్హత నారా లోకేష్‌కి ఎక్కడిది?

## ఎన్‌సిసి జాతీయ అధ్యక్షుడు శ్యామ్‌పాల్ కొలకలూరి

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేతగా ఒక మాట,అధికారంలో ఉన్న ఒక మాట మాట్లాడిన తెలుగుదేశం నేతలకు క్రిస్టియన్ ,మైనార్టీలు,దళితుల హక్కుల గురించి మాట్లాడే అర్హత లేదని జాతీయ క్రైస్తవ మండలి(ఎన్‌సిసి) వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్‌పాల్ కొలకలూరి,రాష్ట్ర అధ్యక్షుడు బొక్కా జార్జిముల్లర్ ఆరోపించారు.ఆదివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు.దళిత మైనార్టీ వర్గాల నడుమ విభేదాలు సృష్టించేందుకు టీడీపీ ప్రయత్నిస్తున్నారన్నారు.కంచికచర్ల దళిత మైనార్టీ యువకుని పట్ల జరిగిన దాడి కేసులో ప్రభుత్వం ఎంతగానే స్పందించిందన్నారు. కాకినాడలో ఏ ప్రార్ధనాలయ స్ధలాన్ని కబ్జా చేయడానికి కుయుక్తులు పన్నిన వ్యక్తిని టీడీపీ నాయకత్వం ఇప్పుడు తన పార్టీలో చేర్చుకుందన్నారు.రాత్రిళ్ళు బైబిల్ చదవనిదే నిద్రపోనన్న చంద్రబాబు క్రైస్తవ పాస్టరీలు, ఇస్లామ్ ఇమమ్‌లకు ఏపీ ప్రభుత్వం అండగా ఉండటం. అదే సందర్భంలో హిందుధార్మిక సంస్ధల వారిని ప్రోత్సహిస్తుందన్నారు. అర్చకులు, పాదరీలు. ఇస్లామ్‌ఇమామ్‌లు ఐక్యంగా ఉంటున్నారన్నారు. ఇది సహించరాని విషయ మన్నారు. ఏపీలో అధికార పార్టీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ మణిపూర్ ఘటనను మానవతా వాదంతో ఖండించారన్నారు.ఉద్యమం చేసారన్నారు.ముఖ్యమంత్రి సైతం ఈ విష యంలో తమ అభిప్రాయాన్ని తెలిపారన్నారు. చంద్రబాబు నోరు మెదపలేదన్నారు.తాము రాజకీయ పార్టీలకు చెందిన వారిమికాదని, తమపై రాజకీయ విమర్శలు, కులం కోణంలో దాడులు చేయించవద్దన్నారు. కంచికచర్ల దళిత క్రైస్తవ యువకునిపై దాడిపై న్యాయవిచారణ జరపాలన్నారు.ఎన్‌సిసి ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.చంద్రబాబుకు తాము వ్యతిరేకం కాదని,తమ రాజకీయ రొంపిలో లాగవద్దంటున్నామన్నారు.ఎన్‌సిసి నాయకులు చైతన్య ముల్లర్, బ్రైటీ శ్యామ్‌పాల్, పాల్‌శంకర్‌రెడ్డి, కొండూరు హానోక్‌లు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

# నన్ను, జగన్‌ను వేరు చేయలేరు


## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై తాను అసంతృప్తితో మాట్లాడినట్లు కొందరు ప్రచారం చేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ చైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేసారు.సీఎం జగన్‌ను తనను ఎవ్వరు వేరు చేయలేరన్నారు.ఆదివారం విక్టర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీలుగా పుట్టడమే తప్పని వ్యాఖ్యానించిన పెత్తందారుల ప్రతినిధి చంద్రబాబు రాజ్యమేలిక కాలంలో పరిస్థితులను గమనించాలన్నారు. ఎస్టీ,ఏస్సీ, మైనార్టీ, బీసీల సంక్షేమ కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.ఆయన వారందరికి,తమనె ఓన్ చేసుకున్నారన్నారు.అటువంటి సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం విపక్షాల,వాటి అనుపక్షాల సిగ్గుమాలిన తనాని నిదర్శనమన్నారు. కంచికచర్లలో ఎస్సీ బాలుడిపట్ల అతని సహవిద్యార్థుల పట్ల వ్యవహరించిన తీరు బాధకలిగించిందన్నారు.కాలం మారుతున్న దళితుల పట్ల అగ్రవర్ణ అహంకారం పట్ల తాను ఆవేదన వ్యక్తం చేసానన్నారు.వెంటనే సీఎం జగన్‌కు సమాచారం అందించగానే కొన్ని గంటలల్లో నిందితులను అదుపులోకి తీసుకున్నారన్నారు.ఈ వ్యవహారంలో నిందితులు,.ఈ వ్యవహారాన్ని రాజీయం చేయాలనుకుంటున్న ఓ రాజకీయ పార్టీ సానుభూతి పరులదన్నారు.కళాశాల కుడా టీడీపీ వారిదేనన్నారు. ప్రభుత్వం బురద చల్లదలుచుకుంటేఏ చల్లకొండి.రాజకీయాలు వేరేలా చేసుకొండి.నేను నా పనులు చేసుకుంటాను. మీడియాకు దూరంగా ఉంటాననా న్నరు.తాను బౌద్ధ సిద్ధాంతాన్ని నమ్ముకున్న వాడిని విక్టర్ ప్రసాద్ అన్నారు.అమరావతి నారాలోకేష్ 100ల ఎకరాలు దురా ్మర్గంగా కొట్టేసాడన్నారు. అమరావతిలో ఎస్సీ,ఎస్టీలకు ఇళ్ళు ఇస్తే న్యాయస్ధానాన్ని ఆశ్రయించిన దళిత వ్యతిరేకి లోకేష్ అన్నారు. ప్రతి పార్టీలోని అంతర్గత వైరుద్ధ్యాలుంటాయన్నారు.ఇవి ఆయా పార్టీల పరిధిలోని అన్నారు.తమ పార్టీలో భిన్నాభిప్రాయాలున్నా, తామంతా ఒక్కటేనన్నారు.

# పేదవాడిని అంటున్న జగన్ ఇది నిజమేనా!

## భారతికి 17 కంపెనీలు ఎక్కడ నుంచి వచ్చాయ్: ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం:** సీఎం జగన్ అనేకసార్లు మీడియా సమావేశాల్లో నేను చాలా పేదవాడ్ని అని చెప్పుకుంటున్న జగన్ భార్య అయిన వైఎస్ భారతి ఒక్కటి తోడుంటే చాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఏద్దేవా చేశారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పేదవాడు అని చెప్పే మాటల్లో నిజం లేదని, ఆయన చెప్పే మాటలు పచ్చి అబద్ధాలని, నిత్యం పేదరికంలో ఉండే భగవతీ సన్నిధి ప్రైవేట్ ఎస్టేట్స్, భారతీ సిమెంట్స్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, కార్మలేషియా ప్రైవేట్ లిమిటెడ్, హారీష్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, ఇందిరా టెలివిజన్, ఇన్‌స్పైర్ హోటల్స్, జగతి పబ్లికేషన్స్, కీల్‌వాల్ టెక్నాలజీ, సాండూరు పవర్ సరస్వతి పవర్, వైఎస్సార్ ఫౌండేషన్ లాంటి మొత్తం 17 కంపెనీలు జగన్ భార్య వైఎస్ భారతికి ఎలా వచ్చాయని దానికి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్‌రెడ్డి సీఎం అయిన తరువాత ఈ కంపెనీలని ఆయన స్థాపించాడని, నేడు అవి వేలకోట్ల టర్నోవర్‌తో వెలుగొందుతున్నాయన్నారు. మరి జగన్ పేదవాడు ఎలా అవుతాడన్నారు. రఘురామ్ సిమెంట్స్‌ని ఒక్క రూపాయి లేకుండా జగన్ కొన్నాడని, పెట్టుబడి లేకుండా బొచ్చ ఎత్తుకుని అడుక్కుంటూ ఈ సిమెంటు కంపెనీ అడుకున్నారన్నారు. ఈ విధంగా అడుక్కుంటే వచ్చిన కంపెనీలు కాదని రాజశేఖర్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. జీ2 కార్పొరేట్ సర్వీసెస్ రూ.67కోట్లు, సుగుణి కన్‌స్ట్రక్షన్స్ రూ.20కోట్లు, ఆల్ఫా విల్లాస్ రూ.73కోట్లు, ఆల్ఫా అవెన్యూస్ రూ.73కోట్లు, గ్రిల్‌క్రిస్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ రూ. 10కోట్లు, 244కోట్లు ఒకే నిమ్మగడ్డ ప్రసాద్ పెట్లాడని, ఇండియా, దాల్మియా సిమెంట్స్‌ని ఒక్క సిమెంటు బ్యాగుని ఫ్యాక్టరీ లేకుండా 10 రూ పాయల షేరుని, 110 రూపాయలకి 2008లో అమ్మారని వివరించారు. ఏడాది [illegible] 10రూపాయల షేర్‌ని రూ.1440లకి అమ్మారని ఆయన ఆరోపించారు. 2009లో మొదటగా సిమెంటు బ్యాగు బయటకి వచ్చిందన్నారు. భారతీ సిమెంట్స్ ఎదుగుదల లేదన్నారు. ఆరునెలల్లో తారకిజం అనే ఒక ఫ్రెంచ్ కంపెనీ, భారతీ సిమెంట్స్ సంబంధించిన ఒకొక్క షేర్‌ని రూ.670కి కొనిందన్నారు. 2వేల 706 కోట్లకి అమ్మాడని, జగన్ తెలివిని కొనియాడారు. భారతీకి భారతీ సిమెంట్స్‌లో జీతం అక్షరాల రూ.3కోట్ల 90లక్షల జీతమని, అలవెన్స్ ప్రతి ఏడాది రూ.1కోటి అని, రూ.3కోట్ల 90లక్షల జీతమన్నారు. జగన్ నువ్వు పేదవాడివని చెపితే మేము వినాలని ఆయన పేదవాడు మేము పెత్తందారులాని ప్రశ్నించారు. ఫ్రెంచ్ కంపెనీకి 51శాతం వాటాని వాటా ఎక్కువ ఉన్నవాడికి వేతనం ఎక్కువ ఉంటుందని, ఫ్రెంచ్ వాడికి కీర్తోకాలాకి రూ.33లక్షల జీతమని పేర్కొన్నారు. ఇది చరిత్రలో ఒక విచిత్రమన్నారు. ఎలక్షన్ అఫిడెవిట్‌లో నాకు ఏమిలేదని, భారతీ సిమెంట్స్‌ల్లో 6లక్షల 35వేల షేర్లు ఉన్నాయని ప్రస్తుత డిక్లరేషన్‌లో చూపారన్నారు. భారతీ సిమెంట్సులో రూ.2కోట్ల 38లక్షల 6వేల షేర్లు ఉన్నాయని వెంకటరమణారెడ్డి రుజువుల పత్రాలను చూపించారు. సిలికాన్ బిల్డర్స్ రూ.కోటి 50లక్షల షేర్లు వైఎస్ భారతీ అని అన్నారు. ఇన్ని షేర్లు పెట్టుకుని ఎన్నికలో అఫిడెవిట్‌లో సొంత ఇల్లు, కారు లేదని చెప్పడం ఇది ముమ్మాటికీ 420 మాటలే చెపుతున్నాడన్నారు. భార్యభర్తలిద్దరికి రూ.4వేల కోట్లు విలువచేసే షేర్లు ఉన్నాయంటే మీరు పేదవాళ్ళు మేము పెత్తదార్లు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజల ఇందంతా మీరు పన్నులరూపంలో కడుతున్న ధనమేనని, దానిని జగన్,ఆయన భార్య దోచుకుంటూ మిమ్మల్ని ఇంకా పేదలను చేస్తున్నాడని, ఇది గుర్తుంచుకుని రానున్న ఎన్నికల్లో జగన్ గద్దెనుంచి దించకపోతే ఇక కనీసం నిత్యావసరసరుకులు కొనే పరిస్థితిని మనం కోల్పోవస్తుందన్నారు. ఏది ఏమైనా సార్వత్రికఎన్నికల్లో టీడీపీని గెలిపించి, చంద్రబాబుని సీఎం చేసుకుంటేనే రాష్ట్రం అప్పుల నుంచి బయట పడగలదన్నారు. జగన్ చేస్తున్న దోపిడీలకు చరమగీతం పాడాలంటే ఓట్లతో తగిన బుద్ధిచెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఆనం వెంకటరమణారెడ్డి

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేడు టిడిపి బృందం పర్యటన

## కూడేరు, రొద్దం, మడకశిర ప్రాంతాల్లో పర్యటన

## దెబ్బతిన్న పంటల పరిశీలన

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి టీడీపీ వ్యవసాయ కమిటీ సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు బృందంలో ఉంటారన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో కూడేరు మండలం ఇప్పేరు సమీపంలో దెబ్బతిన్న వేరుశనగ, ఉలవ పంటలను ఉదయం 10:30 గంటలకు పరిశీలిస్తారన్నారు. అక్కడే రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం మధ్యాహ్నం 3గంటలకు పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చోలేమర్రి సమీపంలో వేరుశెనగ పంటను పరిశీలిస్తారన్నారు. అక్కడి నుంచి మడకశిర మండలం కడిగానిపల్లి వద్దకు చేరుకుని, దెబ్బతిన్న పొలాలను సందర్శిస్తారన్నారు. అక్కడే వలస వెళ్లి వ్యవసాయ కూలీల కుటుంబ సభ్యులతో మాట్లాడతారని కాలవ వివరించారు.

ఉమ్మడి జిల్లాలో వేరుశనగ రైతులు వరుస పంట నష్టాలతో తీవ్రమైన ఆర్థిక ఇ బ్బందులకు గురవుతున్నారని కాలవ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం రైతు పంటలు పెట్టడం, వర్షాలు లేక ఎండిపోవడం పరిపాటిగా మారిందన్నారు. వర్షాలు సక్రమంగా కురవక పంట పెట్టుబడుల రూపంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 కోట్ల మేర రైతు లు నష్టపోయారన్నారు. గతంలో ఉమ్మడి అనం తపురం జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగయ్యేదన్నారు.

విభజిత అనంత పురం జిల్లాలో వేరుశనగ సాధారణ విస్తీర్ణం 5.77 లక్షల ఎకరాలైతే ఈ ఏడాది ఖరీఫ్‌లో 3.05 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగయిందన్నారు. సత్యసాయి జిల్లాలో సగం విస్తీర్ణంలోనే పంటలను సాగు చేశారన్నారు. ప్రతి సంవత్సరం వేరుశనగ విస్తీర్ణం తగ్గుతూ వస్తోందన్నారు. ప్రభుత్వ సహాయం లేక రైతులు పంటను పండించలేమని ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడానికి వైసీపీ ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కనీస శ్రద్ధ చూపడం లేదన్నారు. పాలకుల్లో చిత్తశుద్ధి, రైతుల పట్ల శ్రద్ధ లేకపోవడం వల్ల ప్రభుత్వ యం త్రాంగం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోం దన్నారు. సిఎం జగన్ వేరుశనగ రైతులను ఆదుకుంటానని ఎందుకు హామీ ఇవ్వడం లేదని కాలవ ప్రశ్నించారు. 2018లో ఖరీఫ్‌లో పంటలు నష్టపోతే ఇంత వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించలేదన్నారు. ప్రతి ఏటా పంట నష్టాలతో ఆర్థికంగా చితికిపోతుంటే, వైసీపీ ఎమ్మెల్యేలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలవ విమర్శిం చారు. కనీసం ఎండిపోయిన వేరుశనగ పంటను కూడా ప్రజాప్రతినిధులు పరిశీలించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు.

అందువల్లే క్షేత్రస్థాయిలో పరిస్థితి తీవ్రతను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తెలుగుదేశం పార్టీ ఈ పర్యటనలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.



కూడేరు మండలంలో దెబ్బతిన్న వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

# పంట నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వమే ఆదుకోవాలి


## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఓబులేసు

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో :** ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వేరుశనగ పంట, కంది, ఆముదం, మొక్కజొన్న, అరటి, చీనీ తదితర పంటలు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ బులేసు, ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, వైసీపీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కూడేరు ప్రాంతంలో రైతులు సాగు చేసిన వేరుశనగ, ఆముదం, అరటి పంటలు వేసిన రైతులతో జిల్లా సిపిఐ నాయకులతో కలసి మాట్లాడారు. అంతకు మ ఉందు ఆయా పంటలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో నష్టాల పాలైన పంటల వివరాలను పూర్తిగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, రాష్ట్రము మొత్తం కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలను 200 నుంచి 600 రూపాయలకు పెంచాలని, కరువు సహాయక చర్యలు చేపట్టేంత వరకు ఉచితంగా బియ్యాన్ని నిత్యవసర సరుకులు అందించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, రైతు సంఘం వర్కింగ్, ప్రెసిడెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించండి: ఎస్పీ అన్బురాజన్

**అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** కఠోర హత్యలు, హీనమైన నేరాలకు పాల్పడి ఎ కేటగిరిలో ఉన్న జిల్లాలోని రౌడీ షీటర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ చేపట్టాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. వీరి గత నేర చరిత్ర ప్రస్తుత జీవిన విధానం, స్థితిగతులపై ఆరా తీయాలన్నారు. మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం తెలియజేయాలన్నారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే పిడి యాక్టు, జిల్లా బహిష్కరణలు తప్పదని సూచించాలన్నారు. డబ్బు కోసం హత్యలకు పాల్పడితే కిరాయి హంతకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని చెప్పాలన్నారు. రౌడీ షీటర్లు బుద్దిగా జీవించాలి. లేదంటే చట్టపరంగా ఉక్కుపాదం మోపుతాం.ప్రతి రౌడీ షీటర్ కదలికలపై లోతుగా నిఘావేయాలని ఆయా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ తోకజాడించి అల్లర్లు, అలజడులకు పాల్పడినా, చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా, నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేక్షించవద్దని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు ఆగడాలు/దౌర్జన్యాలు చేస్తున్నా, పాత పంథా కొనసాగిస్తున్నా తన ఫోన్ నెంబర్ 9440796800కు సమాచారం పంపాల న్నారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



# గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో సగానికిపైగా పూర్తైన డబ్లింగ్

## విద్యుద్దీకరణ పనులు అందుబాటులో గుంటూరు జెబికె మధ్య 178.7 కిలోమీటర్ల రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో మునుమాక-నర్సరావుపేట-సాతలూరుల మధ్య రైల్వే నిర్మాణాల విభాగం తాజాగా నిర్మించిన 18.7 కిలోమీటర్ల డబుల్ లైన్, విద్యుత్ రైలు మార్గాన్ని రైళ్ల నిర్వహణ నిమిత్తం అందుబాటులో తెచ్చినట్లు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. పల్నాడు ప్రాంతంలో ప్రస్తుతం మునుమాక- నర్సరావుపేట-సాతలూరుల మధ్య పూర్తి చేసిన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాన్ని ఈ నెల 03న, కేంద్ర పౌర విమానయ మంత్రిత్వ శాఖకు చెందిన, సదరు సర్కిల్ రైల్వే భద్రతా కమిషనర్ ఎఎం చౌదరి విస్తృత తనిఖీలు నిర్వహించిన పిదప కొత్తగా నిర్మించిన ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో గుంటూరు-జగ్గంబోట్ల కృష్ణాపురం (జెబికె)ల మ ధ్య 178.7 కిలోమీటర్ల మేర డబ్లింగ్, విద్యుదీకరణ ప్రయాణికుల సేవలకు అందుబాటులోకి వచ్చింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 401 కిలోమీటర్ల గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టులను చేపట్టేందుకు వేరువేరుగా నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది. కేవలం ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి డబ్లింగ్ పనుల నిర్వహణ నిమిత్తం రూ.3,887 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రైల్వే శాఖ మంజూరు చేసింది. దీంతో నల్లపాడు-సాతలూరుల మధ్య 32 కిలోమీటర్లు, మునుమాక-జగ్గంబోట్ల కృష్ణాపురంల మధ్య 122 కి.మీలు బేతంచెర్ల-మల్కాపురంల మధ్య 23 కి.మీలు, ద్రోణాచలం-గుంతకల్లు మధ్య 68.6 కిలోమీటర్లు కలిపి మొత్తం 245కుపైగా కిలోమీటర్లు, వెరసి మొత్తం 264.3 కిలోమీటర్లను గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబుల్ లైన్, విద్యుత్ రైలు మార్గాలను పూర్తి చేయడంతో సగానికిపైగా డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయి. ఈ మార్గంలోని వివిధ సెక్షన్లలో మిగిలిన 136.6 కిలోమీటర్ల రైలు మార్గానికి సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు.

# విజయవాడలో ఐఐహెచ్‌పి రాష్ట్ర మహాసభ

**విజయవాడ, నవంబర్ 5, ప్రభాతవార్త :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషియన్స్ (ఐఐహెచ్‌పి) రాష్ట్ర మహాసభ ఆదివారం గాంధీనగర్ ప్రముఖ హోటల్లో నిర్వహించారు. ఆ క్రమంలో హోమియో వైద్య పితామహులు డాక్టర్ శ్రీసేమ్యూల్ హానిమన్ చిత్రపటానికి రాష్ట్ర వైద్య శాఖ బృందం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర శాఖ మహాసభను డాక్టర్ పంకజాక్షన్ అధ్యక్షతన ప్రారంభించారు. ముఖ్య అతిధిగా వచ్చిన ఆయుష్ కమిషనర్ డాక్టర్ ఎస్.బి.ఆర్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పథంలో కొనసాగుతున్న హోమియో వైద్యంలో వైద్యులు సేవాభావంతో మెలగుతూ బలహీన వర్గాలకు వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం గ్రామాలు మున్సిపాలిటీలు కార్పోరేషన్‌లు తదితర అన్ని పరిధుల్లో హోమియోపతి చికిత్సాలయాలు స్థాపించాలన్నారు. హోమియోపతి కాలేజీలను మెరుగుపరచి టీచింగ్ స్టాఫ్ పెంచాలని కోరారు. పిజి కోర్సులో కొత్త బ్రాంచ్‌లను అనగా జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, సైకియాట్రిక్ మొద లగు విద్యా విభాగాలను ప్రారంభించాలన్నారు. జిల్లాకు 20పడకల హోమియోపతి ఆసుపత్రి ప్రారంభించాలని, ఉద్దానం, ఎ కొండూరు గ్రామాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు హోమియోపతి వైద్యం ద్వారా పరిశోధన వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ఆయుష్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా ప్రతిస్పందించి, అమలు దిశగా నిర్ణయాలు తీసుకోవాలని ఆశిస్తున్నట్లు డాక్టర్ ఎమ్ భాస్కరరావు ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన హోమియోపతి పరిశోధకులు డా.బిడి పటేల్,డాక్టర్ నరేంద్ర నద్దా,డా.బిఎస్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.భాస్కరరావు

# తెలుగు ఐఎఎస్ రాజశేఖర్‌కు క్లీన్-చిట్: తేల్చి చెప్పిన త్రిసభ్య కమిటీ

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఢిల్లీ ప్రభుత్వంలో వేధింపులు, బెదిరింపుల ఆరోపణలు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాకు చెందిన వైవీవీజే రాజశేఖర్‌కు క్లీన్‌చిట్ లభించింది. ఆయనపై చేసిన ఆరోపణలు కల్పితమైనవి, నిరాధారమైనవని త్రిసభ్య కమిటీ తేల్చి చెప్పింది. ఢిల్లీ ప్రభుత్వంలో విజిలెన్స్ విభాగం ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న రాజశేఖర్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వ అవకతవకలు, అక్రమాలను బయటపెట్టారు. వాటిలో ప్రధాన మైనవి ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారిక నివాసానికి మరమ్మత్తు పనులు, విలాసవంతమైన ఏర్పాట్లు వంటివి కూడా ఉన్నాయి. కేజ్రీవాల్ సర్కార్‌పై వస్తున్న అక్రమాలు, అవకతవకల ఆరోపణల నేపథ్యంలో రాజశేఖర్‌ను బదిలీ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. వాటిని ఢిల్లీ లెఫ్టనెంట్ గవర్నర్ అడ్డుకోవడంతో వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. చివరకు సుదీర్ఘ విచారణ అనంతరం ప్రభుత్వ అధికారుల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వానికే అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు వచ్చిన కొద్ది రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి ఉన్నతాధికారుల బదిలీ అధికారాన్ని లెఫ్టనెంట్ గవర్నర్‌కు అప్పగించింది. తదుపరి జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఆ ఆర్డినెన్స్‌కు చట్ట రూపం తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన ఐఏఎస్ అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్, ఆయన భార్య, ఢిల్లీ సర్వీసు అధికారి ఏవీ ప్రేమ్‌నాథ్ సహా మరో ముగ్గురు వ్యక్తులు రాజశేఖర్‌పై ఫిర్యాదు చేశారు. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమను బెదిరించారని, వేధింపులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో హై లెవెల్ కమిటీ ఏర్పాటైంది.

ఈ కమిటీలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి అశ్వనికుమార్, విజిలెన్స్ కార్యదర్శి సుధీర్ కుమార్, సర్వీసెస్ విభాగం కార్యదర్శి అనిల్ కుమార్‌సింగ్ ఉన్నారు. ఈ హై లెవెల్ కమిటీ రాజశేఖర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిగిపింది. సస్పెండ్ అయిన అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్ తనపై వచ్చిన ఆరోపణల నుండి తప్పించుకోవడం కోసం తన అక్రమాలను బయటపెట్టిన అధికారిపై తప్పుడు ఆరోపణలు చేశారని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఆయనపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు సమర్పించ లేదని కూడా వెల్లడించింది.

తప్పు చేసిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్ట కుండా అడ్డుకోవడం కోసం దురుద్దేశ్యంతో బురద జల్లే ప్రయత్నం చేశారని కమిటీ పేర్కొంది.

## 9న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి ఎన్నికలు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల్లో విద్యార్థి ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందు లో భాగంగా తెలంగాణలో ఉన్న యూని వర్సిటీ ఆఫ్ హైదరాబాద్( హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం) విద్యార్థి ఎన్నికలు ఈ నెల 9న నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) విద్యార్థి సంఘాలు వేర్వేరు ప్యానల్స్‌గా ఎన్నికల్లో పోటీ పడనున్నాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఈ రెండు సంఘాల ప్యానల్స్ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ఈ నెల 9న ఎన్నికలు నిర్వహించి.. మరుసటి రోజు(నవంబర్ 10న) కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించను న్నారు. ఎస్ఎఫ్ఐ నుంచి ప్రెసిడెంట్‌గా పీహెచ్‌డీ విద్యార్థి అయిన ఎండీ అతీఖ్ అహ్మద్ పోటీ చేస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ ప్రకటించింది. జనరల్ సెక్రటరీగా దీపక్‌కుమార్‌ఆర్య పోటీచేయను న్నా డు. వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, కల్చ రల్ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ, ఐసీసీ జీఎస్–క్యాష్ స్థానాలకు కూడా పోటీ చేయనున్నట్టు ఎస్ఎఫ్ఐ ప్రకటించింది.

# మాదిగల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

### భవిష్యత్తులో మరింత సముచితస్థానం: మంత్రి హరీశ్‌రావు
### బిఆర్ఎస్‌కే ఎంఆర్‌పిఎస్ మాదిగల మద్దతు
### మాదిగల యుద్ధభేరిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 5, ప్రభాతవార్త:** మాదిగల అభ్యున్నతికి నిరంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎంఆర్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమైన డిమాండ్ల సాధనకై మాదగల యుద్ధభేరి పేరుతో ఛలో ఇందిరాపార్కు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై హరీష్‌రావు మాట్లాడుతూ అన్ని రంగాలలో బడుగు బలహీన వర్గాల వారు రాణించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత సముచిత స్థానం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు కల్పిస్తారని హామీ ఇచ్చారు. దళితులు సైతం పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, విదేశాలలో ఉన్నత విద్యలు అభ్యసించాలని, వైన్ షాపులలో పనులు చేయటం కాకుండా వైన్ షాపులకే యజమానులుగా దళితులు ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లు చర్యలు తీసుకుంటు న్నారని వివరించారు. మాదిగలకు అండగా బీఆర్ఎస్ ఎప్పటికీ ఉంటుందని, మాదిగల డిమాండ్లు ఏవైతే ఉన్నాయో అవన్నీ బీఆర్ఎస్ తిరిగి అధికారం లోకి వచ్చిన వెంటనే అమలుచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఆం 'పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి హరీశ్‌రావుపై నమ్మకంతో, ఈఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఎంఆర్‌పీఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని, బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు మాదిగలంతా ఐక్యంగా బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, నాయకులు మల్లేష్ మాదిగ, బంగారి శ్రీనివాస్, ప్రవీణ్ మాదిగ, రమేష్, వి.ఎన్.లక్ష్మి, కొల్లూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడిపై కేసు నమోదు

**హైదరాబాద్ (చార్మినార్), నవంబరు 6, ప్రభాతవార్త:** పాతబస్తీలో ఓ భవన నిర్మాణ యజమానిని బెదిరించిన సంఘటనలో చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడు డాక్టర్ ఇంతియాజ్ ఖాన్‌పై చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. కాజీపుర ప్రాంతంలో చౌదరి నూతన భవ నాన్ని కొంత కాలం క్రితం నిర్మించారు. భవనం నిర్మిస్తున్న సమయంలో చార్మినార్ ఎమ్మెల్యే కుమా రుడైన డాక్టర్ ఇంతి యాజ్ ఖాన్, గులాం ఖాదిర్ జిలాని అలియాస్ మన్నన్‌లు కలిసి భవనం యజమా చౌదరీని పన్నెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ప్రచారం జరిగింది. చార్మినార్ పోలీసులు ఇద్దరిపై సుమోటో కింద కేసు నమోదు చేసి శనివారం రాత్రి డాక్టర్. ఇంతియాజ్ ఖాన్,మన్నన్‌లకు నోటీసులు ఇచ్చారు. చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ బిసినే సిఎంగా ప్రకటించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్
### బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసిల రాజకీయ మేధోమదన సమావేశం

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 5 ప్రభాతవార్త :** తెలంగాణలో 60శాతమున్న బిసిలకు ఈ నెలలో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల టిక్కెట్ల కేటాయింపులలో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు అన్యాయం చేశాయని, బిసిలకు బిఆర్ఎస్ 23, కాంగ్రెస్ 20, బిజెపి 33 టిక్కెట్లు మాత్రమే కేటాయించాయని, బిజెపి బిసిని సిఎం చేస్తానని ప్రకటించడం హర్షదాయకం, ధన్యవాదాలు తెలుపుతున్నాయని అయితే అంతటితోనే చేయి దులుపుకోకుండా బిసి కులగణన ప్రకటించాలని కోరుతూ మిగతా పార్టీలు కూడా బిసిలను సిఎంగా చేస్తామని ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఐఎఎస్ విశ్రాంత అధికారి చిరంజీవి, రాష్ట్రంలోని అన్నిజిల్లాల నుండి 20 బిసి సంఘాల అధ్యక్షులు, వివిధ కులసంఘాల నేతలు, మేధావులతో లక్డీకాపూల్‌లో ఏర్పాటు చేసిన బిసిల రాజకీయ మేధోమదన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ నెల 7న జరిగే బిసి సభలో ప్రధానమంత్రి పదవి చేపట్టిన తర్వాత ప్రధానమంత్రి మోదీ మొట్టమొదటిసారిగా పాల్గొంటున్నందున ఆ సభలో ప్రధాని బిసి సిఎం పేరుతోపాటు బిసి కులగణన, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా, బిసి రిజర్వేషన్ల పెంపు తదితర బిసిల డిమాండ్లపై ప్రకటన చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ తాము అధికారంలోకి వస్తే బిసి కులగణన చేస్తామని, మహిళా బిల్లులో బిసిలకు సబ్‌కోటా కల్పిస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు.



బిసిల రాజకీయ మేధోమదన సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి, కులకచర్ల శ్రీనివాస్, గణేష్‌చారి, విక్రమ్‌గౌడ్ తదితరులు

చిరంజీవి మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలలో కుల, కుటుంబ తత్వం తప్ప సామాజిక న్యాయం ఉండదని, అందుకే ప్రాంతీయపార్టీలను నమ్ముకొని మోసపోవద్దని, అసలు బిసిలే ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకొని ముందుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవికృష్ణ, కుందారం గణేష్‌చారి, విక్రమ్‌గౌడ్, శ్యాకుర్మ, కులకచర్ల శ్రీనివాస్, జాజుల లింగంగౌడ్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కెసిఆర్ కుటుంబానికి కుంకుమ బరిణె

### కాళేశ్వరం ఎలా కొట్టుకుపోయిందో
### బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అలా కొట్టుకుపోతుంది
### టిజెఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రొ. కోదండారామ్

**హుస్నాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి కెసిఆర్ కుటుంబానికి కుంకుమ బరిణె అయిందని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండారామ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర విమోచన కమిటీ మాజీ ఛైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, ఉన్నత విద్యాశాఖ మండలి మాజీ ఛైర్మెన్ పాపిరెడ్డిలతో కలసి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను ధరణి ఇరిగేషన్‌పై ఖర్చు పెట్టిన ప్పటికి ఎక్కడేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయార యిందన్నారు. రాష్ట్రంలో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టు ప్రాజెక్టు కాదని కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అయిందన్నారు. నిర్మిం చిన మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సందిళ్ల పూర్తిగా పనికిరాకుండా పోయాయని ప్రాజెక్టులో పైపైనే 25 వేల కోట్లు గల్లంత య్యాయన్నారు. ఇక హుస్నాబాద్‌లో నిర్మించిన గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్వాసితుల భూములను తక్కువ ధరలకు లాక్కుని పూర్తిపరిహారం పునరావాసం కోసం ప్రశ్నిస్తే పోలీస్ పహారా పెట్టి నిర్వాసితులపై లాఠీచార్జి చేయడంతోపాటు వారిపై అక్రమ కేసులు నమోదుచేసి జైలుకు పంపార న్నారు. రానున్న ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకం 'గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల న్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసిన ముఖ్యమంత్రిని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతకు రాష్ట్రంలో కావాల్సి న పనులు, డిమాండ్లను తెలపగా ఆయన సంపూర్ణ మద్దతు తెలిపిన కారణంగానే కాంగ్రెస్‌కు జెఎసి తరపున మద్దతు పలికామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా కొట్టుకుపోయిందో వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం సైతం అలాగే కొట్టుకుపోబో తుంద న్నారు. అంతకముందు రాష్ట్ర విమోచన కమిటీ మాజీ ఛైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను హు స్నాబాద్ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి నాయ కునిగా పని చేశానంటే అది ఎవరి దయవల్ల కాద ని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చరి త్ర ఉన్నందునే తనకు పదవి వచ్చిందన్నారు. ఈ ప్రాంత నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల తరహాలో హుస్నాబాద్‌ను ఎందు కు అభివృద్ధి చేయలేకపోయారో సమాధా నం చెప్పే దమ్ముందా అని సవాలు విసిరారు. ధరణి లో వెంటనే మార్పులు చేయాల్సి న అవసరం ఉందన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండారామ్

# గిరిజనుల అభివృద్ధికి సర్వదా ప్రభుత్వ అండదండలు

### గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే
### గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**నర్సాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** గిరిజనులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో కృషి ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో గిరిజన తండాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని అదే విధంగా గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్య వతిరాథోడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా గిరిజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మానికి గిరిజన సంక్షేమ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు ఛైర్మన్ దేవేం దర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఏనాడు కూడ గిరిజనుల అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వం వచ్చినప్పటి నుండి గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి సర్పంచ్‌లను చేసిందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయి నప్పటి నుండి 24 గంటల కరెంటు, గిరిజన గురుకుల కళాశాలల ఏర్పాటు, తం డాల్లో సిసి రోడ్లు, హైదరాబాద్‌లో బంజారా సేవా భవన్ ఏర్పాటు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలతోపాటు గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందించిన ఘనత కెసిఆర్ దే నన్నారు. ఈ ఎన్నికల్లో మూడవ సారి ప్రభుత్వం ఏర్పాటైతే 5 వేలకు పింఛన్ల పెంపు, సౌభాగ్య లక్ష్మికింద 3 వేల రూపాయిలు మహిళా జీవన భృతి, 400 రూపాయిలకే గ్యాస్ సిలిండర్, వంటి పథకాలు ప్రవేశ పెట్టనున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టాలంటే నర్సాపూర్ బిఆర్ఎస్ అభర్థి సునీతాలక్ష్మారెడ్డిని గిరిజనులందరు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించా లన్నారు. అనంతరం నర్సాపూర్ బిఆర్ఎస్ అభర్థి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనతండాల అభివీద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు. కాగా ప్రసుత్త ఎన్నికల్లో తాను నర్సాపూర్ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నానని గిరిజనులందరు తనకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్‌వేల్ఫేర్ బోర్డు ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాల యాల సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జడ్పిటీసీ బాబ్యానాయక్, బిఆర్ఎస్ రాష్త్రశ యువనాయకులు లకావత్ రమేవ్‌నాయక్, ఎంపిటీసి సంధ్యారాణి చత్రునాయక్, రాజేందర్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఫైడి శ్రీధర్‌గుప్త,పిఎసిఎస్ ఛైర్మన్ రాజుయాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నహిమొద్దీన్,ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, హాబీబ్‌ఖాన్, షేక్ హుస్సెన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, సారా రామాగౌడ్, మాజీ ఎంపిపి లలిత నర్సింగ్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఉమ్లానాయక్, బిక్కునాయక్, సత్యం గౌడ్, కుమ్మరి నాగేశ్, పంబల్ల భిక్షపతి, కృపాచారి, తొంట వెంకటేశ్, రాజేశ్, శశిధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డితో పాటు ఆయా మండలాల సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




నర్సాపూర్‌లో నిర్వహించిన బంజారా గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

## అభివృద్ధిపై చర్చించే దమ్ము లేకే సెంటిమెంట్‌తో ఆడుకుంటున్న మంత్రి కెటిఆర్

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** అభివృద్ధిపై చర్చించే దమ్ము, ధైర్యం లేక, సెంటి మెంట్‌తో మంత్రి కెటిఆర్ ఆడుకుంటు న్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మీ తండ్రికొడుకులను మించిన ద్రోహులు ఎవరూ ఉండదన్నారు. నమ్మి రెండు దఫాలు అదికా రమిస్తే రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్న వెన్నుపోటు దారులు మీరు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి, కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్న బందిపోట్లు మీరు అన్నారు. రాష్ట్రాన్ని రూ.4లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి దివాలా తీయించిన దొంగుల మీరు అన్నారు. కోటి ఎకరాల మాగానికి సాగునీరని పనికి రాని ప్రాజెక్టు కట్టి లక్ష కోట్లు కాజేసిన దోపిడిదారులు మీరు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి 10ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వలేని మీరు నిరుద్యోగుల పాలిట వ్యతిరేకక శక్తులు అన్నారు. మూడు ఎకరాల భూమి, ఇంటికి 10లక్షలు అని చెప్పి దళితులను దగా చేసి దళిత ద్రోహులు మీరు అన్నారు. నిధులు, నీళ్లు, నియమకాల కోసం ప్రజలంతా ఏకమైన సాగించిన ఉద్యమం సాక్షిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మీ ఖజానాకే, నీళ్ల మీ ఫాం హౌజ్‌కే అన్నారు. నియామకాలు మీ ఇంట్లోకే అన్నారు. ఇంకా సెంటిమెంట్ రాజకీయాలు చచేసి గద్దె నెక్కాలనుకోవడం మీ అవివేకానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, నియంత పాలన చేస్తున్న తాలిబన్లను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రమణ, ఇబ్రహీం, డేవిడ్, సంజీవరావు తదితరులు

# ప్రభుత్వ వైద్యంపై సిఎం కెసిఆర్ ఉదాసీనత

### డాక్టర్ పోస్టుల నియామకాలు చేపట్టడంలో విఫలం: టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి
### గర్భిణులకు పోషకాహారం లభించడంలేదు
### ఎఐసిసి మీడియా పరిశీలకుడు అజయ్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పదేళ్లుగా ప్రభుత్వ వైద్యం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చాలా ఉదాసీనంగా వ్యవహరిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షులు మల్లురవి ఆరోపిం చారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వైద్యశాఖలో 12735 ఖాళీలు ఉన్నాయని నియామకాలు చేపట్టడంలో దారుణంగా కెసిఆర్ విఫలమైనారని ఆయన ఆరోపించారు. డాక్టర్ పోస్టులు 2659 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1,183 ఖాళీలు ఉన్నాయని చెప్పారు. బోధన సిబ్బందిలేక వైద్యవిద్యలో నాణ్యతా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింగ్ ఆసుపత్రిలో 3823 డాక్టర్ పోస్టులు 1100 నర్సింగ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి పదేళ్ళలో మాటల గారడి మినహా ఏమీ చేయలేదని అన్నారు. గతంతో పోల్చితే వైద్యం కోసం బడ్జెట్ కూడా రెండు శాతం తక్కువ కెటాయింపులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో లక్షమందికి పది పడకలు మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని గణాంకాలతో వివరించారు. 28శాతం మంది ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేదని ఆవేదన చెందారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి జిల్లాలో సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి పెడుతామని గతంలో కెసిఆర్ చెప్పారు కానీ 2014లో, 2018 ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. తెలంగాణలో ప్రశ్నించలేని నిర్బంధం కొనసాగుతు న్నదని ఆయన ఆరోపించారు. 70శాతం పిల్లలకు వైద్యం దొరకడంలేదు. ప్రైవేటు వైద్యం తెలంగా ణలో ఎక్కువ ఎఐసిసి మీడియా పరిశీలకులు అజయ్‌కుమార్, అంశు, టిపిసిసి కార్యదర్శిచరణ్ మాట్లాడుతూ హెల్త్ మౌళిక సదుపాయాల కల్పనలో తెలంగాణ 14 స్థానంలో వుంది. గర్భిణీ మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు దీనితో మాతృశిశు మరణాల రేటు అధికంగా తెలంగాణలో ఉంది. పోషక విలువలు కలిగిన ఆహారం గర్భిణిలకు ఇక్కడ దొరకడంలేదని ఆవేదన చెందారు. సారు కారు మళ్లీ రారు.. మేము కారు తెచ్చిపెడితే పోలీసులు కారును లేకుండా చేశారు. అనంతరం కెసిఆర్ అవినీతిపై, ఆయన అక్రమ ఆస్తుల సంపదపై విడియో ప్రదర్శించారు,

# పార్టీని నమ్ముకుంటే నట్టేట ముంచిన షర్మిల

### వైఎస్సార్‌టిపి అధినేత్రిపై జిల్లా కోఆర్డినేటర్ల ధ్వజం

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె అని నమ్మి వైఎస్ షర్మిల స్థాపించిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ కోసం అహర్నిషలు శ్రమించామని పార్టీ అభివృద్ధికి ఆస్తులు సైతం అమ్ముకున్న తమను నట్టేట ముంచిందని ఆపార్టీ వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 30మందికిపైగా జిల్లా కోఆర్డినేటర్లు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కోఆర్డినేటర్లు ఎర్రవరపు రమణ, ఇబ్రహీం, డేవిడ్, సంజీవ రావు, లింగారెడ్డి తదతరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉమ్మడి రాష్ట్రంలో అద్బుత పాలన అందించిన వైఎస్ఆర్ కూతరు అన్న నమ్మకంతో ఆమె స్థాపించన పార్టీలో చేరి ఆమెవెంట నడిచామన్నారు. పార్టీనీ గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్ళేందుకు అందరం ఎంతో కృషి చేశామని తెలిపారు. షర్మిళ పాదయాత్ర సమయంలో అప్పులు చేసిమరి జనసమీకరించి పాదయాత్ర విజయవంతం చేశామని .. ఈనేపథ్యంలో ఇటీవల ఏఒక్క నాయకుడికి కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా తెలం గాణ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని అధినేత్రి ప్రకటిం చడం తీవ్ర విస్మయానికి గురిచేసిందన్నారు. దీనికితోడు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించడంపై పార్టీకార్యకర్తలు తీవ్ర అగ్రహంగా ఉన్నారని చెప్పారు. తాము పార్టీలోనే ఉంటూ తమకు జరిగిన అన్యాయంపై న్యాయ పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు.

# కేన్సర్‌ను ఎదిరించి పరిశోధనలు..



డాక్టర్ కావాలన్న ఆమె లక్ష్యాన్ని పేదరికం వెక్కిరించింది. జీవితంలో స్థిరపడే దశలో క్యాన్సర్ బాధపెట్టింది. అయినా అవేవీ ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేదు. కోల్పోయిన వాటిని వదిలి కొత్త లక్ష్యాలు ఏర్పరుచుకునే స్థైర్యాన్ని కూడగట్టాయి. చేపలపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకునేలా చేశాయి. ఆమే అనకాపల్లి జిల్లా రాజయ్యపేటకు చెందిన మైలపల్లి గుర్రమ్మ కథ....

**నిరాశ...** జీవితాన్ని మరింత పాతాళానికి నెట్టేస్తుంది. ఆశ.. అందమైన భవిష్యత్తుకి బాటలు వేస్తుంది. ఆ నమ్మకంతోనే తరాల మా తలరాత మారాలంటే బాగా చదువుకోవాలని చిన్నప్పుడే నిర్ణయించుకున్నా. మాది నిరుపేద మత్స్యకార కుటుంబం. నాన్న సత్తిరాజు, అమ్మ బంగారమ్మ. నాకు ఐదుగురు అక్కలు, ఒక అన్నయ్య. నాన్న వేటకెళ్లి తెచ్చిన చేపలూ, రొయ్యలు వంటి సముద్ర జీవుల్ని అమ్మితేనే ఇల్లు గడిచేది. వారికి నన్ను డాక్టర్‌ని చేయాలనేది కోరిక. అయితే, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక వైద్య విద్య చదవలేకపోయా. అలాగని అక్కడే ప్రయాణం ఆపేయలేదు. నా ఆసక్తి మరో వైపు మళ్లించుకున్నా. చిన్నప్పటి నుంచీ నాకు వేటపై ఉన్న ఇష్టంతో ప్రాన్, క్రాబ్ కల్చర్‌లో పిజి డిప్లొమో చేశా. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ జువాలజీ పట్టా అందుకున్నా. రోలుగుంట ప్రభుత్వ కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకురాలిగా చేరి ప్రస్తుతం పాయకరావుపేటలో పనిచేస్తున్నా. ఉద్యోగంలో చేరాక కుటుంబానికి అండగా నిలబడటం ప్రారంభించా. అయితే, జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్లుగా ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త సవాళ్లను విసురుతూనే ఉంటుంది.

**ప్రతికూల ఆలోచనలు వద్దని..** ఓసారి తీవ్ర అనారోగ్యానికి గురయ్యా. వైద్యులకు చూపిస్తే కిడ్నీకి క్యాన్సర్ సోకిందన్నారు. ఆ మాట విని కాళ్ల కింద భూమి కంపించినట్లయ్యింది. క్యాన్సర్ మొదటి దశలోనే ఉండటంతో కిడ్నీని తొలగించారు. ఈ పరిస్థితిని జీర్ణించుకుని కుటుంబ సభ్యుల అండతో జీవితాన్ని మళ్లీ కొత్తగా మొదలుపెట్టడానికి కొంత సమయం పట్టింది. ప్రతికూల ఆలోచనలు నన్ను చేరకుండా మళ్లీ చదవాలనుకున్నా. అయితే, ఇందుకోసం మత్స్య సంపదపై పరిశోధన చేయాలనుకున్నా. పక్క ఉద్యోగం చేస్తూనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కానకర్త చేపపై (ఇండియన్ మాక్రెల్) పరిశోధన మొదలుపెట్టా. ఇందులో భాగంగా చేప ఆహారపు అలవాట్లు, గుడ్లు పెట్టడం తదితర అంశాలపై పరిశోధన చేసి పిహెచ్‌డిని అందుకున్నా. ఈ క్రమంలో ఎన్నో అనారోగ్య సమస్యలు. మరెన్నో ఆర్థిక ఇబ్బందులనూ తట్టుకున్నా. అయినా వాటిని చూసి నేను భయపడలేదు. 2011లో కేరళకు చెందిన ప్రకాష్‌కుమార్‌ను పెళ్లి చేసుకున్నా.

ఆయన నాకు అందించిన సహకారం మాటల్లో చెప్పలేనిది డాక్టర్‌ను కలేకపోయినా, డాక్టరేట్‌ను పొందకలిగినందుకు నేనేకాదు మా ఇంట్లోవాళ్లూ ఎంతో సంతోషంగా ఉన్నారు. భవిస్యత్తులో నాలాంటి పేద కుటుంబాలకు చెందిన ప్రతిభగల విద్యార్థినులకు సాయపడాలన్న లక్ష్యంతో నడుస్తున్నా. ❑



# తెల్లజుట్టు నల్లగా..



చిన్న వయసులోనే కొందరికి జుట్టు తెల్లబడుతుంటుంది. అయితే ఈ సమస్య దూరం కావాలంటే ఇదిగో ఇలా చేయండి.

వెల్లుల్లి పొట్టును తీసుకుని ఒక పాత్రలో వేసి అవి బాగా నల్లగా అయ్యే వరకూ మధ్య మధ్యలో గరిటితో కలుపుతూ ఫ్లేమ్ మీద వేగించాలి.

- అవి నల్లగా వేగిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి చల్లారనివ్వాలి.
- చల్లారిన తర్వాత దానిని మిక్సీలో వేసి మెత్తగా పొడిలా చేసి సీసాలో పెట్టుకోవాలి.
- జుట్టుకు రాసుకోవాలనుకున్నప్పుడు ఆ పొడిని మీ జుట్టు పొడవు. ఒత్తును బట్టి తగిన పరిమాణంలో తీసుకుని ఒక గిన్నెలో పోసి అందులో తగినంత కొబ్బరినూనె వేసి పేస్టులా చేసుకోవాలి.
- టైముంటే రెండు గంటలపాటు ఆ మిశ్రమాన్ని నాననిస్తే మంచిది. సమయం లేకపోతే వెంటనే కూడా ఈ పేస్టును తలకు రాసుకోవచ్చు. రాత్రి పేస్టు తయారుచేసుకుని పొద్దున తలకు బ్రష్‌తో రాసుకుని ఒక గంటపాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత షాంపుతో స్నానం చేయాలి.
- తెల్ల వెంట్రుకలు ఉన్నవాళ్లు పదిహేను లేదా ఇరవై రోజులకు ఒకసారి ఈ వెల్లుల్లి పొట్టు పేస్టును ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ❑

# వెన్నునొప్పి నుంచి ఉపశమనం కోసం..



ప్లాంక్స్.. సులువుగా చేయగలిగే వ్యాయామం. దీంతో శరీరం దృఢంగా మారుతుంది. ప్లాంక్స్ చేయడం మొదట్లో కష్టంగా అనిపించినప్పటికీ రోజూ సాధన చేయడం వల్ల లాభాలు చాలానే.. అవేమిటంటే...

- భుజాలు, చేతులు బలంగా తయారవుతాయి. చక్కని ఆకృతిని పొందుతాయి.
- ఎముకలు, కీళ్లు, కండరాల స్థానంలో మార్పు రాదు.
- ప్లాంక్ చేస్తే వెన్ను కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- రోజూ ప్లాంక్స్ చేస్తే అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి. జీవక్రియరేటు పెరుగుతుంది.
- కండరాల అలసట, ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ❑

# సాస్‌తో శుభ్రం చేసేద్దాం..

పండగ వస్తే చాలు అటకపై చేర్చిన ఇత్తడి సామాన్లు, గదుల్లోని గృహాలంకరణ వస్తువులన్నీ.. తళతళలాడేలా చేయాలనుకుంటాం. మరి పాతవాటినికొత్తవిగా మార్చడానికి టొమాటో సాస్ ఉపయాఎగపడుతుందని తెలుసా! అదెలాగంటారా...



- ఇత్తడి వస్తువుల్ని పండగప్పుడు తప్ప అసలు పట్టించుకోము. దీంతో అవి నల్లగా మారతాయి. మూడు చెంచాల టొమాటో సాస్‌కి కాస్త బేకింగ్ సోడా కలిపి రుద్దేయండి. తర్వాత చల్లటి నీటితో కడిగి పొడి వస్త్రంతో తుడిస్తే.. తళతళలాడతాయి. మరకలు పడకుండా ఉంటాయి.
- వంటగదిలో తరచూ స్టీలు, ఇనుప పాత్రలను వాడుతుంటాం. అవి కొన్ని సార్లు నల్లగా మాడపతుంటాయి. వీటిని వదిలించడానికి మొదట పాన్‌ను కొద్దిగ ఆవేడిచేయాలి. దానికి టొమాటో సాస్ రాసి కాసేపు వదిలేయాలి. ఆపై నిమ్మ చెక్కను ఉప్పులో అద్ది పాత్రను రుద్దుతూ కడిగేయాలి.
- రంగు మారిన వెండి ఆభరణాలను కొత్తగా మార్చడానికి టొమాటో సాస్ చక్కగా ఉపయోగపడుతుంది. వీటికి టమాటో సాస్ పట్టించి అరగంట తర్వాత బ్రష్‌తో శుభ్రం చేస్తే సరి. ❑

# శివతత్త్వం



పరమశివుడు కైలాసనాధుడు ఈశ్వరుడు ఒక్కడే లోకానికి రక్షణ విశతత్త్వమే ఈశ్వరానుగ్రహం కాగలదు.ఎందుకంటే పరమ ధర్మం ఆచరించిన వారికి శివశక్తి స్వరూపం అనుగ్రహం సిద్ధిస్తుంది. ఓమ్ నమః శివాయ అన్న నామస్మరణలో ఓమ్‌కారంతో కూడిన శివ శక్తి స్వరూపానికి నమస్కరించు విధానమే శివ తత్వ పరమార్థంగా మారింది. అందరికీ వరాలు ఇచ్చిన లోకేశ్వరుడు శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు. అవును ఇది నిజం. సృష్టిలో సకల చరాచర జీవరాశులు అన్నింటికీ ఆ పరమ శివుడే పెద్ద దిక్కు. పరమాత్మ తత్త్వంతో కూడినది ఈశ్వరతత్త్వం అని అందరూ గ్రహించాలి. సత్య, ధర్మ, సద్ధాంతాలు కల శివ తత్త్వం పరమార్థం గురించి తెలుసుకోవాలన్న తపన ఉండాలిగానీ శివతత్త్వం ఒక ఆదర్శం కలమార్గం, అనుసరణీయం. శివభక్తి గొప్పది. శక్తి వంతం కలది. మార్కండేయుడు తన చిన్నతనంలోనే గొప్ప శివభక్తుడై యమధర్మరాజు నుండి జయింపబడ్డాడు తన చిన్నతనంలోనే గొప్ప శివభక్తుడై యమ ధర్మరాజు నుండి జయింపబడ్డాడు. ఇలా ఎందరోశివభక్తులు, అందరికీ వందనాలు, శివం, పరమార్థం, ఇహం పరమార్థం రెండూ ఒక్కటే శైవ భక్తులు అనగా శివ భక్తులు



నుదుటిపై విభూతి ధరించి ఓమ్ నమః శివాయ అనే నామస్మరణ చేయడం శివ తత్త్వంలోని ప్రధాన అంశం.

శివనామస్మరణ అంత గొప్పది. శివంచాక్షరి, శివలింగార్చన లింగాష్టకం పఠనం, అభిషేకం ప్రధానమైనవి, శివలిఒంగం పూజ మోక్షదాయకం, శివతత్త్వంతో ఈశ్వరానుగ్రహం సిద్ధించగలదు. అదే శివ భక్తులకు అందరికీ శివ శక్తిని ప్రసాదిస్తుంది.

# తీపి ప్రత్యామ్నాయంగా..



తీపి కోసం చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లం వాడుతాం. ఆరోగ్య గుణాలు మెండుగా ఉండే బెల్లం సత్వరమే శక్తి నివ్వడమే కాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బెల్లం తినడంవల్ల కలిగేప్రయోజనాలివి..

- బెల్లం జీర్ణాశయంలోని ఎంజైమ్‌లను ఉత్తేజం చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తుంది.
- కాలేయంలోని విషపదార్థాలను తొలగిస్తుంది.ఒంట్లోని మలినాలను బయటకు పంపుతుంది. సత్వర శక్తినిస్తుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు. జింక్, సెలీనియం వంటి లవణాలు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపుతాయి.
- మహిళలు రోజూ కొద్దిగా బెల్లం తింటే నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపులో నొప్పి, పోస్ట్ మోనోపాజ్ లక్షణాలు తగ్గిపోతాయి.
- బెల్లంలో అధిక మోతాదులో ఉండే ఐరన్, ఫోలిక్ ఆమ్లం రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు బెల్లం అన్ని విధాలా మేలు చేస్తుంది.
- వేడినీళ్లలో బెల్లం వేసుకొని తాగితే ఈ సీజన్ తరచుగా వేధించే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో బెల్లం తింటే ఒళ్లు వెచ్చగా ఉంటుంది. ❑

# ఆభరణాల్లో 'గవ్వ'లు







ఈ కాలపు అమ్మాయిలూ ఆభరణాల్లోనూ కొత్త దనం కోరుకుంటున్నారు. ఫ్యాషనబుల్‌గా, ఆధునికంగా కనిపించాలనే ఆరాటపడుతున్నారు. అందుకు అనుగుణంగానే డిజైనర్లు ట్రెండీ జ్యుయలరీతో మగువల మనసు దోచుకుంటున్నారు. అలాంటి జ్యుయలరీలో గవ్వల నగలు గత కొంత కాలంగా ట్రెండ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. సముద్రపు గవ్వల్ని. త్రెడ్, సిల్వర్, రంగురంగుల పూసలు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్. మిర్రర్ జ్యుయలరీని జతచేస్తున్నారు. గవ్వలతో పర్సనలైజ్‌డ్ నగల్నీ తయారు చేయించుకుంటున్నారు.
అలాంటి కొన్ని మోడ్రన్, స్టైలిష్ గవ్వల నగల డిజైన్లపై మీరూ ఓ లుక్కేయండి.




















# మేకప్ లేకుండానే అందంగా..



ప్రతిసారీ బయటకు వెళ్లేటప్పుడు మేకప్ వేసుకోవడం కుదరకపోవచ్చు. లిప్‌స్టిక్ పెట్టుకోవడం, మచ్చలు కనబడకుండా కన్సీలర్ రాసుకోవడానికి సమయం లేకపోవచ్చు. ఫలితంగా అందంగా కనబడమని భావిస్తున్నారా? మరేం ఫర్వాలేదు. మేకప్ లేకుండా కూడా అందంగా కనబడటానికి కొన్ని చిట్కాలు ఇస్తున్నాం. తెలుసుకోండి.

**సన్‌స్క్రీన్ రాయండి..**
మేకప్ డీటాక్స్‌లో ప్రాథమిక చర్మ సౌందర్య జాగ్రత్తలు మరవకండి. మీరు బయటకు వెళ్తారనగా 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసు కోండి. మాయిశ్చరైజర్ వాడండి..
మీ ముఖం చూడడానికి డల్‌గా ఉందని మీరు భావిస్తే సాధారణ సమ యాల్లో లేత రంగు మాయిశ్చరైజనర్‌ను వాడొచ్చు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రం హై కవరేజ్ ఫౌండేషన్స్‌ను వాడితే సరిపోతుంది.

**నిమ్మరసం తాగండి..** ఉదయమే గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలుపుకొని తాగండి. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు తొలగిపోతాయి. ఫలితంగా మీ చర్మానికి నిగారింపు వస్తుంది.

**ఎక్స్‌ఫోలియేషన్ చేస్తున్నారా ?** చర్మంపై మృత కణాలు, పొలుసులుగా ఉండటం వల్ల మీ ముఖం డల్‌గా కనబడుతుంది. దీనికి ఎక్స్‌ఫోలియేషన్ మంచి పరిష్కారం. మీ చర్మం స్వభావాన్ని బట్టి వారానికి రెండు మూడు సార్లు స్క్రబ్‌తో ఎక్స్‌ఫోలియేషన్ చేసుకోండి.

**టోనర్ వాడాల్సిందే..** మనం సాధారణంగా టోనర్ వంటివి నిర్లక్ష్యం చేస్తాం. ముఖం కడుక్కున్న తర్వా టోనర్‌ను వాడాలి. ఇలా చేస్తే ముఖంపై పిహెచ్ స్థాయిలు బ్యాలన్స్ అయి చర్మం తాజాగా ఉంటుంది.

**8 గంట నిద్ర తప్పనిసరి....** చర్మం నిగారింపుకి నిద్ర ఎంతగానో తోడ్పడుతుంది. కనీసం ఎనిమిది గంటలు నిద్ర పోవాలి. ఆ సమయంలో మెలటోనిన్ అనే బ్యూటీ హార్మోన్ విడుదల అవుతుంది. వెల్లకిలా పడుకోవడం వల్ల చర్మంపై ముడతలను నివారించొచ్చు.

**నీళ్లు తాగుతున్నారా?** ఓ చర్మం ఆరోగ్యంతో పాటు కోమలంగా, మృదువుగా ఉండాలంటే శరీరంలో కావలసినంత తేమ ఉండాలి. కాబట్టి రోజూ తగినంత మొత్తంలో నీరు తాగండి. ఇలా చేయడం వల్ల చర్మం



మృదువుగా ఉండటమే గాక వయసు పైబడిన ఛాయలు దరిచేరవు.

**దంతాలు శుభ్రంగా ఉండాల్సిందే..** ముఖ్యంపై చెరగని చిరునవ్వు మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి మీ దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం మరవద్దు.

**లిప్‌బామ్ వాడుతున్నారా? ..** పెదవులకు కూడా మాయిశ్చరైజింగ్, ఎక్స్ ఫోలియేషన్ అవసరమే. లిప్బామ్ వాడుతూ ఉండండి. ఆలివ్ ఆయిల్ వంటి సహజ నూనెలను కూడా పెదాలపై వాడొచ్చు. వారానికి ఒకసారైనా మీ పెదాలను చేతి వేళ్లతో మసాజ్ చేయండి. మసాజ్‌కు ముందు మీ పెదాలను తడి చేయడం మరవద్దు. ❑



# అరటికాయ పెరుగు పచ్చడి

**కావలసిన పదార్థాలు :**
అరటికాయలు - మూడు, పెరుగు- ఒకటిన్నర కప్పు, చింతపండు- కొద్దిగ, పచ్చి మిర్చి- పది, కరివేపాకు- రెండు రెబ్బలు, ఉప్పు, నూనె- తగినంత, పోపు గింజలు - ఓ స్పూను

**తయారు చేసే విధానం :** ఒక్కో అరటికాయని మూడు ముక్కలుగా కోసం ఉడికించాలి. ఓ పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చ, పోపుగింజలు, చింతపండు వేయించి గ్రైండ్ చేసి పెరుగులో కలపాలి. ఆ తర్వా ఉప్పు జతచేయాలి. అరటికాయ ముక్కల తొక్కతీసి పెరుగులో వేసి గరిటతో బాగా కలపాలి. దీనికి జీలకర్ర, కరివేపాకు పోపు పెడితే అరటికాయ పెరుగుపచ్చడి సిద్ధం. ❑



ఆట

# వన్డేలో భారత్ ఘనవిజయం




## 83 పరుగులకే చేతులెత్తేసిన సౌతాఫ్రికా

### 243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన భారత్

### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ కోహ్లీ




**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ అభిమానులతో పాటు, యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న వన్డ్ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భరత్ ఘన విజయం సాధించింది. వరుసగా ఎనిమిదో విజయాన్ని నమోదు చేస్తూ భారత్ రికార్డులను బ్రేక్ చేసింది. ఈ టోర్నీలో 400 పరుగులను అవలీలగా కొడుతున్న సౌతాఫ్రికా 327 పరుగుల ఛేదనలో కనీసం మూడంకెల స్కోరు కూడా చేయకుండా 83 పరుగులకే చేతులెత్తేసింది. ఫలితంగా భారత్ 243 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి సఫారీలను మట్టి కరిపించింది. భారత్ స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా 5 వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా, షమీ, కుల్దీప్ యాదవ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. క్వింటాన్ డికాక్, బవుమా, వాండెర్ డసెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, చివర్లో మార్కో జాన్సెన్ వంటి పటిష్ట బ్యాటింగ్ లైనప్ కలిగిన సౌతాఫ్రికా భారత్‌కు ఏ దశలోనూ కూడా పోటీనివ్వలేకపోయింది. 327 పరుగుల ఛేదనలో రెండో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయిన దక్షిణాఫ్రికా తర్వాత కోలుకోలేదు. డికాక్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగా, తర్వాత బాధ్యతను రవీంద్ర జడేజా తీసుకున్నాడు. వికెట్ స్లోగా స్పందించడాన్ని గమనించిన కెప్టెన్ రోహిత్ జడ్డూను 9వ ఓవర్లోనే బరిలోకి దించాడు. తాను వేసిన మూడో బంతికే జడ్డూ బవుమాను బౌల్డ్ చేసి సఫారీలకు గట్టి హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత షమీ మార్క్‌రమ్ (9)ను ఔట్ చేయగా, అత్యత ప్రమాదకర క్లాసెన్‌ను జడ్డూ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు.

ఈడెన్ గార్డెన్స్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు మెరుపు ఆరంభం దక్కింది. ఈ మ్యాచ్‌లో భారత్ బౌలర్లు సఫారీలను వణికించారు. దీంతో 67 దక్షిణాఫ్రికా 7వికెట్లను కోల్పోయింది. భారత్-సౌతాఫ్రికా మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 327పరుగుల ఛేదనలో సఫారీలు ఆదిలోనే కాడి ఎత్తేశారు. భారీ ఛేదనలో సౌతాఫ్రికా 20 ఓవర్లలోపే 7 వికెట్లు కోల్పోయింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ విరాట్ కోహ్లీ ఎంపికయ్యారు. పరుగులకే పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ తన35వ పుట్టిన రోజునే సెంచరీల రికార్డును సమం చేశాడు. కోహ్లీకి వన్డేలలో ఇది 49వ సెంచరీ కాగా మొత్తంగా 79వది. కోహ్లీ సెంచరీ అయిన 121 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లుకు తోడు శ్రేయస్ అయ్యర్ 87 బంతుల్లో 77, 7 ఫోర్లు, 2 సిక్సర్లు, రోహిత్ శర్మ 24 బంతుల్లో 40, 6 ఫోర్లు, 2 సిక్సర్ల మెరుపులతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. రోహిత్-శుభ్‌మన్ గిల్ (23)లు తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలనే 62 పరుగులు జత చేశారు. బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడిన రోహిత్‌ను రబాడా తాను వేసిన తొలి ఓవర్లోనే ఔట్ చేసి భారత్‌కు తొలి షాకిచ్చాడు. కోహ్లీతో కలిసి కొద్దిసేపు ఆడిన గిల్‌ను కేశవ్ మహారాజ్ బౌల్డ్ చేశాడు. కాగా 10.3 ఓవర్లలో 93 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను కోహ్లీ-అయ్యర్‌లు ఆదుకున్నారు. ఈ ఇద్దరూ కుదురుకునేదాకా కాస్త నెమ్మదిగా ఆడినా క్రీజులో సెట్ అయ్యాక సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. కోహ్లీ అర్థ సెంచరీ 67 బంతుల్లో పూర్తి కాగా, శ్రేయస్ 64 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అర్థ సెంచరీ తర్వాత జోరు పెంచిన అయ్యర్ భారీ షాట్లు కొట్టాడు. దీంతో భారత్ స్కోరు పరుగులెత్తింది. మూడో వికెట్‌కు 158 బంతులోలన 134 పరుగులు జోడించాడు. అయ్యర్ నిష్క్రమించాక వచ్చిన కెఎల్ రాహుల్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆరో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ 14 బంతుల్లో ఐదు బౌండరీల సాయంతో 22 పరుగులు చేశాడు. కానీ షంసీ వేసిన 46వ ఓవర్లో ఆఖరి బంతికి రివర్స్ స్వీప్ ఆడబోయి వికెట్ కీపర్ డికాక్ అద్భుత క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు. మరోపక్క చార్మినార్ ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజ్ దక్షిణాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలు పెట్టగా జడేజా, షమీలు సౌతాఫ్రికాకు వరుస షాకులిచ్చి సఫారీలను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. ఆ జట్టులో డికాక్, బవుమా, మార్క్రమ్, క్లాసెన్, డసెన్, మిల్లర్‌లు పెవిలియన్‌కు చేరారు. వరల్డ్ కప్‌లో ఇదివరకే నాలుగు సెంచరీలు బాది భీకరమైన ఫామ్‌లో ఉన్న సఫారీ ఓపెనర్ క్వింటన్ డికాక్ (5)ను తాను వేసిన తొలి ఓవర్లో మూడో బంతికే బౌల్డ్ చేసిన సిరాజ్ సౌతాఫ్రికాకు తొలి షాకిచ్చాడు. 19 బంతుల్లో 11 పరుగులు చేసిన సౌతాఫ్రికా సారధి టెంబా బవుమా (11)ను రవీంద్ర జడేజా బౌల్డ్ చేశాడు. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌లలోనే 14 వికెట్లు తీసి అత్యంత ప్రమాదకరంగా బౌలింగ్ వేస్తున్న షమీ సౌతాఫ్రికా కష్టాలను మరింత రెట్టింపు చేశాడు. అతడు వేసిన 10వ ఓవర్లో 5వ బంతికి మార్క్‌రమ్ (9) వికెట్ కీపర్ కెఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 11 బంతులాడి స్వల్ప పరుగులు మాత్రమే చేసిన హెన్రిచ్ క్లాసెన్‌ను రవీంద్ర జడేజా 13వ ఓవర్లో 5వ బంతికి వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో సఫారీలు నాలుగో వికెట్ కోల్పోయారు. ఇక షమీ వేసిన 14వ ఓవర్లో తొలి బంతికే వాండెర్ డసెన్ (13) కూడా ఎల్బీగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికా బోలెడన్ని ఆశలు పెట్టుకున్న డేవిడ్ మిల్లర్ (11) కూడా తన సహచరుల బాటే పట్టాడు. మిల్లర్‌ను 17వ ఓవర్లో జడ్డూ క్లీన్ బౌల్డ్ చేశాడు. సఫారీ పతనాన్ని మరింత వేగం చేస్తూ జడ్డూ 19వ ఓవర్లో నాలుగో బంతికి కేశవ్ మహారాజ్‌ను బౌల్డ్ చేశాడు. 19 ఓవర్లు ముగిసేటప్పటికీ సఫారీలు ఏడు వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేశారు.

### చరిత్ర సృష్టించిన కోహ్లీ

**హైదరాబాద్, నవం బరు 5, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వన్డే ల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 49వ సెంచరీని అందుకున్నాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును కింగ్ కోహ్లీ సమం చేశాడు. కోహ్లీ తన బర్త్‌డే రోజు ఈ అరుదైన ఘనత సాధించడం విశేషం. 119 బంతుల్లో 10 ఫోర్లతో కోహ్లీ తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. కాగా ఇది విరాట్‌కు 78 అంతర్జాతీయ సెంచరీ కావడం గమనార్హం. ఇక ఈ మ్యాచ్‌లో ఓవరాల్‌గా 121 బంతులు ఎదుర్కొన్న కోహ్లీ 10 ఫోర్లతో 101 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# కృత్రిమ మేధ నైపుణ్యాల పెంపు అత్యావశ్యకం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** కృత్రిమ మేధ, ఆటో మేషన్‌పై దేశంలో 1.62 కోట్ల మందికి నైపుణ్యాల పెంపు, పునఃశిక్షణ అవసరం ఉందని ఓ అధ్యయనంలో తేలింది. ఈ రెండు విభాగాల్లో 47 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు రానున్నట్లు ఒక నివేదిక తెలిపింది. ఉపాధి ముఖచిత్రాన్ని ఏఐ మార్చేయనుందని, డిజిటల్



నైపుణ్యాల పెంపుతో పాటు టెక్నాలజీలో లక్షలాది ఉపాధి అవకాశాలను తీసుకురానుందని ఈ అధ్యయన నివేదిక వెల్లడించింది. అప్లికేషన్ డెవలపర్లు అదనంగా 75వేల మంది అవసరమని పేర్కొంది. డేటా అనలిస్టులు 70వేల మంది, ప్లాట్‌ఫామ్ ఓనర్లు 65వేల మంది, ప్రొడక్ట్ ఓనర్లు 65వేల మంది. ఇంప్లిమెంటేషన్ ఇంజినీర్లు 55వేల మంది 2027 నాటికి అవసరం ఉంటుందని వెల్లడించింది. టెక్నాలజీ కారణంగా తయారీలో ఎక్కువ మార్పులు చోటు చేసుకుంటాయని, 23శాతం మంది ఉద్యోగులకు నైపుణ్యాలు పెంచుకోవాల్సి వస్తుందని పేర్కొంది. ఆ తర్వాత వ్యవసాయం, ఫారెస్ట్రీ, ఫిషింగ్‌లో 22శాతం, హోల్‌సేల్, రిటైల్ వాణిజ్యంలో 11.6 శాతం, రవాణా, స్టోరేజ్‌లో 8శాతం, నిర్మాణ రంగంలో 7.8శాతం మంది కార్మికులు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని వివరించింది. కీలకమైన వ్యాపార అవసరాలు, భవిష్యత్ అవసరాలకు ఉద్యోగులను సిద్ధం చేసేందుకు వీలుగా నాస్కామ్‌కు చెందిన ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్‌తో ఆగస్టులో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. 'దేశవ్యాప్తంగా ప్రతి పరిశ్రమతో పనిచేస్తున్నాం. ఏఐని అర్థవంతమైన వ్యాపార మార్పుల కోసం ఎలా ఉపయోగించుకోవచ్చన్నది తెలియచేస్తున్నాం. ఈ మార్పుల వల్ల ఉత్పాదకత పెంపుతో పాటు నాణ్యమైన, సురక్షితమైన ఉపాధి అవకాశాలను అందించేలా చూస్తున్నాం' అని అన్నారు. పండుగలకు ముందు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఆగస్టు, సెప్టెంబర్‌లో కొత్త 1.2 లక్షల ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రకటనలు వెలు వడ్డాయి. ఈ వివరాలను కూడా నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, రిటైల్, ఆతిథ్య రంగాలు ఎక్కువ మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించింది. పండుగల సీజన్ నేపథ్యంలో బజాజ్, యాక్సిస్ బ్యాంకు, పేటిఎం, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ కంపెనీలు ఎక్కువ నియామకాలకు ముందుకు వచ్చినట్లు తెలిపింది. మంచి ప్రతిభ కలిగిన వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకరాలను ఆఫర్ చేయడంతోపాటు, సేల్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్‌ఆర్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో ఉద్యోగుల భర్తీకి ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్ వరకు తన ప్లాట్ ఫామ్‌లో యాజమాన్యాల సంప్రదింపులు పెరిగాయని, 78 వేల కొత్తసంస్థలు చేరినట్లు వెల్లడించింది. 2022 ఇదే కాలంలో 42వేల కొత్త సంస్థల చేరికతో పోలిస్తే గణనీయమైన వృద్ధి కనిపించింది. క్రితం యేడాది ఇదే కాలంలో 1,70,000 ఉద్యోగాలకు ప్రకటనలు విడుదల అయితే, అవి ఈ యేడాది 2,13,000కు పెరిగినట్లు తెలిపింది.

## ఉద్యోగుల భద్రత దేశాల్లో భారత్‌కు రెండో ర్యాంకు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఉద్యోగులను బాగా చూసుకోవడంలో జపాన్ చివరి స్థానంలో నిలిచింది. ఇండియా రెండో స్థానం దక్కించుకుంది. భౌతిక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వే చేశారు. మెకిన్సే హెల్త్ ఇనిస్టిట్యూట్ ఈ సర్వే నిర్వహించింది. ఒక అధ్యయనం ప్రకారం 30 దేశాల్లో 30వేల కంటే ఎక్కువ మందిని సర్వే చేసింది. సర్వేలో జపాన్ 25 శాతంతో చివరి స్థానంలో ఉంది. టర్కీ అత్యధికంగా 78శాతంతో టాప్ నిలిచింది. భారత్ 76 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. చైనా 75 శాతంతో మూడో స్థానం దక్కించుకుంది. జపనీస్ వ్యాపారాలు జీవితకాల ఉపాధి, ఉద్యోగ భద్రతను అందించడంలో ఖ్యాతిని పొందినప్పటికీ, ఉద్యోగులను సంతోషంగా ఉంచడంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సర్వేలలో జపాన్ నిలకడగా తక్కువ రేటింగ్‌లను కలిగిఉంది. ఎంఎస్అండ్ఎడిఇన్సూరెన్స్ గ్రూప్ హోల్డింగ్స్ ఇంక్ యొక్క బోర్డ్ మెంబర్‌గా కూడా ఉన్న కోప్ మాట్లాడుతూ 'మీరే తక్కువ రేట్ చేయడానికి ఈ డాక్యు



మెంట్ ధోరణిఉంది' అని అన్నారు. జపాన్‌లో పని ప్రదేశంలో సంతృప్తి లేకపోవడం గణనీయమైన ఒత్తిడి తో కూడిన సమస్యలు ఉన్నాయి అని చెప్పారు. అదే సమయంలో పెరుగుతున్న జపాన్ కార్మికులు స్వల్పకాలిక ఒప్పందాలపై ఉన్నారు. ఇది అనిశ్చితికి ఆజ్యం పోస్తోంది. మెకిన్సే సర్వే ప్రకారం, సానుకూల పని అనుభవాలను కలిగి ఉన్న ఉద్యోగులు మెరుగైన సంపూర్ణ ఆరో గ్యాన్ని నివేదించారు. పనిలో మరింత వినూ త్నంగా ఉంటారు. అధిక ఉద్యోగ పనితీరును ప్రదర్శిస్తారు. 'చాలా మంది పెద్దలకు, మేల్కొనే రోజువారీ జీవితంలో ఎక్కువ భాగం పనిలో గడుపుతారు అని నివేదిక పేర్కొంది. 'ఇది యజమానులకు వారి ఉద్యోగుల శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అవకాశాన్ని అందిస్తుంది' భారత్ రెండో స్థానంలో ఉండడం ఇక్కడ మనం చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ ఇప్పుడిప్పుడే ప్రపంచ దేశాలలో అగ్ర దేశాలకు పోటీగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఇండియా ఆర్థికంగా భారీగా ఎదిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

## వాణిజ్యం

# బంగారం కొంటే వడ్డీ లాభం

**ముంబై, నవంబరు 5:** భారతదేశంలో బంగారం అంటే ప్రజలకు అమితమైన ఇష్టం. అందుకే చిన్న మొత్తాల్ల అయినా జీవితకాలం వారు గోల్డ్ కొంటూనే ఉంటారు. ఎక్కువ బంగారం కలిగి ఉండటాన్ని గౌరవప్రథంగా కూడా భావిస్తుంటారు. ఈ క్రమంలో వచ్చే వారం ధన్‌తేరస్ పండుగ వస్తోంది. పసిడి ప్రియులు ఈ సమయంలో కనీసం ఒక్క గ్రామైనా బంగారం కొనాలని భావిస్తుంటారు. అందుకే ఎక్కువ మంది ప్రజలు ఈ రోజున భౌతిక బంగారాన్ని కొనుగోలు చేస్తారు. గత కొన్నాళ్లుగా డిజిటల్ బంగారం డిమాండ్ కూడా పెరుగుతోంది. మీరు బంగారంపైడిజిటల్‌పై పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రభుత్వం నుంచి వడ్డీని కూడా పొందవచ్చు. దీని కోసం బంగారాన్ని ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్ లేదా సావరిన్ గోల్డ్ బాండ్ మొదలైన వాటి రూపంలో కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం మనం సావరిన్ గోల్డ్‌బాండ్ గురించి తెలుసుకుందాం. వీటిలో పెట్టుబడి భద్రతతో పాటు వడ్డీ ఆదాయం కూడా పొందుతారు. దీనిని కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సామాన్యులకు అవకాశం కల్పిస్తోంది. స్కీమ్ కింద మీరు ఒకగ్రాము నుంచి 4 కిలోల వరకు బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. దీని కోసం రేటును రిజర్వ్ బ్యాంకు నిర్ణయిస్తుంది. అలాగే మార్కెట్ రేటు కంటే కొంతడిస్కౌంట్ కూడా అందించబడుతుంది. ఈ బంగారాన్ని బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎన్ఎస్ఇ, బిఎస్ఇ వంటి గుర్తింపు పొందిన స్టాక్ఎక్స్ఛేంజీల నుంచి కొనుగోలు చేయవచ్చు. ఈబాండ్లు ఎనిమిదేళ్లకాలానికి జారీచేయబడతాయి. అయితే పెట్టుబడిదారులు 5వ,6వ,



7వ సంవత్సరాల్లో నిష్క్రమణ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. పెట్టుబడిపై ప్రభుత్వం 2.50శాతం వార్షిక వడ్డీని నిర్ణయించింది. వడ్డీ అర్ధవార్షిక వ్యవధిలో చెల్లించబడుతుంది.

## ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగ వలసలు ఎక్కువే!

**ముంబై, నవంబరు 5:** దేశంలోని కొన్ని ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అట్రిషన్ ఎక్కువగా కనిపిస్తోందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంకు ఈ సమస్యను 'నిశితంగా' గమనిస్తోందని తెలిపారు. బిజినెస్ స్టాండర్డ్ ఇక్కడ నిర్వహించిన వార్షిక బిఎఫ్ఎస్ఐ ఇన్‌సైట్ సదస్సులో శక్తికాంతదాస్ మాట్లాడుతూ, నియంత్రణ పర్యవేక్షణ విధానాల్లో భాగంగా ఆర్‌బిఐ ఈ సమస్యను పరిశీలిస్తోందని చెప్పారు. కొన్ని దిగ్గజ బ్యాంకుల్లో 30 శాతం కంటే ఎక్కువ అట్రిషన్ రేటు ఉందన్న వార్తల నేపథ్యంలో శక్తికాంతదాస్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ తరహా సమస్యల పరిష్కారానికి ప్రతి బ్యాంకు కోర్ టీమ్‌ను రూపొందించాలని అన్నారు. 'ఉద్యోగ మార్పిడిపై యువత దృక్పథం మారింది. ఈ అంశంపై భిన్నంగా ఆలోచిస్తున్నారు' అని ఈ సందర్భంగా అన్నారు. అంతర్జాతీయ అనిశ్చితిలోనూ భారత్ ఎకానమీ పటిష్ట బాటన పయనిస్తున్నట్లు వెల్లడించారు.




## రూపే క్రెడిట్ కార్డుతో ప్రయోజనాలెన్నో..

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఒకప్పుడు క్రెడిట్ కార్డు నెట్‌వర్కుల్లో మాస్టర్, వీసాలదే హవా. దేశీయంగా అభివృద్ధి చేసిన రూపే చాలాకాలం క్రితమే వచ్చినప్పటికీ, ఆదరణ అంతంత మాత్రమే. కొన్ని నెలలుగా మాత్రం రూపే క్రెడిట్ కార్డులకు అమాంతం డిమాండ్‌పెరిగింది. యుపిఐ చెల్లింపులకు రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకునేందుకు ఆర్‌బిఐ అనుమతివ్వడమే ఇందుకు కారణం. ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులూ ఈ కార్డులను జారీచేస్తున్నాయి. సాధారణంగా బ్యాంకు అకౌంట్ల నుంచి మాత్రమే యుపిఐ పేమెంట్స్ చేయడానికి వీలుంటుంది. క్రెడిట్‌కార్డులను అనుసంధానం చేయడానికి వీల్లేదు. అదే మీ దగ్గర రూపే క్రెడిట్ కార్డులు ఉంటే యుపిఐ పేమెంట్స్ కోసం వినియోగించుకోవచ్చు. గూగుల్ పే, ఫోన్ పే, పేటిఎం వంటి యుపిఐ యాప్‌లోనైనా మీ క్రెడిట్ కార్డును అనుసంధానం చేసుకోవచ్చు. ఆపై ఎక్కడైనా స్కాన్ చేసి నేరుగా చెల్లింపులు చేయొచ్చు. వ్యక్తులకు పంపించడానికి, వ్యాలెట్ లోడింగ్‌కు మాత్రం అవకాశం లేదు. ఇంతకీ క్రెడిట్‌కార్డును యుపిఐకి లింక్ చేయడం ద్వారా ఎలాంటి ప్రయోజనాలున్నాయో చూద్దాం. యుపిఐతో రూపే క్రెడిట్ కార్డులను లింక్‌చేయడం వల్ల పేమెంట్స్ సులభతరం అవుతాయి. ఒక చోట క్రెడిట్ కార్డు మరోచోట యుపిఐ యాప్ వినియోగించాల్సిన అవసరం ఉండదు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. ఖాతా ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై ఎలాంటి రివార్డులు ఉండవు. అదే రూపే క్రెడిట్ కార్డు ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లనూ పొందవచ్చు. పాయింట్ ఆఫ్ సేల్ కార్డు స్వైప్ మెషిన్లు లేని చిన్న దుకాణాల్లోనూ యుపిఐ ద్వారా రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు. కొన్ని చోట్ల క్రెడిట్ కార్డులపై ఎండిఆర్ ఛార్జీలు విధిస్తుంటారు. ఇది 2శాతం వరకు ఉంటుంది. రూపే క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపుల్లో ఇలాంటి సమస్య ఉత్పన్నం కాదు. మీ ఖర్చులను




ట్రాక్ చేయడానికీ రూపే క్రెడిట్ కార్డు ఉపయోగపడుతుంది. మీ నెలవారీ ఖర్చుల కోసం ఒక పరిమితి పెట్టుబడి అంతవరకే చెల్లింపులకు వినియోగించుకోవచ్చు. అదే అటుబ్యాంకు ఖాతాలు, ఇటు క్రెడిట్ కార్డును వినియోగించడం వల్ల ట్రాక్ చేయడం సాధ్యపడదు. అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకు ఖాతాలో సొమ్ములు లేకపోవడు రూపే క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయి. బిల్లు చెల్లింపులకు కాస్త గడువు ఉంటుంది కాబట్టి ఆ మేర వినియోగదారుడికి వెసులుబాటు లభిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.